ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం


తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
ఆదివారం, 16 ఫిబ్రవరి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 36
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM

## జీరో గ్రావిటీ నుంచి గ్రావిటీకి సునీత విలియమ్స్

బూమ్మీదకు వచ్చిన తరవాత అనేక ఆరోగ్య సమస్యలు

వెల్లడించిన మరో ఆస్ట్రోనాట్ బుచ్ విల్మోర్

న్యూయర్క్,ఫిబ్రవరి15(సాక్ష్యం): అనుకోని పరిస్థితుల్లో అంతరిక్ష కేంద్రంలో ఉండిపోవాల్సి వచ్చిన ఇద్దరు నాసా

మిగతా 2 లో..



## తెలంగాణలో ఎమ్మెల్సీ కోడ్!

రేషన్ కార్డుల జారీలో కొంత ఆలస్యం

హైదరాబాద్,ఫిబ్రవరి15(సాక్ష్యం): తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు పక్రియ కొనసాగుతోంది. నూతనంగా దరఖాస్తు చేసే చాన్స్ కూడా కల్పిస్తోంది. దీంతో మీ-సేవా కేంద్రాల దగ్గర భారీగా జనం బారులు తీరుతున్నారు. గత రెండ్రోజుల నుంచి మీ-సేవా సెంటర్ల దగ్గర భారీగా రద్దీ నెలకొంటోంది.

మిగతా 2 లో..

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కులం మీద తాను చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు, బీసీ సంఘాల నేతలు విమర్శలు చేస్తుండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. నరేంద్ర మోదీపై చేసిన వ్యాఖ్యలపై ఆయన వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఢిల్లీలో తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.మోదీని తాను వ్యక్తిగతంగా తిట్టలేదని అన్నారు. మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పానని వెల్లడించారు. ఆయన పుట్టుకతో బీసీ కాదు కాబట్టే బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని అన్నట్లు తెలిపారు. కానీ తన వ్యాఖ్యలను కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ వక్రీకరించారని ఆవేదన వ్యక్తం చేశారు.

# మోదీని కించపర్చలేదు!

**ఎటువంటి తప్పుడు కామెంట్ చేయలేదు**

ఆయన హోదాను తగ్గించి మాట్లాడలేదు

- కులగణనలో ఒక్క తప్పు ఉన్నా చూపించాలి
- జనం స్వయంగా చెప్పిన వివరాలే రికార్డుల్లోకి
- ర్వేలో మొత్తం 5 కేటగిరీలుగా విభజించాం
- 42% బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం
- పార్లమెంట్ ఆమోదానికి పంపిస్తాం
- రాజకీయ జోక్యానికి తావులేకుండా ప్రక్రియ
- ఎలాంటి విమర్శలు చేసినా పట్టించుకోను
- రాహుల్ గాంధీ చెప్పిన మేరకే కులగణన
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో సీఎం రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి15(సాక్ష్యం): మోడీ విషయంలో తాను ఎటువంటి తప్పుడు కామెంట్ చేయలేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఆయన హోదాను తగ్గించి లేదా అగౌరవపరిచి మాట్లాడలేదన్నారు. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బిసి అన్నాను. కిషన్ రెడ్డి కూడా అదే మాట చెప్పారు. కాకపోతే ఎప్పుడు బీసీ గా మారారు అన్న తేదీ సమయం విషయంలోనే తేడా ఉండొచ్చన్నారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పిన తేదీనే నేను అంగీకరిస్తున్నానని వ్యాఖ్యానించారు. మోదీ కులంపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈ విషయంలో ఆయనపై బీజేపీ నేతలు మండి పడుతున్నారు. రాహుల్ కులమేంటో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి తాను చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చారు. మోదీ కులం.. బీసీల్లో చేర్చిన సమయంలో కాంగ్రెస్ అధికారంలో ఉందని కిషన్ రెడ్డి చెప్పిన మాటలతో తాను ఏకీభవిస్తున్నాని చెప్పుకొచ్చారు. కులగణనలో ఒక్క తప్పు ఉన్నా చూపించాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. జనం స్వయంగా చెప్పిన వివరాలే రికార్డుల్లో నమోదయ్యాయని స్పష్టం చేశారు.

మిగతా 2 లో..

## రాహుల్‌తో సీఎం రేవంత్ భేటీ

**కేబినెట్‌పై చర్చించలేదని సీఎం వెల్లడి**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి15 (సాక్ష్యం) : దిల్లీ పర్యటనలో భాగంగా సుమారు గంటసేపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమైన రేవంత్‌రెడ్డి .. తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. భేటీ అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. కులగణన ద్వారా ప్రజాసంక్షేమానికి బాటలు వేస్తున్నాం అని అన్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణలో తెలంగాణ ఒక రోల్ మోడల్. రాహుల్ గాంధీ చెప్పింది నేను కచ్చితంగా చేస్తా. రాష్ట్రంలో కులగణన సమగ్రంగా నిర్వహించాం. ఇందులో వెల్లడైన వివరాల

మిగతా 2 లో..

## భారీగా తరలివచ్చిన భక్తులు

కుంభమేళాకు వెళ్లే రైళ్లు ఆలస్యం

ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో గందరగోళం

భారీగా తొక్కిసలాట.. 15 మంది మృతి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి15(సాక్ష్యం): మహా కుంభమేళాకు వెళ్తున్న భక్తులతో న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ ఒక్కసారిగా జనసంద్రంగా మారింది. దీంతో రాత్రి 8 గంటల సమయంలో తొక్కిసలాట జరిగింది. చాలా మంది భక్తులకు ఊపిరి ఆడలేదు. తొక్కిసలాటలో 15మంది మృతిచెందారు. మరికొందరు కిందపడి గాయాలు పాలయ్యారు. ప్రయాగ్‌రాజ్ వైపు వెళ్లే రెండు రైళ్లు ఆలస్యంగా రావడంతో ఈ దుర్ఘటన జరిగింది. న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫామ్ నంబర్ 13,14పై ప్రమాదం

మిగతా 2 లో..



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై కీలక ప్రకటన

## ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో నిర్మాణాలు

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి
- నెట్‌జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి




హైదరాబాద్, ఫిబ్రవరి15(సాక్ష్యం): ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. రెవెన్యూ, హౌజింగ్, ఐ అండ్ పీఆర్ శాఖల బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఆర్థిక శాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షించారు. మొదటి దశలో కేటాయించిన 70వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. అవుటర్ రింగురోడ్డు, రీజినల్ రింగు రోడ్డు మధ్య పేద, మధ్య తరగతి ప్రజల కోసం శాటిలైట్ టౌన్‌షిప్‌లు నిర్మాణంపై గృహ నిర్మాణ శాఖ దృష్టి సారించాలన్నారు. హైదరాబాద్‌లో మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేయడానికి ఎల్ఐజీ, ఎంఐజీ, హెచ్ఐజీ ఇళ్ల నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించి అవసరమైన భూసేకరణ కోసం రెవెన్యూ శాఖకు ప్రతిపాదనలు పంపించాలని భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వ భూముల సంరక్షణ కోసం రెవెన్యూ శాఖ పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కోర్టు వివాదాల్లో ఉన్న కోట్ల రూపాయల విలువైన భూములను దక్కించుకోవడానికి ప్రత్యేక ప్రణాళిక

మిగతా 3 లో..

## మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పులకుప్పలుగా మార్చారు

**రహదారుల అభివృద్ధి కేంద్రం వేల కోట్లు**

విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

నల్లగొండ, ఫిబ్రవరి15(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు రాష్ట్రం మిగులు బడ్జెట్‌గా ఉందని, ఆ తరువాత అప్పులకుప్పలుగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించడం లేదన్నది పూర్తిగా అవాస్తమన్నారు. తెలంగాణకు ఇచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా అని రేవంత్ ప్రభుత్వానికి

మిగతా 3 లో..



## పది పరీక్షల నిర్వహణకు పటిష్ట భద్రత

**పరీక్షా సెంటర్ల వద్ద 8వేలకు పైగా సీసీ కెమెరాలు**

**40 మంది సిబ్బందితో కమాండ్ సెంటర్**

హైదరాబాద్, ఫిబ్రవరి15(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో వచ్చే నెల 5వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. అయితే ఈ పరీక్షల్లో పారదర్శకత కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాట్లు చేస్తున్న పరీక్ష కేంద్రాల్లో 8 వేలకిపైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఇంటర్‌బోర్డు కార్యదర్శి

మిగతా 2 లో..

## పసుపు మార్కెట్ యార్డులో తీవ్ర ఉద్రిక్తత

**సెక్యూరిటీ అధికారి శ్రీనివాస్‌పై కార్మికులు దాడి**

నిజామాబాద్,ఫిబ్రవరి15(సాక్ష్యం): నిజామాబాద్ పసుపు మార్కెట్ యార్డులో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. యార్డుకు చెందిన సెక్యూరిటీ అధికారి శ్రీనివాస్‌పై కార్మికులు దాడి చేశారు. తమపై పసుపు దొంగతనం ఆరోపణలు చేస్తున్నారంటూ శ్రీనివాస్‌పై కార్మికులు మండిపడ్డారు. ఈ మేరకు వివిధ సంఘాలకు చెందిన పసుపు కార్మికులు యార్డు ఛైర్మన్ కార్యాలయాన్ని ముట్టడించారు. దొంగతనం ఆరోపణలపై ఛైర్మన్‌ను ప్రశ్నించారు. కార్మికులంతా పెద్దఎత్తున ధర్నా చేపట్టడంతో సమాచారం

మిగతా 2 లో..

# ఏ లెక్కన 42శాతం రిజర్వేషన్లు ఇస్తారు

- జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలి
- బిసి జనాభాపై తప్పుడు లెక్కలు సరికాదు
- గ్రామాల వారీగా సర్వే నివేదిక బయటపెట్టాలి
- జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత డిమాండ్
- కేసీఆర్‌పై కక్షతో రైతులకు వేధింపులు
- బనకచర్లపై అడుగులు పడుతున్న అడ్డుకోరా
- గోదావరి జలాలు వృధాగా పోతున్నా పట్టించుకోరా
- ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత ఘాటు వ్యాఖ్యలు



ఖమ్మం,ఫిబ్రవరి15(సాక్ష్యం): బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామనడం దారుణమని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన తప్పుడు లెక్కల ప్రకారం చూసినా రాష్ట్రంలో బీసీలు 46 శాతం ఉన్నారని, రీ సర్వే చేయడంతో మరో 1.5 లేదా 2 శాతం బీసీల జనాభా పెరుగుతుందని తెలిపారు. అంటే మొత్తం బీసీల జనాభా దాదాపు 48 శాతం ఉంటుందని అంచనా వేశారు. 48 శాతం బీసీలు ఉంటే

మిగతా 2 లో..

## రాష్ట్రంలో కులగణన రీసర్వే

- ఫిబ్రవరి 16-28వరకు రీ-సర్వే
- ఫోన్ చేస్తే అధికారులే ఇంటికి..
- సర్వేకు టోల్ ఫ్రీ నంబరు ఏర్పాటు
- స్వచ్ఛందంగా వివరాలు ఇవ్వాలని విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి15(సాక్ష్యం): సమగ్ర కులగణనలో పాల్గొనని వారి వివరాలను అధికారులు రేపటి నుంచి నమోదు చేయనున్నారు. స్వచ్ఛందంగా ముందుకొచ్చిన వారి వివరాలను నమోదు చేసుకోనున్నారు. కులగణన కోసం 040-21111111 టోల్ ఫ్రీ నంబరు అందుబాటులో ఉంటుందని ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తెలిపారు. టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేస్తే ఎన్యూమరేటర్లు ఇంటికి వచ్చి మరీ సంబంధిత వివరాలను నమోదు చేస్తారని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలకు ఎంపీడీవో కార్యాలయాలు, పట్టణాలు, నగరాల్లో వార్డు, డివిజన్ కార్యాలయాల్లోని ప్రజాపాలన సేవా కేంద్రాలకు వెళ్లి సమగ్ర కుటుంబ వివరాలను నమోదు చేసుకోవచ్చని సందీప్ కుమార్ సుల్తానియా తెలిపారు.

మిగతా 2 లో..

# రాష్ట్రస్థాయి మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ లో గీతాంజలి స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ లో వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన గీతాంజలి



ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డులు కైవసం చేసుకున్నారు.హనుమకొండ లోని కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో శనివారం జరిగిన కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌హొకె. ప్రతాపరెడ్డి , జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌హొపింగిలి ప్రశాంత్ రెడ్డిహొ చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. ఈసందర్భంగాగీతాంజలి పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు జి.శుభయశ్రీ రాష్ట్రస్థాయిలో నాల్గవ బహుమతి , జి.సహస్ర రాష్ట్ర స్థాయిలో అయిదవ బహుమతి , అజేంద్ర వర్మ జిల్లా స్థాయిలో రెండవ బహుమతి , ఎం.దక్షిత జిల్లా స్థాయిలో రెండవ బహుమతి , ఎస్.కె ఇమ్రాన్ జిల్లా స్థాయిలో రెండవ బహుమతి , జి.సాయి అద్విక్ ధయ్ , ఎస్కే.హర్షిన్ , వి.సాయి ప్రణీత , కే.స్వేచ్ఛ , బి.ధనుష్ , వి.సాత్విక , ఈ.రాజవర్ధన్ , కే.పూజిత లకు జిల్లా స్థాయిలో కన్సిలేషన్ బహుమతులు అందుకున్నారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు , ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ , ఇంచార్జ్ రాధా, మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయులుపవన్ ,కృష్ణ ,లత ,జ్యోతి , హరిఫా , సమత ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పులకుప్పలుగా మార్చారు

**మొదటిపేజీ తరువాయి..**

కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణలో జాతీయ రహదారుల కోసం లక్షా 20వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. రూ. 80వేల కోట్ల పనులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. కేంద్రం నుంచి రీజనల్ రింగ్ రోడ్, మెగా టెక్స్ టైల్ పార్క్, రైల్వే కోచ్ తెచ్చామని ఉద్ఘాటించారు. శనివారం నల్గొండలో కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మూడు ఎన్నికల్లోనూ పోటీ చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల అకాంక్షల కోసం బీజేపీ పనిచేస్తుందని అన్నారు. రూ. 7వేల కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి చేసే పరిశ్రమ ఏర్పాటుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భూమి పూజ చేశారని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఎరువులకు సబ్సిడీ ఇస్తూ రైతులను బీజేపీ ఆదుకుంటుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు కేంద్రం ఏం ఇచ్చిందని అడగడం ఫ్యాషన్‌గా మారిందని విమర్శించారు. 2014 మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను పూర్తిగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే దివాలా తీయించామని ఆరోపించారు. 11 ఏళ్లలో రూ.10 లక్షల కోట్లు రెండు పార్టీలు కలిసి అప్పులు చేశాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని మండిపడ్డారు. అద్భుతమైన తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## సికింద్రాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

హైదరాబాద్,ఫిబ్రవరి15(సాక్ష్యం): సికింద్రాబాద్‌లో గంజాయి కలకలం రేపుతోంది. 15 కేజీల గంజాయిని ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీమ్ సీజ్ చేశారు. ఒరిస్సా నుండి సికింద్రాబాద్ మీదుగా ఉత్తర్‌ప్రదేశ్‌కు గంజాయి స్మగ్లింగ్ చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో టాస్క్‌ఫోర్స్ టీమ్ మాటు వేసి పట్టుకున్నారు. ఉత్తర్?ప్రదేశ్ నుండి ఒరిస్సా వెళ్లి గంజాయి కొనుగోలు చేస్తున్నాడు కేటుగాడు. పోలీసులకు ఏమాత్రం అనుమానం రాకుండా కొనుగోలు చేసిన గంజాయితో ఒరిస్సా నుండి సికింద్రాబాద్ చేరుకుంటున్నాడు. యూపీ నుండి తన స్నేహితుడిని పిలిపించి గంజాయి అప్పగిస్తున్నాడు. తను కాకుండా తన స్నేహితుడితో గంజాయి స్మగ్లింగ్ చేయిస్తున్నాడు. ఈ గ్యాంగ్ యూపీలో గంజాయి విక్రయిస్తుంది. అయితే.. సికింద్రాబాద్‌లో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీమ్ ఈ గ్యాంగ్ ఆట కట్టించింది. ఔఆఖా యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. ఇదిలా ఉంటే.. ఐదురోజుల క్రితం సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్ పరిధిలో భారీగా గంజాయి పట్టుకున్నారు పోలీసులు. కారులో దాదాపు 10 కిలోల గంజాయిని తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడింది. గంజాయి తరలిస్తున్న ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను అరెస్ట్ చేశారు. అనంతరం పట్టుబడిన గంజాయిని పోలీసులు సీజ్ చేశారు. నిందితులు ఇద్దరు హైదరాబాద్ లో ఓ ప్రముఖ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్లుగా పని చేస్తున్నారు. ఆంధ్ర నుంచి హైదరాబాద్ కి గంజాయి అక్రమరవాణా చేసి విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

## తుదిదశకు చేరుకున్న మహాకుంభమేళా

**రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రాక**
**కుంభమేళాను మరి కొన్నిరోజులు పొడిగించాలన్న అఖిలేశ్**

ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి15(సాక్ష్యం): మహాకుంభమేళా తుదిదశకు చేరుకుంటోంది. రోజురోజుకూ భక్తులు భారీగా తరలివచ్చి పుణ్యస్నానాలు చేస్తున్నారు. ఇప్పటికే 50 కోట్లమందికి పైగా గంగానదిలో పుణ్యస్నాన మాచరించినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. మరో పదిరోజుల్లో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ముగియనుండగా.. భక్తుల తాకిడి మాత్రం తగ్గడం లేదు. ప్రయాగ్ రాజ్ వస్తున్న వారితో రోడ్లు కిక్కిరిసి పోతున్నాయి. రైళ్లు కిటకిటలాడుతున్నాయి. ఇటీవల రికార్డు స్థాయిలో 350 కి.మీ. మేర వాహనాలు బారులు తీరిన విషయం తెలిసిందే. జనాలు భారీగా రావడంతో ప్రయాగ్‌రాజ్ సంగమ్ రైల్వేస్టేషన్‌ను మూసివేయాల్సిన పరిస్థితి ఎదురైంది. ఈ నేపథ్యంలో సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వానికి ఓ విజ్ఞప్తి చేశారు. గతంలో కుంభమేళాను 75 రోజులు నిర్వహించిన సందర్భాలున్నాయి. కానీ ఇప్పుడు ఆ గడువు తక్కువగా ఉంది. ప్రస్తుతం ప్రతి ఒక్కరు మహాకుంభమేళాకు వెళ్లాలని అనుకుంటున్నారు. కానీ వెళ్లలేకపోతున్నారు. ప్రభుత్వం ఈ గడువు పెంచాలని యాదవ్ సూచించారు. ప్రతి 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలు కాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. మొత్తం 40 నుంచి 45 కోట్ల మంది రావచ్చని తొలుత అంచనా వేశారు. కానీ, అంచనాలకు మించి భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు వస్తున్నారు. ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం సరాసరి కోటిన్నర మంది వస్తుండటం గమనార్హం. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు వచ్చినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. భక్తుల సంఖ్య 50 కోట్లు దాటడంపై స్పందించిన యూపీ ప్రభుత్వం.. భారత్, చైనా మినహా అన్ని దేశాల జనాభాను ఈ సంఖ్య దాటేసిందని పేర్కొంది. ఇక్కడ స్నానాలు చేసిన వారి సంఖ్య అమెరికా, రష్యా, ఇండోనేసియా, బ్రెజిల్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ దేశాల జనాభా కంటే ఎక్కువని తెలిపింది.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై కీలక ప్రకటన



**మొదటిపేజీ తరువాయి..**

చేసుకోవాలని, న్యాయవాదులతో నిరంతరం చర్చించాలని సూచించారు. డిజిటల్ భూముల సర్వే కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని భట్టి విక్రమార్క తెలిపారు. ప్రైవేట్ భవనాల్లో




కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలకు ప్రతీ నెల సకాలంలో అద్దె చెల్లించేందుకు ఆర్థిక శాఖలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని ఉపముఖ్యమంత్రి సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేర్చేందుకు విస్తృత ప్రచారం చేయాలని సమాచార, ప్రజా సంబంధాల అధికారులకు డిప్యూటీ సీఎ భట్టి విక్రమార్క తెలిపారు. ఫ్యూచర్ సిటీని నెట్‌జీరో సిటీగా నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐజీబీసీ ఆధ్వర్యంలో నోవాటెల్‌లో నిర్వహిస్తున్న గ్రీన్ తెలంగాణ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. 'ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తాం. ప్రభుత్వ అంకితభావం చాటిచెప్పడానికే ఐజీబీసీతో ఫ్యూచర్ సిటీపై ఎంఓయూ కుదుర్చు కున్నాం. రాష్ట్రాభివృద్ధి, అన్ని వర్గాల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలు ఉంటాయి. పర్యావరణ పరిరక్షణ కోసం ఇప్పటికే కొన్ని నిర్ణయాలు తీసుకున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంచేలా మినహాయింపునిచ్చాం. రాష్ట్ర ఆదాయం తగ్గుతుందని తెలిసినా.. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈవీ పాలసీ తీసుకొచ్చాం. హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాలను మరింత పెంచేలా రూ.10 వేల కోట్లను కేటాయించాం. మూసీ సుందరీకరణ చేపట్టాం. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో స్థిరాస్తి రంగం ఆశించిన స్థాయిలో ఉంది. స్థిరాస్తి వ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది' అని భట్టి అన్నారు. లఘు చిత్రాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని వెల్లడించారు. ఆదాయం పెంచుకునేందుకు ప్రత్యామ్నాయ వనరుల సమీకరణపై అధికారులు దృష్టి పెట్టాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక సీఎస్ రామకృష్ణారావు, రెవెన్యూ ముఖ్యకార్యదర్శి నవీన్ మిత్తల్, కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాశ్, హౌజింగ్ ఎండీ గౌతమ్, ఐ అండ్ పీఆర్ కమిషనర్ హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

## కూతురుతో చనువుగా ఉంటున్నందుకు కక్ష

**యువకుడిని హత్య చేసిన బాలిక తండ్రి**

సంగారెడ్డి,ఫిబ్రవరి15(సాక్ష్యం): తన కూతురిని ప్రేమిస్తున్నాడని ఓ యువకుడిని బాలిక తండ్రి దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లాలో చోటు చేసుకుంది. మెగ్యానాయక్ తండాలో 9 తరగతి చదువుతున్న ఓ బాలికతో దశరథ్(26) చనువుగా ఉంటున్నట్లు బాలిక తండ్రి గోపాల్ అతడిపై కక్ష పెంచుకున్నాడు. తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతున్న గోపాల్.. తన కూతురుతో సన్నిహితంగా ఉంటున్న దశరథ్‌ను అంతమొందించాలనుకున్నాడు. ఈ క్రమంలోనే దశరథ్‌ను హత్య చేసిన బాలిక తండ్రి పోలీసుల ఎదుట లొంగిపోయాడు. నిజాంపేట మండల శివారు అటవీప్రాంతంలో యువకుడి మృతదేహాన్ని తగలబెట్టినట్టు సమాచారం. అనంతరం నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయిన గోపాల్ లొంగిపోయాడు. దశరథ్ కుటుంబ సభ్యులు మృతదేహం కోసం రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు మృతుడి కుటుంబ సభ్యులకు నచ్చజెప్పారు. నిందితుడిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. మృతుడు దశరథ్‌కి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తన భర్త నాలుగు రోజులుగా కనిపించడం లేదంటూ మృతుడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. దశరథ్ ను హత్య చేసినట్లు గోపాల్ అంగీకరించడంతో పోలీసులు.. మృతదేహం కోసం వెతుకుతున్నారు.

# చట్టపరిధిలోనే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు

**ప్రెస్ క్లబ్ బలోపేతానికి చర్యలు..**

**ఆత్మీయ సన్మాన సభలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి**

మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం ఫిబ్రవరి 15: మహబూబ్ నగర్ నియోజకవర్గంలో పనిచేస్తున్న నిరుపేద జర్నలిస్టులకు చట్ట పరిధిలోనే వారికి లబ్ధి చేకూర్చేలా ఇందిరమ్మ ఇంటి స్థలాలు ఇండ్లు కేటాయిస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా తో పాటు యూట్యూబ్ ఛానల్ లో పనిచేసే వారంతా జర్నలిస్టులే అని గుర్తు చేశారు. చిన్న మధ్య పెద్ద అన్న తారతమ్యం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికీ గుర్తించి ప్రభుత్వ ఫలాలు అందించేందుకు కృషి






చేస్తామన్నారు. శనివారం మెట్టుగడ్డలోని సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ క్లబ్ లో పాలమూరు జర్నలిస్టులు నిర్వహించిన ఆత్మీయ సన్మాన సభకు ఆయన హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎమ్మెల్యేకు గజమాలతో ఘనంగా సత్కరించారు. గతంలో ఇండ్లు వచ్చిన జర్నలిస్టులు కాకుండా ఇప్పటివరకు ఇండ్లు ఇండ్ల స్థలాలు రాణి జర్నలిస్టుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ప్రెస్ క్లబ్ సమావేశం లో పాల్గొన్న జర్నలిస్టులు అందరూ ఇల్లు రాని బాధితులే అని జర్నలిస్టులు ముక్తకంఠంతో ఎమ్మెల్యేకు వివరించారు. అదేవిధంగా కోర్టుకు వెళ్లిన కొంతమంది జర్నలిస్టుల వివాద పరిష్కారం గురించి కూడా ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించారు. కోర్టుకెళ్ళినవారికి 25 సర్వే నెంబర్లు స్థలాలు దొరకకపోతే దివిటీ పల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో కేటాయించే ప్రయత్నం చేస్తామన్నారు. జేజేర్ గార్డెన్ దగ్గర ఇండ్ల పట్టాలు ఇచ్చి ఇప్పటివరకు తాళాలు ఇవ్వని వారి జాబితా కూడ సిద్ధం చేసి తమకు సమర్పించాలని కోరారు. ఎక్కడ ఇండ్లు ఇండ్ల స్థలాల పట్టాలు కూడ లేని జర్నలిస్టులకు ప్రభుత్వ స్థలము 5 ఎకరాలు గుర్తించి పట్టాలు ఇచ్చే విధంగా జిల్లా కలెక్టర్ ను కోరతామన్నారు. ఒకవేళ జర్నలిస్టులలో ఎవరికైనా 50, 100 గజాల స్థలాలు ఉంటే ఇందిరమ్మ పథకం కింద ఐదు లక్షల ఆర్థిక సహాయం కోసం సిఫారసు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అది కాకపోతే హౌసింగ్ సొసైటీ క్రింద నైన జర్నలిస్టుల కోటాలో ఇండ్ల ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ప్రెస్ క్లబ్ విషయంలో ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ నడిబొడ్డున ఉన్న ఈ ప్రెస్ క్లబ్ ను వరకు ఎందుకు బలోపేతం చేయలేదని ప్రశ్నించారు. జర్నలిస్ట్ సంగం అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్ ప్రెస్ క్లబ్ విషయంలో జరిగిన పరిణామాల గురించి ఎమ్మెల్యే గారికి వివరించారు. కలెక్టర్ వెంకట్రావు ఫైవ్ మేన్ కమిటీ ఏర్పాటు చేశారని ఆ కమిటీ ఇప్పటివరకు కూర్చోకపోవడం వల్లనే నూతన కమిటీ ఏర్పాటులో ఆలస్యం జరిగిందని తెలియజేశారు.దీంతో స్పందించిన ఎమ్మెల్యే ఫైవ్ మెన్ కమిటీ వెంటనే సమావేశం జరిపి చిన్న పెద్ద తేడా లేకుండా మినిమం సభ్యత్వ రుసుము పెట్టి సభ్యత్వాలు ఇవ్వాలని సూచించారు. ఆ తర్వాత ప్రణాళిక బద్ధంగా డిపిఆర్ఓ ద్వారా ఎన్నికల అధికారిని నియమించుకొని వారి పర్యవేక్షణలో ఎన్నికలు జరుపుకోవాలని సూచించారు. నూతన కమిటీ ఎన్నికైన తర్వాత ప్రెస్ క్లబ్ అభివృద్ధి విషయంలో నూతన కమిటీ తో తన దగ్గరికి రావాలని ఆధునిక సౌకర్యాల కోసం తన వంతు సహాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ లోనే అన్ని ప్రెస్ మీటింగ్ లు ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్ళాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్ వినోద్ కుమార్, జర్నలిస్టులు రవీందర్ ,సతీష్ రెడ్డి, అలీం పాట వెంకటయ్య,గోపాల్, గోకులం రవి, వెంకటేష్ , చంద్రశేఖర్ గౌడ్, దిలీప్ కుమార్ ,అనిల్, మిట్టమీద బాలరాజ్, సీనియర్ జర్నలిస్టులు మహమ్మద్ రఫీ, విజయ రాజు, తాటికొండ కృష్ణ, విద్యాసాగర్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మోసపూరిత కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

సిద్దిపేట,ఫిబ్రవరి15(సాక్ష్యం): కాంగ్రెస్ మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని బీజేపీ రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ బోర్డ్ మెంబర్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. లక్ష్మణ్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కులంపై సీఎం రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ బోర్డ్ మెంబర్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. లక్ష్మణ్ అన్నారు. సిద్దిపేటలో లక్ష్మణ్ పర్యటించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. మోదీ ఒక వర్గానికి, సమాజానికి చెందిన వారు కాదు.. ప్రజలందరి మనిషి. ప్రపంచ ఖ్యాతి కలిగిన వ్యక్తి అని తెలిపారు. మోదీపై గతంలో రాహుల్ గాంధీ కూడా ఇలాగే అవాకులు, చెవాకులు పేలారని అన్నారు. రాహుల్‌కు పట్టిన గతే రేవంత్ కు పట్టడం ఖాయమని హెచ్చరించారు. మోదీని విమర్శిస్తే, పేరు వస్తుందని రేవంత్ అనుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన తప్పుల తడకగా మారిందని విమర్శించారు. మైనారిటీ బుజ్జగింపు రాజకీయాలకు నిదర్శనం మైనార్టీలతో కూడిన బీసీ కుల జాబితా అని చెప్పారు. ముస్లింలను బీసీలో చేర్చి..ఓట్ల కోసం పాకులడుతున్నారని మండిపడ్డారు. మత ప్రాతపదికన రిజర్వేషన్లను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించదని చెప్పారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన గ్యారెంటీలకు తూట్లు పొడిచారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రజలు నిరాశతో ఉన్నారని చెప్పారు. మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్‌గా భావించి ప్రభుత్వానికి కళ్లెం వేయాలని అన్నారు. మేధావులు ఆలోచన చేసి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని లక్ష్మణ్ అన్నారు. రేవంత్ రెడ్డిను చూసి సమాజం తల దించుకుంటోందని విమర్శించారు. 20 మ్యాచ్ ఆడిన కేసీఆర్‌కు పట్టిన గతే.. రేవంత్‌కూ పడుతుందని మండిపడ్డారు. 15 ఏళ్లల్లో ఢిల్లీలో మూడు సార్లు రాహుల్ డకౌట్ అయ్యారని విమర్శించారు. మోదీ తినే ఆహారాన్ని, వేసుకునే బట్టలను విమర్శిస్తారా అని ప్రశ్నించారు. తెలంగాణకు మోదీ వేల కోట్ల నిధులు ఇస్తున్నా.. ఇన్ని విమర్శలా చేస్తారా అని లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.


**Protium**

**ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్**
(గతంలో గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లి.)
నిర్లోన్ నాలెడ్జ్ పార్క్ (NKP) B-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, Off. ది వెస్టన్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరేగావ్ (E), ముంబై, మహారాష్ట్ర- 400063

**బహిరంగ ప్రకటన**

(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 (1) కింద)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 U/s.13 (2) యొక్క ప్రత్యామ్నాయ సర్వీస్ ఆఫ్ నోటీస్

ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్ అని మరియు అంతకు ముందు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ) నుండి పొందిన క్రెడిట్ సౌకర్యాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీతలు డిఫాల్ట్ అయినందున, RBI మార్గదర్శకాల ప్రకారం NBFC బుక్స్‌లలో వారి రుణ క్రెడిట్ సౌకర్యాన్ని నిరర్థక ఆస్తులుగా వర్గీకరించారని క్రింద పేర్కొన్న విధంగా రుణగ్రహీతలకు నోటీసు ఇవ్వబడింది.
ఆ తరువాత, NBFC క్రింద పేర్కొన్న సంబంధిత రుణగ్రహీతలకు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI చట్టం) లోని సెక్షన్ 13(2) కింద పేర్కొన్న రుణగ్రహీతల చివరి తెలిసిన చిరునామాలపై డిమాండ్ నోటీసులు జారీ చేసింది, తద్వారా సంబంధిత నోటీసు/ల తేదీ నుండి 60 రోజులలోపు సంబంధిత డిమాండ్ నోటీసు/లలో పేర్కొన్న మొత్తాలను క్రింద ఇవ్వబడిన వివరాల ప్రకారం, క్రింద ఇవ్వబడిన మొత్తంపై ఒప్పంద రేటు వద్ద తదుపరి వడ్డీ మరియు ఆ డిమాండ్ నోటీసులలో పేర్కొన్న విధంగా యాదృచ్ఛిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైన వాటితో సహా చెల్లించమని వారిని కోరింది. అయితే, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (SARFAESI నియమాలు) లోని రూల్ 3 ప్రకారం ఈ ప్రచురణ ద్వారా మేము సర్వీసును కూడా చేస్తున్నాము.

| లోన్ అకౌంట్ నం. రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా | ఎన్‌పిఏ తేది | డిమాండ్ నోటీసు తేదీ | దిగువ తేదీ నాటికి మొత్తం బకాయిలు (INR)* |
|---|---|---|---|
| **లోన్ అకౌంట్ నం. - GS005LAP2173022** **(రుణగ్రహీత) A. STAAY ANDD SE ద్వారా దాని యజమాని శ్రీ చందా వెంకట రమణ** **(సహ రుణగ్రహీత) b. శ్రీ చందా వెంకట రమణ S/o చందా మల్లయ్య** **2. కింద చిరునామాలు** - షాప్ నెం 27 29 శ్రీ చేనేత సహకార సంఘం కాంప్లెక్స్ శివాజీ నగర్ బస్ డిపో ఎదురుగా దేవరకొండ నల్గొండ 508248, **అలాగే, H.** నం.8-24, 8-24/1, ప్లాట్ నం.96, సర్వే నం. 152, బ్లాక్ నెం.2, గొడకొండ్ల గ్రామ శివారు, గొడకొండ్ల G.P, చింతపల్లి మండలం, నల్గొండ జిల్లా., టి.ఎస్- 508250 | 08.01.2025 | 21 జనవరి 2025 | 1,01,06,966.48/- (రూపాయలు ఒక కోటి ఒక లక్ష ఆరు వేల తొమ్మిది వందల అరవై ఆరు మరియు నలభై ఎనిమిది పైసలు మాత్రమే) 2025 జనవరి 16 నాటికి. |

**సెక్యూర్డ్ ఆస్తులు/తనఖా పెట్టిన ఆస్తుల వివరణ** - ఐటమ్ నం.1, గోడకొండ్ల గ్రామం మరియు గ్రామ పంచాయతీ చింతపల్లి మండల పరిషత్, నల్గొండ జిల్లా, దేవరకొండ సబ్-రిజిస్ట్రార్, జిల్లా - రిజిస్ట్రార్ నల్గొండ పరిధిలో, Sy.No.152, D.No.8-24 కలిగిన ప్లాట్ నం.94లో పాత బ్లాక్ నం.2, కొత్త బ్లాక్ నం.8లోని నిర్మించిన ఇంటి యొక్క మొత్తం భూభాగం మొత్తం కొలత తూర్పు 42-0 ఫీట్, దక్షిణం 55-0 ఫీట్, ఉత్తరం 27-0 ఫీట్, దక్షిణం 30-0 ఫీట్, మొత్తం 1305-0 చదరపు అడుగులు = 145.0 చదరపు గజాలు = 121.278 చదరపు మీటర్లు, సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం. 96, దక్షిణం 40-0 ఫీట్ వెడల్పు అంతర్గత రోడ్డు, తూర్పు 20-0 ఫీట్ వెడల్పు అంతర్గత రోడ్డు, పడమర ప్లాట్ నం. 95
ఐటమ్ నం.2 - నల్గొండ జిల్లా, చింతపల్లి మండల పరిషత్, గొడకొండ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, దేవరకొండ సబ్ రిజిస్ట్రార్, జిల్లా - రిజిస్ట్రార్ నల్గొండ పరిధిలో Sy.No..152, D.No.8-24/1 కలిగిన పాత బ్లాక్ నెం.2, కొత్త బ్లాక్ నెం.8లోని ప్లాట్ నెం.96లో నిర్మించిన ఇంటి యొక్క మొత్తం భూభాగం తూర్పు నుండి పడమర వరకు మొత్తం 54-0 ఫీట్,, ఉత్తరం నుండి దక్షిణం వరకు 22-0 ఫీట్,, మొత్తం 1188-0 చదరపు అడుగులు = 132.0 చదరపు గజాలు = 110.404 చదరపు మీటర్లు, సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.97, దక్షిణం: ప్లాట్ నం. 94, 95, తూర్పు: 20-0 ఫీట్ వెడల్పు గల అంతర్గత రహదారి, పడమర: ప్లాట్ నం. 117, మొత్తం ఐటెమ్ నం.1 & 2 = 277.0 చదరపు గజాలు, అంటే, వరుసగా 145.0 + 132.0 చదరపు గజాలు, దానిపై RCC భవనం నిర్మించబడింది మరియు సరిహద్దులు: RCC భవనం మొక్క మొత్తం భూభాగం గ్రౌండ్ ఫ్లోర్ (1760-0) చదరపు అడుగులు, మొదటి అంతస్తు (1760-0) చదరపు అడుగులు మరియు రెండవ అంతస్తు (1760-0) చదరపు అడుగులు, మొత్తం 5148-0 చదరపు అడుగులు, భవనం వయస్సు (5) సంవత్సరాలు, 277.0 చదరపు గజాల భూమిలో ఇంటి నెం.8-24, 8-24/1, ప్లాట్ నెం.94 మరియు 96 Sy.No.152, గొడకొండ్ల గ్రామ శివారు, గొడకొండ్ల జి.పి., చింతపల్లి మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్ద ఉంది మరియు దీని సరిహద్దు: ఉత్తరం: ఓపెన్ ప్లాట్ (నైబర్స్ ఆస్తి), దక్షిణం: 40-0 ఫీట్ వెడల్పు రోడ్డు, తూర్పు: 20-ఫీట్ వెడల్పు రోడ్డు, పడమర: ఓపెన్ ప్లాట్ (నైబర్స్ ఆస్తి)

ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు రుణగ్రహీత మాకు చెల్లించాలని మేము ఇందుమూలంగా కోరుతున్నాము, ముఖ్యంగా సంబంధిత డిమాండ్ నోటీసులలో పేర్కొన్న బకాయి మొత్తాన్ని, దానిపై అదనపు వడ్డీతో పాటు ఖర్చు, ఛార్జీలు, వ్యయాలు మొదలైన వాటిని చెల్లించకపోతే, పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తులపై విక్రయించడానికి మేము స్వేచ్ఛగా ఉంటాము. పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) మరియు వర్తించే నియమాల ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తిని పూర్తిగా స్వాధీనం చేసుకుని విక్రయించడానికి మాత్రమే పరిమితం కాకుండా, రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు)/చట్టపరమైన వారసుడు(లు)/చట్టపరమైన ప్రతినిధి(లు) మీ స్వంత ఖర్చు మరియు పరిణామాలపై బాధ్యత వహించాల్సి ఉంటుంది.
SARAFESI చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, మీరందరూ బ్యాంకు ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర మార్గాల ద్వారా బదిలీ చేయడం నిషేధించబడిందని దయచేసి గమనించండి. మీరు పేర్కొన్న సెక్షన్‌ను ఉల్లంఘించినట్లయితే, SARFAESI చట్టంలోని సెక్షన్ 29 మరియు / లేదా ఈ విషయంలో ఏదైనా ఇతర చట్టపరమైన నిబంధన కింద నిర్దేశించిన శిక్షా నిబంధనలను అమలు చేయాల్సి ఉంటుంది.
చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8) ప్రకారం, ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్ బకాయిలు, ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) చేసిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో పాటు పాటు, అమ్మకం లేదా బదిలీ కోసం నిర్ణయించిన తేదీకి ముందు ఏ సమయంలోనైనా ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)కి టెండర్ చేయబడితే, సెక్యూర్డ్ ఆస్తిని ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) విక్రయించదు లేదా బదిలీ చేయదు మరియు ఆ సెక్యూర్డ్ ఆస్తి బదిలీ లేదా అమ్మకం కోసం ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) తదుపరి చర్య తీసుకోదు.

**ప్రదేశం: చింతపల్లి నల్గొండ, తెలంగాణ తేది: 16.02.2025** **సం/- అధీకృత అధికారి, ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్**



**జెనెక్స్ లాబొరేటరీస్ లిమిటెడ్**
CIN : L24230TG1990PLC011168
రిజిస్టర్డ్ ఆఫీస్: సర్వే నెం. 133, బొల్లారం, జిన్నారం మండలం, జిల్లా: సంగారెడ్డి, తెలంగాణ - 502 325. ఇండియా
Tel. No: +91-40-67334400-30, Fax: +91-40-67334433, Email: infor@gennexlab.com, website:www.gennexlab.com

డిసెంబర్ 31, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు (స్టాండ్ అలోన్ & కన్సాలిడేటెడ్) (రూ. వేలల్లో)

| క్ర. సం | వివరాలు | స్టాండ్ అలోన్ | | | | | కన్సాలిడేటెడ్ | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | త్రైమాసిక ముగింపు | | తొమ్మిది నెలల ముగింపు | | సంవత్సర ముగింపు | త్రైమాసిక ముగింపు | | తొమ్మిది నెలల ముగింపు | | సంవత్సర ముగింపు |
| | | 31.12.2024 ఆడిట్ చేయని | 31.12.2023 ఆడిట్ చేయని | 31.12.2024 ఆడిట్ చేయని | 31.12.2023 ఆడిట్ చేయని | 31.03.2024 ఆడిట్ చేసిన | 31.12.2024 ఆడిట్ చేయని | 31.12.2023 ఆడిట్ చేయని | 31.12.2024 ఆడిట్ చేయని | 31.12.2023 ఆడిట్ చేయని | 31.03.2024 ఆడిట్ చేసిన |
| 1 | కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 2,734.59 | 1,932.14 | 7,764.93 | 4,780.31 | 7,110.07 | 4,000.64 | 2,139.74 | 10,417.34 | 5,609.71 | 9,162.03 |
| 2 | పన్నుకు ముందు కాలానికి నికర లాభం / (నష్టం) మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటమ్స్#) | 496.00 | 315.83 | 1,488.48 | 1,014.93 | 1,475.48 | 581.52 | 351.53 | 1,744.50 | 1,118.97 | 1,649.18 |
| 3 | పన్ను తర్వాత కాలానికి నికర లాభం(మినహాయింపు తర్వాత మరియు /లేదా అసాధారణ ఐటంల తరువాత#) | 496.00 | 315.83 | 1,488.48 | 1,014.93 | 1,475.48 | 581.52 | 351.53 | 1,744.50 | 1,118.97 | 1,649.18 |
| 4 | పన్ను తర్వాత కాలానికి నికర లాభం/(నష్టం) (ఎక్స్‌ట్రార్డినరీ తర్వాత మరియు / లేదా ఎక్స్‌ట్రార్డినరీ ఐటమ్స్#) | 421.00 | 263.77 | 1,253.48 | 786.93 | 1,179.80 | 506.52 | 276.47 | 1,509.50 | 867.97 | 1,317.50 |
| 5 | ఈ కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [ఆ కాలానికి లాభం / (నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) | 421.00 | 263.77 | 1,253.48 | 786.93 | 1,190.85 | 506.52 | 276.47 | 1,509.50 | 867.97 | 1,137.27 |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 2,274.47 | 1,774.47 | 2,274.47 | 1,774.47 | 2,274.47 | 2,274.47 | 1,774.47 | 2,274.47 | 1,774.47 | 2,274.47 |
| 7 | రిజర్వులు(రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా)గత సంవత్సరం ఆడిట్ చేయ బడిన బ్యాలెన్స్‌షీట్‌లో చూపిన విధంగా | | | | | 14,229.51 | | | | | 14,191.72 |
| 8 | ఒక్కో షేరుకు సంపాదన (ఒక్కొక్కటి రూ.1/-) (కొనసాగించే మరియు నిలిపి వేయబడిన కార్యకలాపాల కోసం) | | | | | | | | | | |
| | • బేసిక్ | 0.185 | 0.149 | 0.551 | 0.443 | 0.524 | 0.223 | 0.156 | 0.664 | 0.489 | 0.666 |
| | • డైల్యూటెడ్ | 0.190 | 0.149 | 0.550 | 0.443 | 0.524 | 0.220 | 0.156 | 0.660 | 0.489 | 0.608 |

**గమనిక:**
ఎ) పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడ్డాయి మరియు ఫిబ్రవరి 14, 2025న జరిగిన వారి డైరెక్టర్ల బోర్డు సమావేశంలో ఆమోదించబడింది.
బి) సెబి (లిస్టింగ్ మరియు ఇతర డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు దాఖలు చేసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారం. త్రైమాసిక మరియు సంవత్సర ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మాట్ స్టాక్ ఎక్స్ఛేంజ్(లు) మరియు లిస్టెడ్ ఎంటిటీ వెబ్‌సైట్ **(www.bseindia.com)** లో మరియు కంపెనీ వెబ్‌సైట్ **(www.gennexlab.com)** లో అందుబాటులో ఉంటుంది.

**జెనెక్స్ లేబొరేటరీస్ లిమిటెడ్ కొరకు**
**సం/- అరిహంత్ బైద్,** మేనేజింగ్ డైరెక్టర్
**DIN: 01171845**

ప్రదేశం: హైదరాబాద్
తేది: ఫిబ్రవరి 14, 2025

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ 286 జయంతి



**దేవరకొండ: ఫిబ్రవరి 15 (సాక్ష్యం)** దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనమునందు అధ్యక్షుడు . ఎన్ వీ టి .ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, సభ్యులతో కలిసి సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సభ్యులతో కలిసి మొక్కలు నాటినారు. అధ్యక్షుడు ఎన్ వీ టి. మాట్లాడుతూ.. గిరిజన బంజారాలకు పురాతన సంస్కృతిని పరిచయం చేస్తూ, జీవహింస మాంసం తినటం వంటి పనులకు దూరంగా ఉండాలని సూచించారు.బంజారాలకు ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. మొక్కల గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరూ వారి ఇంటి ముందల షాపుల ముందల రోడ్డు ఇరువైపులా మొక్కలు నాటాలని, తమ వంతు బాధ్యతగా నీరు పోసి కాపాడుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కోశాధికారి కృష్ణ కిషో ర్, వేముల రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్ల సురేష్, బొడ్డుపల్లి కృష్ణ, కరాటే మాస్టర్ శ్రీను, పగిడిమర్రి శ్రీనయ్య, చంద్రశేఖర్, డాన్స్ మాస్టర్ జగన్, సన్నీ కరెంట్ ఆఫీస్, నాగరాజు, నరేష్, హరికృష్ణ, రమేష్, కృష్ణ, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో మున్సిపల్ రోడ్లకు మహర్దశ



**నారాయణఖేడ్ ఫిబ్రవరి 15(సాక్ష్యం న్యూస్)...** నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని రోడ్లన్నీ సిసి రోడ్లుగా మారు తున్నాయి.ఇంతకుముందు మున్సిపాలిటీలోని రోడ్లపై వాహనాలు నడిపించాలన్న, నడవాలన్న నరకం కనిపించేది.మిషన్ భగీరథ పేరుతో రోడ్లన్ని తవ్వేసి అట్లాగే ఉంచారు.దానిద్వారా అన్ని వార్డులలో రోడ్లన్ని గుంతలమయంగా మారాయి.ముఖ్యంగా సేవాలాల్ చౌక్ నుండి పంచాగామ కమాన్ వరకు గల రోడ్డు మూడు ఫీట్ల లోతు గుంతలతో దారుణంగా తయారయ్యింది. వాహనదారులు అటువైపు నుండి వెళ్లాలంటేనే జంకేవారు. సుమారు పదకొండు ఏళ్లుగా ఇదే రహదారిపై ప్రజలు రాకపోకలు కొనసాగిస్తున్నారు. అక్రమంగా తరలివెళ్లే ఇసుక లారీలు,కట్టెల ట్రాక్టర్లు,రేషన్ బియ్యం వాహనాలు తప్ప ఇతరులు ఆ దారిగుండా వెళ్ళేవారు కాదు.ఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ గత 3 రోజులుగా రాత్రిపగలు లేకుండా ఈ రోడ్డు మరమ్మత్తు పనిలో ఉన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సహకారంతో,ఆదేశాల మేరకు మున్సిపాలిటీ రోడ్లన్ని అద్దంల ఏర్పాటు చేస్తున్నావ్ అన్నారు.బైపాస్ రోడ్డు కోసం ప్రజల వినతిమేరకు ఆయన స్పందించి లక్షల రూపాయల వ్యయంతో తాత్కాలిక మరమ్మత్తులు చేపడుతున్నాము ప్రజాశ్రేయస్సే ధ్యేయంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారు అన్నారు.

## రాష్ట్ర స్థాయి ఎడ్ల పందెలు ప్రారంభం



* ప్రారంభించిన మాజీ డిసిసిబి చైర్మన్ ముత్త వరపు పాండురంగారావు.

**కోదాడ ఫిబ్రవరి 15 (సాక్ష్యం)** చిన్నగట్టు లింగమంతుల జాతర సందర్భంగా కోదాడ మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామంలో రాష్ట్రస్థాయి ఎడ్ల పందెలను డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాంరెడ్డి, అమర్ నాయిని వెంకటేశ్వరరావు, గంగవరపు లక్ష్మణరావు, రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి లు పాల్గొన్నారు. ముఖ్య అతిధులను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని తిలకించడానికి పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యరమాల బెంజిమాన్,ముంద్ర శివరామకృష్ణ, మాజీ ఎంపీటీసీ క్రాంతి కుమార్, అల్సగాని శరభయ్య, ముంద్రా రంగారావు, నల్లపాటి నరసింహారావు, కోళ్ళురి రామా రావు, ఎస్సై అనిల్ రెడ్డి, మాగంటి ముత్తయ్య, యార మాల శ్రీను గోసు గోపినాథ్, రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేయాలి



కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ):** రహదారుల మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండ లో హైబ్రిడ్ వార్షిక నిర్వహణ కింద రోడ్ల భవనాల శాఖ ద్వారా మరమ్మతులు, బలోపేతం అప్ గ్రేడేషన్ , రీసర్ఫేసింగ్ చేస్తున్న రహదారులను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభానికి ముందే రోడ్లపై గుంతలు పూడ్చడం , మరమ్మతులు , నవీకరణ , అత్యవసర పునరుద్ధరణ పనులను వెంటనే చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా వరదల సమయంలో దెబ్బతిన్న నర్సంపేట నెక్కొండ రోడ్డును,నెక్కొండ గూడూరు రోడ్డు, కేసముద్రం నెక్కొండ రోడ్, లను పరిశీలించి రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలన్నారు. వెంకటాపూర్ గ్రామం సమీపంలో వరదల వల్ల రాకపోకలకు అంతరాయం కలిగిన రెండు లో లెవెల్ కాజ్వే లను ,రోడ్డు ఆనకట్ట పై వేసిన పైపులైను పరిశీలించి వెంటనే బిటి సర్ఫేసింగ్ చేయాలని ఆదేశించారు.

అదేవిధంగా హ నుమకొండ నర్సంపేట మహబూబాబాద్ నర్సంపేట రో డ్డును , పాకాల రోడ్డును కూడా మరమ్మత్తులకు ప్రతిపా దించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా రోడ్ల భవనాల శాఖ డీఈ రమాదేవి, ఏఈ గోపి తదితరులు పాల్గొన్నారు.

# దావఖాన కాదు దగాఖాన

* కొండాపూర్ ప్రభుత్వాసుపత్రికి రోగులు వచ్చారంటే సిబ్బందికి కాసుల వర్షం కురిపించాల్సిందే




**సాక్ష్యం న్యూస్. సదాశివపేట:** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం ప్రభుత్వాసుపత్రిలో వరుస సంఘటనలు అందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. మూడు రోజుల క్రితం కొండాపూర్ దావకానకు ట్రీట్మెంట్ నిమిత్తం డెలివరీ చికిత్స కోసం గర్భిణీ స్త్రీని తీసుకురాగా డెలివరీ కి 5000 రూపాయలను స్థానికంగా ఆసుపత్రిలో పనిచేసే మెడికల్ అటెండర్ ఏఎన్ఎం తో కలిసి డిమాండ్ చేశారు. అంత ఇచ్చుకోలేము అని తమది పేద పరిస్థితిని గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులు చెప్పగా 3000 ఇవ్వాలని కోరగా తన దగ్గర రెండు వేలు మాత్రమే ఉన్నాయి అని చెప్పారు. బిడ్డ పుట్టిన తర్వాత 2000 చెల్లించిన ఇంకో మరో వెయ్యి రూపాయలు చెల్లిస్తే బిడ్డను చూపిస్తామని కొండాపూర్ గ్రామానికి చెందిన ఆసుపత్రిలో పనిచేసే అసిస్టెంట్ ఏఎన్ఎంలు చెప్పడంతో తన సొంత గ్రామానికి వెళ్లి మరో వెయ్యి రూపాయలను ఇంటి వద్ద నుండి తీసుకువచ్చి ఆసుపత్రిలో సిబ్బందికి వినిపిస్తే బిడ్డను చూపెట్టిన అమానవీయ ఘటన జరిగింది. , నెల రోజుల క్రితం దొబ్బకుంట తాండకు చెందిన గిరిజన మహిళను ప్రసవం కోసం తీసుకు రాగా ఆసుపత్రిలో పని చేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగి 7వేలు డిమాండ్ చేయగా అంత ఇచ్చుకోలేమని బతిమిలాడిన 7వేలు చెల్లించాల్సిందేనని పట్టుబట్టడం తో కుటుంబ సభ్యులు 7వేలు చెల్లించామని వాపోయారు. పది హేను రోజుల క్రితం సైదాపూర్ గ్రామానికి చెందిన ఓ గర్భిణీ స్త్రీని కుటుంబ సభ్యులు డెలివరీ కోసం కొండాపూర్ పిహెచ్ సి కీ తీసుకురాగా ఇక్కడ పనిచేస్తున్న ఏఎన్ఎం ఇక్కడ స్టాఫ్ ఎవరూ లేరని ఇక్కడ సిబ్బంది లేరు సంగారెడ్డి ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లాలని సూచించడంతో వారు ప్రైవేట్ ఆసుపత్రికి డెలివరీకి వెళ్లారు. ఇప్పటివరకు ఆ ఏఎన్ఎం పై వైద్యాధికారులు చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. కొండాపూర్ దావకాన నిత్యం వరుస వివాదాలకు కారణమవుతున్న జిల్లా కలెక్టర్ జిల్లా వైద్యాధికారులు ఇప్పటివరకు స్పందించి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. కొండాపూర్ ఆసుపత్రిలో పనిచేసే ఏఎన్ఎం తో పాటు అవుట్ సోర్సింగ్ ఉద్యోగీ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పార్టీని వీడిన నేతలంతా తిరిగి వచ్చేయండి



* కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ ఫిబ్రవరి 15 (సాక్ష్యం):** బిఆర్ఎస్ పార్టీని వీడిన నేతలంతా తిరిగి సొంతగూటికి రావాలని సమిష్టిగా పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం దుర్గాపురం లోని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వార్డు కౌన్సిలర్ అలవాల అపర్ణ వెంకట్ కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలిచిన ఓడిన నిత్యం అందుబాటులో ఉండే నాయకుడి ని పోగొట్టుకున్నందుకు ప్రజలందరూ బాధపడుతున్నారని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు మళ్ళీ ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అంటూ ఆత్రుతతో ఎదురు చూడడంతో పాటు పార్టీని వీడిన నాయకులంతా తిరిగి సొంతగూటికి చేరుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా సర్వేల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఎలా మభ్యపెడుతుందో ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. పార్టీని వీడిన నాయకులంతా తిరిగి వచ్చేయాలని అందరం కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, మామిడి రామారావు కందుల చంద్రశేఖర్, కార్ల సుందర్ బాబు, ఇమ్రాన్ ఖాన్, సంగిశెట్టి గోపాల్, రామకృష్ణ దొంగరి శ్రీను, అభిదర్ నాయుడు, కృష్ణ, వెంకటనారాయణ, హుస్సేన్, ఎలుగురి హరి, తిరపయ్య, మణికంత, భూమా నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలు



**కోదాడ ఫిబ్రవరి 15 (సాక్ష్యం)** సంత్ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో నేటి యువత ముందుకు వెళ్లాలని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ లు పేర్కొన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ నియోజకవర్గ కన్వీనర్ బానోత్ బాబు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. గిరిజన జాతి అభివృద్ధి కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని ఆయన జీవిత చరిత్రను భావి తరాలకు తెలియచెప్పాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దృష్టికి తీసుకువెళ్లి సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల,కళాశాల విద్యార్థులు బంజారా పాటలకు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆట, పాటలతో సందడి చేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, పిసిసి ప్రచార కమిటీ స్టేట్ కోఆర్డినేటర్ కేఎల్ఎన్ ప్రసాద్, సుధీర్, డాక్టర్ దశరధ నాయక్, ఎమ్మార్వోలు హి మబిందు, సరిత, వాజీద్, ఎండిఓ రామచంద్రరావు, కమిటీ అధ్య క్షులు బానోతు బాబు నాయక్, ఉపాధ్యక్షులు భూక్య రవి నాయక్, మాలోత్ సైదా నాయక్, బర్మావత్ రాజు నాయక్, బానోతు నందాలల్ నాయక్,హాజీ నాయక్, హనుమా నాయక్, రాము నాయక్,భవ సింగ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితకు స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే



* కాంగ్రెస్ పాలన లో యూరియా బస్తాల కోసం రైతులు లైన్ లో నిలబడే పరిస్థితి వచ్చింది
* ప్రజలకు సంక్షేమ పథకాలు అందడం లేదు

**చిట్యాల ఫిబ్రవరి 15(సాక్ష్యం);** ఖమ్మంలో జాగృతి ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన బిసి రౌండ్ టేబుల్ సమావేశానికి వెళ్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మార్గ మధ్యలో చిట్యాలలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో యూరియా బస్తాల కోసం లైన్ లో నిలబడే పరిస్థితులు కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ వచ్చాయని, రాష్ట్రంలో ఎవరిని అడిగినా సంక్షేమ పథకాలు అందడం లేదని వాపోతున్నారని, పచ్చని పంట పొలాలకి నీళ్లు ఇవ్వకుండా ఎండబెట్టేలా చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి అందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్,మాజీ ఏఎంసీ చైర్మన్ ఆది మల్లయ్య,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి,రామన్నపేట మాజీ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, రామన్నపేట వలిగొండ ఏఎంసి వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్ కొలను సతీష్ గౌడ్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, మెండే సైదులు,మర్ల రాంరెడ్డి,కోనేటి ఎల్లయ్య, యాకారి నరేందర్, ఆగు అశోక్,మరి జలంధర్ రెడ్డి, చిత్రగంటి ప్రవీణ్, బోలుగూరి సైదులు, జిట్టా శేఖర్, ఆవుల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ లో విద్యార్థి ప్రతిభ



**హైదరాబాద్, సాక్ష్యంన్యూస్:** నల్లగొండ పట్టణానికి చెందిన ము రారి శెట్టి రుత్విక్ మని సాయి జేఈఈ మెయిన్స్ 2025 మొదటి సెషన్ ఫలితాలలో 99.97 పర్సంటేజ్ సాధించి ప్రతిభ కనబరి చాడు హైదరాబాదులోని నారాయణ కళాశాలలో అభ్యసించాడు ఇతని తల్లిదండ్రులు ఎం శ్రీనివాస్ రాధాకుమారి ప్రభుత్వ టీచర్స్ గా పనిచేయుచున్నారు త్వరలో జరిగే జేఈఈ అడ్వాన్స్ ఎగ్జామ్లో అత్యున్నతమైన ర్యాంకు సాధించాలని కళాశాల యాజమాన్యం తల్లిదండ్రులు అభినందించారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన గుండాల నరేష్



**చిట్యాల ఫిబ్రవరి 15(సాక్ష్యం);** నల్లగొండ పట్టణం లో నల్లగొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ శాసనమండలి బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న పులి సర్వోత్తమ రెడ్డి గెలుపు కోసం నలగొండ పట్టణంలో స్టేయిన్ హోటల్లో ఏర్పాటు చేసిన టీచర్ల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన చిట్యాల మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు గుండాల నరేష్ అనంతరం చిట్యాల పట్టణ బీజేపీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా నరేష్ ను శాలువాతో సత్కరించి అభినందించారు.

## ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

**విద్యార్థుల మానసిక అభివృద్ధికి కృషి చేయాలి:మున్సిపల్ కమీషనర్ వీరేందర్**

**చిట్యాల ఫిబ్రవరి 16(సాక్ష్యం);** విద్యాసంస్థల్లో విద్యార్థులకు విద్యతోపాటు, విద్యేతర అంశాలను కూడా నేర్పించాలని నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపల్ కమిషనర్ పి వీరేందర్ అభిప్రాయపడ్డారు. పట్టణంలోని ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో శనివారం జరిగిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మానసిక వికాసానికి ఉపయోగపడే అంశాలు కూడా పాఠశాలల్లో బోధించాలని సూచించారు. జీవితంలో విద్య ఎంత అవసరమో మానసిక ఉల్లాసానికి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు కూడా అంతే అవసరమని అన్నారు. ఫుడ్ ఫెస్టివల్ లో పాల్గొన్న వారు ఎంతో రుచికరమైనటువంటి వంటలను తయారు చేసుకుని తీసుకురావడం అభినందనీయమని వీరేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పెద్ది నరేందర్, ఉపాధ్యాయులు నమ్ముల ఆనంద్ కుమార్, పెద్ది పద్మ, షేక్ షమీమున్నీసా బేగం, ఎం ధనలక్ష్మి, ఎస్ జ్యోతి, పి స్వాతి, పి రమాదేవి, ఎస్ మాధవి, జుబేదా, కే మౌనిక, సిహెచ్ ప్రసన్న, ఎస్ స్వప్న, జె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వం




పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వీ

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్):** దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన యూజీసీ నూతన ముసాయిదా-2025 దేశ సమైక్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధమని, ఇది భారత రాజ్యాంగం వివిధ రాష్ట్రాలకు కల్పించిన హక్కులను కాలరాయటమేనని పిడీఎస్ యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వీ అన్నారు. శనివారం కాకతీయ విశ్వవిద్యాలయం మొదటి గేటు ముందు పిడీఎస్ యూ ఆధ్వర్యంలో ఇటీవల యూజీసీ తీసుకువచ్చిన నూతన ముసాయిదా-2025 పత్రాలు దగ్ధం చేసి నిరసన తెలియజేశారు.ఈసందర్భంగా కాంపాటి పృథ్వీ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం విశ్వవిద్యాలయాల మనుగడను నిర్వీర్యం చేసి, వాటి స్వయం ప్రతిపత్తిని ప్రశ్నార్థకంగా మార్చే కుట్రపూరిత విధానాలు అనుసరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న విశ్వవిద్యాలయాల్లో నాణ్యత ప్రమాణాలకు, పరిశోధనల అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నరన్నారు. వివిధ రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల్లో వైస్ ఛాన్సలర్ ల నియామకాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండే కనీస హక్కులను హరిస్తూ గవర్నర్ లకు విద్యారంగం పట్ల ఏ మాత్రం అనుభవం లేని వివిధ రంగాల్లోని బడా కార్పొరేట్ వ్యాపారవేత్తలను నియమించుకునే వెసులుబాటును యూజీసీ నూతన ముసాయిదాలో పొందుపరిచారని తీవ్రంగా ఆక్షేపించారు. మోడీ ప్రభుత్వం దేశంలోని విద్య రంగాన్ని పూర్తిగా కాషాయీకరించి ఆదాని అంబానీ లాంటి బడా కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పి , విద్యను దళిత , గిరిజన , అణగారిన పేద వర్గాలకు అందకుండా పూర్తిగా వ్యాపారమయం చేసేందుకే ఇలాంటి సంస్కరణలకు ఒడిగడుతున్నదని దుయ్యబట్టారు. పీహెచ్.డిలో అడ్మిషన్ పొందిన ఎస్సీ , ఎస్టీ , బీసీ , ముస్లిం ,మైనారిటీ రీసెర్చ్ స్కాలర్స్ అందరికీ జాతీయస్థాయి ఫెలోషిప్ ఇవ్వాలన్నారు. ఎస్సీ , ఎస్టీ,పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ (పిడిఎఫ్) నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ , నాన్ టీచింగ్ పోస్టులను శాశ్వత ప్రతిపాదికన భర్తీ చేయాలని,యూజీసీ నూతన ముసాయిదాను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.లేదంటే పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, రాష్ట్ర నాయకులు కావ్య, పి.అనూష, కె.యు కన్వీనర్ బాలు, నాయకులు గణేష్, వంశీ, వినయ్, యాదగిరి, హరికృష్ణ,సాయి, శ్రీజ, సాధన, రాజశేఖర్, పృథ్వీరాజ్, చారి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# శివంపేటలో ఘనంగా శివపార్వతుల కల్యాణోత్సవం



* జ్యోతిర్లింగాల మహా పడిపూజ.!!
* శివ గురు స్వామి వీరప్ప ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు!!!

**సాక్ష్యం న్యూస్..** శివంపేట మండల కేంద్రంలోని పురాతన శివాలయం( హరి హర మల్లికార్జున స్వామి దేవాలయం) లో శివపార్వతుల కల్యాణోత్సవం బుధవారం వైభవోపేత్తంగా జరిగింది. శివదీక్ష స్వీకరించిన శివగురు స్వామీ కొడకంచి స్వాతి గణేష్ గౌడ్ దంపతులు, శివ భక్తుడు వజ్జ వినోద రాజు దంపతుల ఆధ్వర్యంలో మహాదేవుడికి న్యాసపూర్వక రుద్రాభిషేకం, పంచామృతా భిషేకం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం దేదీప్యమా నంగా జరిగింది. ఆ తర్వాతద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ శివ గురుస్వామి వీరప్ప అలాగే రామాలయ పూజారి సాయిచంద్ ల పర్యవేక్షణలో ఈపూజాది క్రతువులు జరిగాయి. ఈ పూజాధి కత్రువులకు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, శివంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, ప్రముఖ హైకోర్టు న్యాయవాది, గురు పీఠం వ్యవస్థాపక చైర్మన్ జిన్నారం పెద్దగొని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, జంగం వెంకటేష్, గ్రామస్తులు శ్యాంసుందర్ గుప్తా, భాస్కర్ గుప్తా, వరగంటి సంతోశ్ కుమార్ రాధిక దంపతులు దేవాలయంలో పార్వతి పరమేశ్వరులను, అదేవిధంగా ప్రధాన ఆలయంలో మూలమూర్తి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత భక్తులకు, శివమాల ధరించిన స్వాములకు తీర్థ ప్రసాదాలు అందజేసి, కల్యాణనికి తరలివచ్చిన స్వాములకు, భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సన్నిధానం శివగురుస్వామి కొడకంచి గణేష్ గౌడ్, మినాజీపేట కుమార్, బీ. యాదగిరి, దేవందర్ గౌడ్, ఇసుగారి మల్లేష్, కూతడి వెంకటేష్, ఇసుగారి నర్సింలు, కాశి, ఆకుల గణేష్, దొడ్లే నాగార్జున, మహేందర్ స్వామి, నందిశ్వర్ గౌడ్, బీ. నాగరాజు గౌడ్, అనీల్ యాదవ్ మహిళా భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ స్ఫూర్తితో యువత ముందుకు వెళ్లాలి



* గిరిజన జాతిరత్నం సంత్ సేవాలాల్ మహారాజ్
* కోదాడలో ఘనంగా సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలు

**కోదాడ ఫిబ్రవరి 15 (సాక్ష్యం)** సంత్ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో నేటి యువత ముందుకు వెళ్లాలని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ లు పేర్కొన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ నియోజకవర్గ కన్వీనర్ బానోత్ బాబు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. గిరిజన జాతి అభివృద్ధి కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని ఆయన జీవిత చరిత్రను భావి తరాలకు తెలియచెప్పాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దృష్టికి తీసుకువెళ్లి సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల,కళాశాల విద్యార్థులు బంజారా పాటలకు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆట, పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, సుధీర్, డాక్టర్ దశరథ నాయక్, ఎమ్మార్వోలు హిమబిందు, సరిత, వాజీద్, ఎండిఓ రామచంద్రరావు, కమిటీ అధ్యక్షులు బానోతు బాబు నాయక్, ఉపాధ్యక్షులు భూక్య రవి నాయక్, మాలోత్ సైదా నాయక్, బర్మావత్ రాజు నాయక్, బానోతు నందాలల్ నాయక్, హాజీ నాయక్, హనుమాన్ నాయక్, రాము నాయక్,భవ సింగ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# 9 కిలోల ఎండు గంజాయి పట్టివేత

దుగ్గొండి సీఐ సాయిరమణ




**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ):** వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఎఫ్ సీఐ గోడౌన్ ల సమీపంలో ముగ్గురు వ్యక్తుల వద్ద నుండి సుమారు 9 కిలోల గంజాయిని వరంగల్ జిల్లా దుగ్గొండి సీఐ ఎం.సాయి రమణ తెలిపారు. సీఐ కథనం ప్రకారం..ఖానాపురం ఎస్ ఐ సిహెచ్ రఘుపతి అద్వర్యంలో పట్టుకున్నారు. ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం ఖానాపురం శివారులో ఎఫ్ సీఐ గోడౌన్ ల సమీపంలో శుక్రవారం సాయంత్రం సమయంలో ఎస్ ఐ సిహెచ్ తిరుపతి అద్వర్యంలో సిబ్బంది కె.వీరస్వామి జె. సంతోష్ బి. చందర్ లు కలిసి వాహనాలను తనీఖీ చేపట్టారు. ఆసమయంలో ఓ వాహనంలో ముగ్గరు వ్యక్తులు బ్యాగులు దరించి ఎఫ్ సీఐ గోడౌన్ వైపు వెళ్ళారు. అనుమానం వచ్చి వారిని విచారించగా హైదరాబాద్ లోని హాసన్ నగర్, అత్తాపూర్, హాసన్ నగర్ కు చెందిన అస్వద్, హైదరాబాద్ లోని బొల్లారం జిన్నారం పోచమ్మ బస్తీ కిచెందిన మోహిత్ కుమార్ ,పోచమ్మ బస్తికి చెందిన అమిత్ కుమార్ అను వీరి వద్ద 9 కిలోల ఎండు గంజాయి లభ్యమైందని తెలిపారు.వీరు ముగ్గురు జల్సాలకు, తాగుడుకు బానిస అయ్యి ఒరిస్సా లోని బరంపూర్ నుండి బొల్లారం లో ఉంటూ కూలీ పనులు చేసుకుంటున్న వారి ద్వారా గంజాయి త్రాగడం అలవాటు అయ్యిందన్నారు. బరంపూర్ లో తక్కువ రేటుకు గంజాయి దొరుకుతుండటం తో, అక్కడ తక్కువ రేటు కి కొని హైదరాబాద్ ప్రాంతాలలో ఎక్కువ రేటు కి అమ్మి మన జల్సాలకు వాడుకోవచ్చు ,గంజాయి సేవించవచ్చునని పథకం వేసుకున్నారు.10.02.2025ఈనెల 10న ఆ ముగ్గురు సికింద్రబాద్ లో ట్రెయిన్ ఎక్కి బరంపూర్, ఒరిస్సా రాష్ట్రం వెళ్లి అక్కడ రెండు రోజులు ఉండి 9 కిలోలు రూ 6 ,000 లకు కేజీ చొప్పున కొనుగోలు చేసి తిరుగు ప్రయాణమయ్యారు. రైల్వే స్టేషన్ లలో పోలిసు తనిఖీ లు ఎక్కువగా ఉన్నాయని నిందితులు మహబూబాబాద్ రైల్వే స్టేషను లో దిగి ప్రైవేటు వాహనం లో వెళ్తుండగా ఖానాపూర్ శివారు లోపోలిసు వారు వాహనాలు తనికి చేస్తుండగా వారిని పట్టుకోవడం జరిగిందన్నారు. పంచుల సమక్షంలో అట్టి గంజాయి 5 ప్యాకెట్ లలోని దానిని తూకం వేయగా 8.810 కేజీ లు ఉందని, దాని విలువ రూ.2,20,250 ఉందన్నారు. నిందితుల నుండి గంజాయి తో పాటు రెండు సెల్ ఫోన్లు సీజ్ చేసినట్లు సీఐ వివరించారు.

## చెన్నారావుపేటలో నాలుగు కేజీల గంజాయి

మహబూబాద్ నుండి వరంగల్ కు అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను శుక్రవారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. మహబూబాద్ జిల్లాకు చెందిన బండి శ్రవణ్ కుమార్ , రాకేష్ అనే ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై రెండు బ్యాగులలో నాలుగు కేజీల గంజాయిని మహబూబాబాద్ నుండి వరంగల్ కు తరలిస్తుండగా చెన్నారావుపేట మండలం లింగగిరి క్రాస్ రోడ్ వద్ద పోలీసులుకు పట్టుబడినట్లు తెలిసింది.పోలీసులు పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

# సద్గురువు సేవాలాల్ మహారాజ్ కలలు కన్న గోరుర్ గోర్ వట్ ఒక బహుజన రాజ్యం




- అభి నాయక్ తేజావత్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 సాక్ష్యం న్యూస్** మహబూబాద్ జిల్లామరిపెడ మండల బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు జినక కృష్ణ మూర్తి ఆధ్వర్యం లో బహుజన నాయకుడు మహావీర్, సామాజిక తత్వవేత్త, ఆదివాసి గిరిజన లంబాడీల ఐదవ గురువు సద్గురువు సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం జరిగింది.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా బహుజన సమాజ్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి తేజావత్ అభి నాయక్ పాల్గొన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గోల్కొండ కోట మీద జెండా వేగుర వేయాలి,అలాగే ఎర్ర కోట మీద జెండా వేగుర వేయాలి ఇలా గోరూర్ గోర్ వట్ ను స్థాపించాలి అని తన ఏడవ తరానికి పిలుపు ఇచిన సద్గురువు సేవాలాల్ మహారాజ్ దీని కోసం ఒక విధాన పరము అయిన ఉద్యమం చేయాలి అని జాన్ లోచాన్ లో మాన్ లో అని పిలుపునిచ్చారు. జాన్ లో అనగా తెలుసుకోవడం ఇది కేవలం విద్య ద్వారా మాత్రమే సాధ్యం అనగా ఎడ్యుకేట్ అవ్వమని చెప్పిన అంబేద్కర్ మాటల ప్రతి రూపం అలాగే చాన్ లో అనగా ఏది మంచి ఏది చెడు ఏది సమాజానికి అవసరం ఔతుంది అని ఆలోచన చేసి మన లో మనము సంఘర్షణకు గురి అయ్యి జాతి హితం కోసం పని చేయడం అని అర్థం ఇది అంబేద్కర్ ఆజిటేట్ కు కు పోలీనది అలాగే మాన్ లో అనగా స్వీకరించడం ఇది అంబేద్కర్ చెప్పిన ఆర్గనైజ్ కు దగ్గర గా వ్యవస్థీకరించబడడం అని అర్థం చేసుకోవాలి అని అంబేద్కర్ అలాగే సద్గురువు సేవాలాల్ మహారాజ్ ఇద్దరు కలలు కన్నది బహుజన రాజ్యం కొరకు మాత్రమే అని మనం అర్థం చేసుకోవాలి మహబూబాద్ జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జి తేజావత్ అభి నాయక్ తెలియజేశారు.సద్గురువు సేవాలాల్ మహారాజ్ మిగతా మధ్య యుగ సాధువులు సంతువుల లాగ కుల వ్యవస్థను నిరసించడం జరిగింది అని తెలియ చేసారు, కబీర్ దాస్, చొక్కా మేళా, వీర బ్రహ్మేంద్ర స్వామి, లింగ బసవేశ్వర స్వామి లాగ సామాజిక చైతన్యం చేయడం జరిగింది అని తెలియ చేసారు.అలాగే మూఢ నమ్మకాలను నిరసించాలని జాతి ప్రజలకు తెలియ చేయడం జరిగింది. అలాగే ఈ రోజు ప్రజాస్వామ్యం పుణ్యాన సేవాలాల్ మహారాజ్ చేసిన గొప్ప సాంఘిక విప్లవం ద్వారా సంచార జీవనాన్ని గడిపిన గోర్ బంజారా లు తండా లు గా స్థిర నివాసం ఏర్పాటు చేయించడం జరిగింది.ఆ తండా లే ఈ రోజు మా తండా లో మా రాజ్యం పేరు మీద తండా మంచాయతీ ల రూపం లో తండా లలో రాజ్యాధికారం లంబాడీల కు వచ్చింది అని తెలియచేశారు, తండా లు తండా పంచాయతీ లు కణాంత వరకు అక్కడి దొరల కబంధ హస్తాల్లో బంది అయ్యాయి అని తెలియ చేసారు ఈ రోజు తండా లలో నాయకులు చెంచా లు గా మారకుండా ఉండడానికి ఒక అవకాశం ఏర్పడింది అని తెలియ చేసారు, సర్పంచ్ లు గా ఉండే నాయకులు ఎవరికి బానిసత్వం చేయకండి అని ఏవీ పార్టీ కనుసన్నలలో జరిగే ఎన్నికలు కావు అని తెలియ చేసారు.ఇప్పటికీ అయిన సద్గురువు సేవాలాల్ మహారాజ్ చెప్పిన గోరుర్ గోర్ వట్ కోసం పని చేయాలి అని అభి నాయక్ పిలుపు నిస్తూ అది బహుజన్ సమాజ్ పార్టీ ద్వారా మాత్రమే సాధ్యం అని బ్రాహ్మణుల, బనియాల, ఠాగూర్ ల అలాగే ఆదిపత్య వర్గాల కనుసన్నలలో నడిచే పార్టీ ద్వారా సాధ్యం కాదు అని తెలియ చేసారు.ఈ కార్య క్రమం లో జిల్లా జనరల్ సెక్రటరీ ఎడ్ల శ్రీను విశిష్ట అతిథి గా పాల్గొని సేవాలాల్ మహారాజ్ కలలు కన్న బహుజన రాజ్య స్థాపనలో ఆదివాసి గిరిజన లంబాడీల ప్రముఖ పాత్ర పోషించాలి అని పిలుపు ఇచ్చారు.అలాగే గౌరవ అతిథి గా డోర్నకల్ నియోజక వర్గ మహిళా కన్వీనర్ జినక సువార్త పాల్గొని బహుజన రాజ్యం లో మహిళలు స్వేచ గా ఉండే అవకాశం ఉంది అని బహెన్ కుమారి మాయావతి సమాజ హితం కోసం మహిళలు ముందుకు వచి తమ వంతు కృషి చేయాలి అని పిలుపు ఇవ్వడం జరిగింది.ఈ కార్య క్రమ లో మండల సెక్రెటరీ గూగులోత్ మోహన్ , వెంకట్ తండా పంచాయతీ సలహాదారులు గుగులోత్ లింగ నాయక్ , మల్సూర్ , వీరన్న , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# శుభకార్యాలన్ని పర్యావరణ పరిరక్షణ వేదికలు కావాలి




ప్రపంచ పర్యావరణ సంస్థ పిలుపు

హైదరాబాద్ నగరంలో జరిగిన వివిధ వివాహ వేడుకలకు ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర నేతృత్వంలో సంస్థ బృందం పాల్గొని గత పది సంవత్సరాలుగా ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు వివాహ వేడుకలలో రిటైర్మెంట్ ఫంక్షన్ వేడుకలలో సంవత్సరికం పెద్దకర్మలప్పుడు వారికి గుర్తుగా చరిత్రలో గుర్తుండిపోయే విధంగా ప్రకృతిలో వారు మనందరికీ సజీవ సాక్షంగా మనతోనే మనలోనే కలిసి జీవిస్తున్నట్లుగా భావిస్తూ భావితరాలకు వారు స్ఫూర్తి ప్రదాతలుగా చాటి చెబుతూ మొక్కలు బహుకరిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించవలసింది గా సమస్త మానవాళికి పిలుపునివ్వడం జరుగుతుంది.ఇప్పటివరకు ఏ కార్యక్రమం జరిగినా ప్రతి కార్యక్రమంలో ఎవరు ఏమనుకున్నా అధైర్య పడకుండగా కృంగిపోకుండగా ప్రపంచ పర్యావరణ సంస్థ సమస్త మానవాళి కోసం రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్య భూతం మీద యుద్ధం ప్రకటిస్తూ మొక్కలు నాటుదాం కాలుష్యాన్ని తగ్గిద్దాం. మొక్కలు కానుకలుగా యుద్ధం చరిత్రలో మొక్క రూపంలో జీవించే స్థానాన్ని కల్పితం అన్న నినాదాన్ని సంరక్షిస్తూ పని చేస్తుంది.ఈ కార్యక్రమానికి పూర్తిగా ఇన్చార్జిగా వ్యవహరిస్తూ ప్రపంచ పర్యావరణ సమస్య కార్యవర్గ సభ్యులు టాక్స్ స్పెల్లింగ్ ఇండియా కంపెనీ సీఈఓ శ్రీనివాస్ చెల్లూరి గారు కార్యక్రమానికి కావాల్సిన జూటు బ్యాగులు మొక్కలను ఎప్పటికప్పుడు అందిస్తూ పర్యావరణ పరిరక్షణ మహా ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాల కోసం ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న ఈ మహోన్నతమైన కార్యక్రమాన్ని మనమందరం ముందుకు తీసుకువెళ్దాం వేడుకలు అన్ని పర్యావరణ పరిరక్షణ కోసం పర్యావరణాన్ని పరిరక్షించే వేడుకలుగా జరుపుకుందాం అని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారని ప్రజా గాయని కామ్రేడ్ విమలక్క గారు ప్రపంచ పర్యావరణ స్కూల్స్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ ఏ జోష్న రావు , VNGOవ్యవస్థాపక అధ్యక్షురాలు సాగారవేగం, నూతన వధూవరులకు ఈ సందర్భంగా పర్యావరణం గురించి తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వి ఫై న్యూస్ ఛానల్ చైర్మన్ వెంకట్ కడకంచి మేనకోడలు గారి వివాహ వేడుకలలో ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో వధూవరులకు మొక్కను బహుకరించి వారికి పర్యావరణ పరిరక్షణ జూటు బ్యాగును బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా నూతన వధూవరులు ఆనందంతో పర్యావరణ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రపంచ పర్యావరణ సంస్థ బృందం విశ్వ గురువు భారతీయ పురాతన యుద్ధ కళల గురువు గ్రాండ్ మాస్టర్ గల్లా ప్రకాష్ గారు సీనియర్ జర్నలిస్ట్ బివి స్సార్ . (బి శ్రీనివాస్ గౌడ్ ) పర్యావరణ ఉద్యమకాడు డబ్ల్యు కార్యవర్గ సభ్యులు దయానందరావు.కళ రాజ్ మీడియా ఎంటర్టైన్మెంట్ ఎండి శ్రీనివాస్ గంగాధరని శంకర్, ఉపేందర్ యాదవ్ ప్రపంచ పర్యావరణ సంస్థ వాలంటీర్లు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# ప్రసన్నాంజనేయ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**సాక్ష్యం న్యూస్ (పాపన్నపేట,ఫిబ్రవరి 15)** పాపన్నపేట గ్రామంలో జరుగుతున్న ప్రసన్నాంజనేయ స్వామి ఉత్సవాల్లో శనివారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు.మాఘ తదియ పురస్కరించుకొని రెండవ రోజు ఆలయంలో విశేష పూజలు జరిగాయి.అర్చకులు దిగంబర శర్మ,విశ్వనాథం శర్మ ప్రత్యేక పూజలు చేశారు.ధన్యాధివాసం,హోమం,ఫల,పుష్ప శయ్యాధివాసం,బ్రాహ్మణ రుత్వికులు నిర్వహించారు.మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.నిర్వాహకులు కూరగాయల మార్కెట్ భవనంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

# సహకార సంఘాల పదవీకాలం 6 నెలలు పొడిగింపు హర్షనీయం



**కోదాడ ఫిబ్రవరి 15 (సాక్ష్యం)** తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల పాలకవర్గాల పదవీకాలాన్ని పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం జీవో 74 ను జారీ చేసింది. పిఎసిఎస్ సంఘాల పదవీకాలం శుక్రవారంతో ముగిసింది. దాంతో రాష్ట్ర ప్రభుత్వం పిఎసిఎస్ పాలకవర్గాన్ని ఆరు నెలలు పొడిగించినందుకు కోదాడ నియోజకవర్గం లో ఉన్న పిఎసిఎస్ చైర్మన్లు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు చైర్మన్లు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆరు నెలలు పొడిగించడం అభినందనీయమని అన్నారు. నల్గొండ డిసిసిబి సహకారాలతో సహకార సంఘాలను అభివృద్ధి పదంలో నడిపిస్తామని కోదాడ నియోజకవర్గం పిఎసిఎస్ చైర్మన్లు తెలిపారు. సంఘం సభ్యుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కొండ సైదయ్య,కాపుగల్లు చైర్మన్ నంబూరి సూర్యం, ఎర్రవరం చైర్మన్ నల్లజాల శ్రీనివాసరావు, అనంతగిరి చైర్మన్ డేగ బాబు, కోదాడ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, చిమిర్యాల చైర్మన్ కొత్త రఘుపతి, చిలుకూరు చైర్మన్ జనార్ధన్, నడిగూడెం చైర్మన్ కొల్లు రామారావు, బేతవోలు చైర్మన్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేరడ పెద్దగట్టు లింగమంతుల జాతరకు ఏర్పాట్లు పూర్తి

**చిట్యాల ఫిబ్రవరి 15(జనం సాక్షి);** చిట్యాల మండలం నేరడ గ్రామంలో లింగమంతుల పెద్దగట్టు జాతర నేటి నుండి ఈ నెల 18 వరకు అత్యంత వైభవంగా లింగమంతుల జాతర నిర్వహించడం జరుగుతుంది. ఈనెల 16న జాతర ప్రారంభం సందర్భంగా సాయంత్రం గుట్టపైకి ఫలహారం తీసుకెళ్లడం జరుగుతుంది.17న స్వామి వారి కళ్యాణం బోనాలు నిర్వహించడం జరుగుతుంది కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. 18న గంగాదేవి అమ్మవారు బోనాల ఉత్సవ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహిస్తారు భక్తులు మాణిక్యమ్మ,ఆకు మంచమ్మ, లింగమంతుల స్వామి, ఎల్లమంచమ్మ,చౌడమ్మ తల్లి, గంగమ్మ తల్లి,రేణుక ఎల్లమ్మ తల్లి, ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే లింగమంతుల స్వామి జాతరను వేదమంత్రోచ్ఛారణలతో భక్తులు భక్తిశ్రదలతో యాదవుల సంప్రదాయ ప్రకారము ఘనంగా నిర్వహించనున్నారు. ముఖ్యంగా ఈనెల 18న గంగాదేవి అమ్మవారి బోనాల ఉత్సవాల కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుంది భక్తులు తండోపతండాలుగా విచ్చేసి స్వామివారిని దర్శించుకోవడం జరుగుతుంది. జాతర సందర్భంగా భక్తుల కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశారు.



# అహో.. బోహో!

ఈతరం అతివలను ఆకర్షించేలా కొత్తకొత్త డిజైనర్ నగలు వస్తూనే ఉన్నాయి. ఆధునిక హంగులతో ఎన్ని ఆభరణాలు రూపుదిద్దుకుంటున్నా ప్రాచీన నగల ప్రాధాన్యతే వేరు! సంప్రదాయాన్ని మేళవించుకున్న నయా నగలకు అంతకంతకూ డిమాండ్ పెరుగుతూనే ఉంది. అలాంటి ట్రెడిషనల్ నగల్లో ఒకటి బోహో జువెలరీ. బోహీమియన్ జీవనశైలి నుంచి ఉద్భవించిన బోహో ఆభరణాల విశేషాలేంటో తెలుసుకుందాం..19వ శతాబ్దిలో పారిస్ వీధుల్లో పుట్టిన కల్చర్ బోహీమియన్. ప్రకృతి ప్రసాదించే సహజ వనరుల నుంచి రూపొందించిన ఆభణాలు ధరిస్తుండేవారు. కలప, పూసలు, పెంకులు, ఈకలు, రాళ్లు, ఇతర లోహాలతో తయారుచేసిన నగలు ఇష్టంగా వేసుకునేవారు. అవే బోహో జువెలరీగా ప్రాచుర్యం పొందాయి. ఇప్పుడు అవే.. సరికొత్త డిజైన్లలో మార్కెట్‌లో అందుబాటులోకి వచ్చాయి.లేయర్డ్ నెక్లెస్‌లు, స్టాకింగ్ బ్రేస్‌లెట్లు, పెద్ద సైజు చెవిపోగులు వీటిలో ప్రధానంగా ఆకట్టుకుంటున్నాయి. పగడాలు, గవ్వలు, ఎంబ్రాయిడరీ జోడించిన నగలు మరింత ఆకర్షణీయంగా అలరిస్తున్నాయి. పువ్వులు, ఆకులు, సూర్యచంద్రులు, నక్షత్రాలు, ఖగోళ వింతలూ అన్నీ పొందికగా కుదురుకొని ఉన్న బోహో నగలను చూడగానే 'అహో!' అనాల్సిందే! వీటిలో భారీ కంఠాభరణాలు, పెండెంట్లు, ఉంగరాలూ ఉన్నాయి. సముద్రంలో దొరికే ఆల్చిప్పలు, గవ్వలతో రూపొందినవి బీచ్‌వేర్ నగలుగా ట్రెండ్ సెట్ చేస్తున్నాయి.


ఎకోఫ్రెండ్లీ నగలుగా మంచి పేరు మూటగట్టుకున్న బోహో జువెలరీని మీరూ ఓసారి ట్రై చేయండి.



# వరం.. శాపంలా!

మహిళా శ్రామిక శక్తిని పెంచేందుకు తీసుకొస్తున్న కొన్ని చట్టాలు.. ఆడవాళ్లకు అడ్డంకిగా మారుతున్నాయి. ప్రభుత్వాల సూచనలు, కోర్టుల తీర్పులను చిన్నతరహా సంస్థలు బుట్టదాఖలు చేస్తున్నాయి. ఫలితంగా, మహిళా ఉద్యోగులకు వరంలా ఉండాల్సిన చట్టాలు.. వారి ఉద్యోగాలకే ఎసరు పెడుతున్నాయి. ముఖ్యంగా.. 26 వారాల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలన్న తీర్పు.. మహిళా ఉద్యోగులకు శాపంగానే మారుతున్నది. బ్లూ కాలర్ జాబ్స్ ప్లాట్‌ఫామ్ 'టీమ్‌లీజ్' నిర్వహించిన పరిశోధన.. ఈ విషయాలను వెల్లడించింది.మనదేశంలో ప్రసూతి ప్రయోజన చట్టాన్ని 2017లో సవరించారు. సంస్థ యజమాని చెల్లించే ప్రసూతి సెలవులను.. 12 వారాల నుంచి 26 వారాలకు పెంచారు. అయితే, ఈ తీర్పు తర్వాత దేశంలో చిన్నసంస్థల నుంచి మహిళలకు ఇంటర్వ్యూ కాల్స్ వచ్చే అవకాశం 22 శాతం తగ్గిందని సదరు పరిశోధన తేల్చింది.ఈ సర్వేలో భాగంగా దేశంలోని 7,103 కంపెనీలలో.. 11,408 మంది పూర్తిస్థాయి ఉద్యోగుల డేటాతోపాటు 6,76,797 మంది సమర్పించిన ఉద్యోగ దరఖాస్తుల నుంచి వివరాలు సేకరించారు. ప్రసూతి ప్రయోజన (సవరణ) చట్టం – 2017 ఆమోదించడానికి 17 నెలల ముందు, చట్టం అమలైన 19 నెలల తర్వాత కాలానికి చెందిన డేటాను పరిశోధకులు విశ్లేషించారు. ఈ సందర్భంగా చిన్నతరహా సంస్థల నుంచి మహిళలు ఇంటర్వ్యూ కాల్స్ అందుకునే అవకాశం.. 22 శాతం తగ్గిందని తేల్చారు. అయితే, ఈ విషయంలో చిన్నతరహా సంస్థల వాదనలు వేరుగా ఉన్నాయి.మహిళలకు అధిక మొత్తంలో ప్రసూతి ప్రయోజనాలు కల్పించడం.. తమకు ఆర్థికంగా ఇబ్బంది కలిగిస్తున్నదని ఆయా సంస్థలు వాపోతున్నాయి. అదే సమయంలో.. పదివేల కంటే ఎక్కువమంది ఉద్యోగులున్న పెద్దపెద్ద కంపెనీల్లో మాత్రం ఎలాంటి ప్రతికూల ప్రభావాలు కనిపించలేదట. ఈ సంస్థలు ఎక్కువ మానవ వనరులను ఉండట కలిగి ఉండటం వల్ల.. ప్రసూతి సెలవులను అందించడానికి ఎలాంటి ఇబ్బందిపడటం లేదని తేలింది. ఏదేమైనా.. మహిళలను ఇలా ఉద్యోగాలకు దూరం చేయడం.. వారిపై వివక్ష చూపడమేనని పరిశోధకులు అంటున్నారు.

# రిఫ్రాక్షన్ మాయ..



గాజు సీసాల వెనక ఉండే వస్తువులు వంగినట్టుగా, తలకిందులుగా కనిపించడం గమనించే ఉంటారు. అలా కనిపించడాన్ని 'రిఫ్రాక్షన్' అంటారు. కొంచెం క్రియేటివిటీని ఉపయోగించి ఆ వస్తువులను కెమెరాలతో బంధించడమే.. 'రిఫ్రాక్షన్ ఫొటోగ్రఫీ'. ఇందులో మన సబ్జెక్టు తిప్పినట్టు, పెద్దవిగా కనిపిస్తాయి. ఫొటోలను సరికొత్తగా చూపిస్తాయి. మరి.. రిఫ్రాక్షన్ ఫొటోగ్రఫీతో ఎలా మాయ చేయవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం.

మనం నిత్యం ఉపయోగించే గాజు గ్లాసులు, అద్దాలు, ఐస్ క్యూబ్స్, నీటి బిందువులతో రిఫ్రాక్షన్ ఫొటోగ్రఫీని ట్రై చేయొచ్చు. ఇంకేమైనా అడ్వాన్స్‌డ్‌గా ప్రయత్నించాలని అనుకుంటే.. అక్రిలిక్ బాల్స్, ప్రిజమ్స్ వాడొచ్చు. ఇవి ఆన్‌లైన్ మార్కెట్‌లో ఈజీగానే దొరుకుతాయి.

ఎలా తీయాలి?

1. మొదటగా రిఫ్రాక్షన్ కోసం ఏదైనా ఒక వస్తువును ఎంచుకోండి. అవి ఐస్ క్యూబ్స్, నీటి బిందువులు, అద్దాలు, సీసాలు, లెన్స్ బాల్స్ లాంటివి ఏవైనా కావచ్చు.
2. ఇప్పుడొస్తున్న చాలా స్మార్ట్‌ఫోన్లు మాక్రో మోడ్‌ను కలిగి ఉంటున్నాయి. ఈ మాక్రో మోడ్.. మీ సబ్జెక్టుని డిటైల్డ్‌గా ఫొటో తీయటానికి వీలు కల్పిస్తుంది. మొదటగా మీ ఫోన్ కెమెరాలో మాక్రో మోడ్‌ని ఆక్టివేట్ చేయండి. తర్వాత మీ రిఫ్రాక్షన్ ఆబ్జెక్ట్ గుండా.. మీ సబ్జెక్ట్ (వ్యక్తి లేదా వస్తువు)ను కంపోజ్ చేసుకోండి. ఒకవేళ మీ స్మార్ట్‌ఫోన్‌లో మాక్రో మోడ్ లేకపోయినా, మీ ఫొటోకి కావలసిన సపోర్ట్ ఇవ్వలేక పోయినా.. ఎక్స్‌టర్నల్ మాక్రో లెన్స్‌ని కూడా వాడొచ్చు. స్మార్ట్‌ఫోన్ల కోసం ప్రత్యేకంగా తయారవుతున్న మాక్రో లెన్స్‌లు.. ఆన్‌లైన్ మార్కెట్లలో దొరుకుతాయి.
3. మీ సబ్జెక్ట్‌ని ఏదైనా ఒక ఆసక్తికరమైన బ్యాక్‌గ్రౌండ్ (ఎత్తయిన భవనాలు/ సూర్యాస్తమయం/ రంగురంగుల వస్తువు) ముందు ఉంచండి. మీ రిఫ్రాక్షన్ సబ్జెక్ట్ నుంచి బ్యాక్‌గ్రౌండ్‌లో ఉన్న భవనాలు లేదా సూర్యాస్తమయాన్ని ఫొటో తీయండి. ఫొటోల్లో డిస్టోర్షన్ ఎఫెక్ట్ కనిపించేందుకు మీ కెమెరాను రిఫ్రాక్షన్ సబెక్టుకు దగ్గరగా ఉంచి ఫొటో తీయండి. మంచి ఎఫెక్ట్ కోసం వేరే వేరే యాంగిల్స్‌లో ట్రై చేయండి.
4. మీ రిఫ్రాక్షన్ ఆబ్జెక్ట్ మరింత షార్ప్‌గా రావడానికి ఎక్స్‌పోజర్‌ని అడ్జస్ట్ చేసుకోండి. బ్యాక్‌గ్రౌండ్‌ను బ్లర్ చేయడానికి వీలైతే పోర్ట్రెయిట్ మోడ్‌ను వాడండి. ఫ్రేమ్‌ని కరెక్ట్‌గా బ్యాలన్స్ చేయడానికి మీ ఫోన్ కెమెరాలోని గ్రిడ్ లైన్స్ వాడండి.
5. మీరు తీసిన ఫొటోలను స్నాప్‌సీడ్, యాడోబ్ లైట్ రూమ్ లాంటి యాప్స్‌తో పోస్ట్ ప్రాసెసింగ్ చేయండి. ఏవైనా కరెక్షన్లు ఉంటే చేసుకోండి. ఇంకా ఏమైనా ఆర్టిస్టిక్ ఫిల్టర్లు అప్లయి చేయడానికి వాస్కో లాంటి యాప్స్ వాడొచ్చు.

# గ్వాషా..బ్యూటీ తమాషా!



అందంగా కనిపించాలంటే చర్మ ఆరోగ్యంతోపాటు, ముఖాకృతీ ముఖ్యమే. అయితే వయసు పెరిగేకొద్దీ రకరకాల కారణాల వల్ల అది మార్పులకు లోనవుతుంటుంది. గీతలు, ముడతలు పడుతుంటాయి. వాటి నుంచి ఉపశమనం పొందడంతోపాటు, చక్కని ముఖాకృతి కోసం అంటూ ఇటీవల బ్యూటీ బజార్లో ఓ కొత్త సౌందర్య సాధనం హల్‌చల్ చేస్తున్నది. అదే 'గ్వాషా స్టోన్'. హృదయాకారంలో ఉండే ఉపరత్నాల జాతికి చెందిన రాయి ఇది. జేడ్, క్వార్ట్, అమెథిస్ట్ లాంటి రాళ్లు వీటిలో ఉంటాయి. ఈ తరహా రాళ్లకు కొన్ని రుగ్మతల నుంచి స్వస్థపరిచే గుణం ఉంటుందని నమ్ముతారు. చైనా సంప్రదాయ వైద్య విధానంలో ఈ రాయి భాగంగా ఉండేది. బిగుసుకుపోయిన కండరాలను రిలాక్స్ చేసేందుకు, నొప్పుల్ని తగ్గించేందుకు దీన్ని వాడేవారు. ఆ కాలం నుంచే ఇది సౌందర్య సాధనంగానూ ఉంది.హృదయాకారంలో ఉండే ఈ రాయిని ముఖం, మెడ ప్రాంతాలను మసాజ్ చేసేందుకు వాడుతున్నారు. ముక్కు, చెంపలు, దవడ, నుదురులాంటి చోట్ల ప్రత్యేక పద్ధతుల్లో దీనితో మర్దనా చేస్తారు. వివిధ కోణాల్లో ఉపయోగించేలా దీని ఆకృతి ఉంటుంది. ఇలా మర్దనా చేయడం వల్ల రక్త ప్రసరణ బాగా జరిగి చర్మం అందంగా, ఆరోగ్యంగా కనిపిస్తుంది. ముడతలు తగ్గి చర్మం కాంతిమంతంగా, బిగుతుగా తయారవుతుందట. కళ్లకింద వలయాలు, ఉబ్బినట్టు కనిపించడంలాంటి వాటి మీదా ప్రభావం చూపుతుంది. మొత్తంగా సరికొత్త యాంటీ ఏజెనింగ్ టూల్‌గా గ్వాషా మారిందన్న మాట. దీన్ని ఎలా వాడాలన్న దానిమీదా యూట్యూబ్‌లో వీడియోలు చాలానే ఉన్నాయి. వాటినే ఇప్పుడు అమ్మాయిలు తెగ వెతికేస్తున్నారట.

# నయా.. నియో!




ఆన్‌లైన్ షాపింగ్ ముచ్చట పరిచయమైంది మొదలు.. హాట్ డీల్స్‌పైనే అందరి చూపు. రోజూ ఏమేం డీల్స్ ఉన్నాయో చెక్ చేస్తుంటాం. నచ్చితే చాలు.. ఆర్డర్ పెట్టేస్తుంటాం. అలాంటి డీల్ ఒకటి పోకో స్మార్ట్‌ఫోన్‌పై ఉంది. స్మార్ట్‌ఫోన్ కొనాలని చూస్తున్నారా? అయితే, ఆ డీల్ మీ కోసమే!నియో మోడల్ 8జీబీ ర్యామ్+ 128జీబీ స్టోరేజ్ వేరియంట్‌ను మొదట్లో 19,999కి విడుదల చేశారు. కానీ, ఇప్పుడు 11,999కే అందుబాటులో ఉంది. అంటే నేరుగా 4,000 తగ్గింపు. ఎస్‌బిఐక్రెడిట్ కార్డ్ వినియోగదారులకు అదనంగా 1,000 తక్షణ తగ్గింపు ఉంది. ఇంకా కావాలంటే పాత ఫోన్‌ను మార్పిడి చేస్తే, అదనంగా 11,300 వరకు ఎక్స్‌చేంజ్ బోనస్ పొందవచ్చు. ఇక ఫోన్ ఫీచర్స్ విషయానికొస్తే.. డిస్‌ప్లే పరిమాణం 6.67-అంగుళాల ఫుల్ హెచ్‌డి+ అమ్‌లోయిడ్ 120హెచ్ జెడ్ రిఫ్రెష్ రేట్. హై-స్పీడ్ పనితీరుకోసం మీడియాటెక్ డైమెండ్‌సిటీ 6080 ప్రాసెసర్‌ని వాడారు. కెమెరా సామర్థ్యం.. 108ఎంపీ ప్రైమరీ కెమెరా, 16ఎంపీ ఫ్రంట్ కెమెరా. 5000ఎంఏహెచ్ బ్యాటరీ. 33డబ్ల్యు ఫాస్ట్ చార్జింగ్ సదుపాయం ఉంది. హారిజాన్ బ్లూ, ఆస్ట్రల్ బ్లాక్, మార్షియన్ ఆరెంజ్ రంగుల్లో దొరుకుతుంది.

## మ్యూజిక్ + లైట్ షో!

చిన్న హాలీడే వెకేషన్ దొరికితే చాలు.. టీన్స్ మాత్రమే కాదు.. ఫ్యామిలీస్ కూడా జాయ్‌ఫుల్ మూడ్‌లోకి వచ్చేస్తున్నారు. మ్యూజిక్ మస్తీ చేస్తుంటారు. అలాంటి మ్యూజిక్ లవర్స్ కోసం మర్చిపోలేని అనుభూతిని అందించేందుకు పేబుల్ వైబ్ స్పీకర్ రెడీగా ఉంది. ఇది మార్కెట్‌లో తనదైన ముద్ర వేస్తూ.. ట్రెండింగ్‌గా నిలుస్తున్నది. 18డబ్ల్యూ డీప్ బాస్ సౌండ్‌తో పాటలు వింటూ ప్రతి బీట్‌ను ఆస్వాదించేలా దీన్ని రూపొందించారు. దీంట్లో మరో ప్రత్యేకత ఏంటంటే.. ఆర్‌జిబీ ఎల్‌ఇడి లైట్ షో! మ్యూజిక్ ట్రాక్స్ ప్లే చేస్తూనే.. మీరు ఉన్న చోటును మినీ డిస్కోటెక్‌గా మార్చేస్తుంది. అంటే.. మీ జోష్‌ని మరింత కలర్‌ఫుల్‌గా మార్చేస్తుంది.
స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్, టాబ్లెట్‌తో సులభంగా కనెక్ట్ చేసుకోవచ్చు. బ్లూటూత్ మోడ్‌లోనే కాకుండా.. ఆక్స్ కేబుల్‌తో కూడా మ్యూజిక్ ట్రాక్స్ ప్లే చేయవచ్చు. వాయిస్ అసిస్టెంట్ సపోర్ట్ కూడా ఉంది. దీన్ని ఒకసారి చార్జ్ చేస్తే సుమారు 5 గంటల వరకు ప్లే టైమ్ అందిస్తుంది. ప్రస్తుతం పేబుల్‌వైబ్ భారీ డిస్కౌంట్‌తో కేవలం 2,299కే అందుబాటులో ఉంది. దీని అసలు ధర 9,999. అధికారిక సైట్ నుంచి కొనుగోలు చేస్తే కూపన్‌తో మరికొంత డిస్కౌంట్ పొందొచ్చు.

## బడ్జెట్‌లోనే.. భారీ ఫీచర్లు!

కచ్చితంగా స్మార్ట్‌ఫోనే వాడాలి.. కానీ, ధర మాత్రం బడ్జెట్‌లోనే ఉండాలి!! మధ్యతరగతి కుటుంబాల్లో ఎక్కువగా వినిపించే డైలాగ్ ఇది. అందుకే ఫోన్ తయారీ సంస్థలు కూడా ప్రీమియం ఫోన్లతోపాటు బడ్జెట్ ఫ్రెండ్లీ మొబైల్స్ కూడా అందిస్తున్నాయి. ఇన్ఫినిక్స్ సంస్థ కూడా ఇదే సెగ్మెంట్‌లో తనదైన ముద్ర వేస్తున్నది. అలాంటి ఒక ఆకర్షణీయమైన మోడల్‌ను తాజాగా దేశీయ మార్కెట్లోకి తీసుకొచ్చింది. కేవలం రూ.6,699కే భారీ స్క్రీన్, డ్యూయల్ స్పీకర్లు, పవర్‌ఫుల్ బ్యాటరీ వంటి ప్రీమియం ఫీచర్లను అందిస్తున్నది. ఫిబ్రవరి 4 మధ్యాహ్నం 12 గంటల నుంచి ఫ్లిప్‌కార్ట్‌లో కొనుగోలు చేయొచ్చు.ఈ ఫోన్ బడ్జెట్ సెగ్మెంట్‌లో బెస్ట్ చాయిస్‌గా నిలవనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఫీచర్ల విషయానికి వస్తే 6.7 అంగుళాల హెచ్‌డి+ డిస్‌ప్లే, 90హెచ్ రిఫ్రెష్ రేట్‌తో స్మూత్ విజువల్స్‌ను అందిస్తుంది. 5000ఎంఏహెచ్ బ్యాటరీతో ఫోన్‌ని రోజంతా వాడొచ్చు. 13ఎంపి బ్యాక్ కెమెరా.. 8ఎంపి సెల్ఫీ కెమెరా ఉన్నాయి. మీడియా టెక్ హీలిమో జీ50 ప్రాసెసర్‌ని వాడారు. 3జీబీ + 3జీబీ ఎక్స్‌టెండెడ్ ర్యామ్, 64జీబీ స్టోరేజ్ వినియోగదారులకు ల్యాగ్‌లెస్ అనుభూతిని అందిస్తాయి. డిటిఎస్ సపోర్ట్‌తో డ్యూయల్ స్పీకర్లు పనిచేస్తాయి. ఐపి54 రేటింగ్‌తో అన్ని రక్షణ కవచాల్నీ ఫోన్‌కి ఏర్పాటుచేశారు.

## డాల్బీ సౌండ్‌తో మ్యూజిక్ మస్తీ!

ఇప్పుడు అందరి ఇళ్లలోనూ స్మార్ట్ టీవీలే కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో టీవీల నుంచి మంచి మ్యూజిక్ ఔట్‌పుట్ కోసం సౌండ్ బార్‌లను వెతికేస్తున్నారు. అలాంటి వారికి కాస్త తక్కువ ధరకే డాల్బీ సౌండ్ బార్‌ను ఈ-గేట్ వరల్డ్ అందిస్తున్నది. మోడల్ డాల్బీ సౌండ్ బార్‌ని అతి తక్కువ ధరకి అందుబాటులో ఉంచింది. సౌండ్ బార్ ఇప్పుడు ఫిప్‌కార్ట్‌లో 68% తగ్గింపుతో కేవలం 4,990కే దొరుకుతున్నది.300డబ్ల్యూ పవర్‌ఫుల్ సౌండ్ డాల్బై ఆడియో టెక్నాలజీ, 2.1 చానెల్ సెటప్‌తో పనిచేస్తుంది. ఆక్స్, యుఎస్‌బి,హెచ్‌డిఎంఐ, ఏఆర్‌సిఆప్టికల్, బ్లూటూత్ కనెక్టివిటీ లాంటి ఆప్షన్లతో ఇతర స్మార్ట్ డివైజ్‌లకూ ఈ సౌండ్ బార్‌ని కనెక్ట్ చేయొచ్చు. ఇక్యూ మోడ్స్, పవర్‌ఫుల్ సబ్‌వూఫర్ ఉండటంతో థియేటర్ లెవల్ సౌండ్ అనుభూతిని అందిస్తుంది.

## సంక్షేమ హాస్టల్స్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతి రావు పూలె, గిరిజన సంక్షేమ హాస్టల్ ను మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శనివారం మధ్యాహ్నం భోజన సమయంలో సందర్శించి పరిశీలించారు. ముందుగా మహాత్మ జ్యోతి రావు పూలె






హాస్టల్ లోని డైనింగ్ హాల్ ను వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారాన్ని అడిగి తెలుసుకున్నారు.అక్కేడే వున్న 10వ తరగతి విద్యార్థి శశి మానేంద్ర ను సాయంత్రం అందించే స్నాక్స్ ఆహారం చదువు గూర్చి అడిగి తెలుసుకున్నారు.అనంతరం గిరిజన సంక్షేమ హాస్టల్ బాయ్స్ ను సందర్శించారు. డైనింగ్ హాల్ ను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మెనూ తెలుసుకున్నారు. టాయిలెట్లు, చేతులు కడిగే పంపు వద్ద వున్న అపరిశుభ్రమైనా వాతావరణం వెంటనే తొలగించాలాన్నారు. పదవ తరగతి విద్యార్థులు ప్రభాస్ పవన్ కళ్యాణ్ చరణ్ సాయిలతో మాట్లాడుతూ హాస్టల్ లో కల్పిస్తున్న సదుపాయాలపై వారికి అందుతున్న ఆహారం విద్య పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.వసతి గృహాలలోని పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా సానిటేషన్ నిర్వహించాలని సూచించారు. షెడ్యూలు ప్రకారం విద్యార్థిని, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు వారిగా ఉత్తమ ఫలితాలు సాధించుటకు సిబ్బంది కృషి చేయాలన్నారు. వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ వెంట సంబంధిత వసతి గృహాల ప్రిన్సిపల్ , హాస్టల్ వెల్ఫేర్ అధికారి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మిర్చికి కనీస మద్దతు ధర రూ:25000ఇవ్వాలి

### సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య

మహబూబాబాద్ జిల్లా
ప్రతినిధి ఫిబ్రవరి 15 సాక్ష్యం న్యూస్
ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకొని మిర్చి పంట వేసిన రైతులకు మార్కెట్ కి వెళితే నిరాశే మిగులుతూదని మిర్చికి కనీస మద్దతు ధర రూ :25000 లు ఇవ్వాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ అల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సమావేశం కందల రమేష్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యగా అత్యధిక హాజరైన అల్వాల వీరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ధర దారుణంగా పడిపోతుందని జెండాకి పాటకి 25000 ఉండే ఉండాల్సిన పరిస్థితి నుంచి 12



వేలకు తగ్గించే వ్యాపారులు గిట్టుబాటు ధరలు లేకుండా చేస్తున్నారని వీరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు జరుగుతున్న నిమ్మకు నీరు ఎత్తినట్లుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని, మిర్చి బోర్డు ఏర్పాటు చేసి మద్దతు ధర నిర్ణయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయడంతో పాటు మార్కెట్ ద్వారా మిర్చి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలన్నారు .ధరలుతగ్గించడం రైతుల నుండి సరుకు వ్యాపారులు దిగుమతి చేసుకున్న తర్వాత వ్యాపారస్తులు రైతులను మార్కెట్ లో ముప్పు తిప్పలు పెడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో మిర్చికి కనీస మద్దతు ధర 15 వేల రూపాయలు ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలోప్రకటించారు ఒకవైపు వ్యవసాయ ఖర్చులు పెరిగాయి మరోవైపు దిక్కుబడులు బాగా తగ్గాయని రైతులు అప్పుల పాలవుతున్న పరిస్థితి ఉందని ఆవేదన ఎకరానికి క్వింటాలు దిగుబడి రావాల్సి ఉండగా కేవలం ఎకరాకు 12 క్వింటాలు తగ్గిందన్నారు .రైతులకు ఎకరాకు పెట్టుబడి 1.5 లక్షల నుంచి రెండు లక్షల వరకు పెట్టారని ,ప్రస్తుతం ఉన్న మార్కెట్ ప్రకారం పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉందని దీంతో రైతులు ఆందోళన చేస్తున్నారని వివరించారు. రాష్ట్ర మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకొని కింటాకు 25000 ధర ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ మార్కెట్లో ప్రభుత్వ నియంత్రణ పెరగాలి అంతర్జాతీయ మార్కెట్ మిరప మంచి ధర ఉన్నప్పుడు వ్యాపారులకు పోటీగా మార్కెట్ ద్వారా 25000 కింటాకు కొనుగోలు చేసినటువంటి ఎలాంటి నష్టం రాదని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గుణగంటి మోహన్ ,మండల కమిటీ సభ్యులు బాణాల రాజన్న ,కందాల రమేష్,బోడపట్ల రాజశేఖర్, కొండ ఉప్పలయ్య ,దంతు మమత తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక సహకార సంఘులా పదవీకాలం పొడగింపు హర్షణీయం ఏనుగు రఘుమా రెడ్డి

చిట్యాల ఫిబ్రవరి 15(సాక్ష్యం):



తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల పాలకవర్గం పదవీకాలం శుక్రవారం తో ముగుయనుండడంతో రాష్ట్ర ప్రభుత్వం సహకార సహకార సంఘాల పదవీకాలం ఆరు నెలల పొడిగించి జీవో 74 జారీ చేసింది. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘాల పదవీకాలం ఆరు నెలలు పొడిగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సహకార సంఘం శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనసభ్యులు వేముల వీరేశంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.నల్లగొండ డిసిసిబి సహకారంతో సహకార సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ప్రభుత్వం సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో రైతులకు అందే విధంగా కృషి చేస్తానని సంఘం సభ్యుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

## 'ఆపద మిత్ర' మొదటి బ్యాచ్ వాలంటీర్లకు ముగిసిన శిక్షణ

నిజామాబాద్ కలక్టరేట్, సాక్ష్యం, ఫిబ్రవరి 15 :
అనుకోని రీతిలో విపత్తులు సంభవించిన సమయాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ అందిస్తుండగా, వంద మందితో కూడిన మొదటి బ్యాచ్ విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకుంది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఎంపిక చేసిన సుమారు 300 మంది కమ్యూనిటీ వాలంటీర్లకు మూడు విడతలుగా 'ఆపద మిత్ర' శిక్షణ అందిస్తున్నారు. మొదటి బ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని న్యాక్ భవనంలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి వాలంటీర్లను అభినందించారు. ప్రకృతిపరంగా, మానవ తప్పిదాల వల్ల విపత్తులు సంభవించిన సందర్భాల్లో స్థానికంగా ఉండే సామాజిక కార్యకర్తలు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఆపద మిత్ర పేరిట శిక్షణ అందించడం జరిగిందని అన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలలో విధులు నిర్వర్తించే ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్, బృందాలు ప్రతీ చోట అందుబాటులో ఉండే అవకాశాలు లేనందున కమ్యూనిటీ వాలంటీర్లకు శిక్షణ అందించడం జరుగుతోందన్నారు. విపత్తులు సంభవించిన సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆస్తి, ప్రాణ నష్టాన్ని ఎలా నివారించాలి తదితర అంశాలపై ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు అగ్నిమాపక తదితర శాఖల ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. శిక్షణ







పూర్తి చేసుకున్న వాలంటీర్లు నేర్చుకున్న అంశాలను గుర్తుంచుకుని, విపత్తులు వాటిల్లిన సమయాల్లో సుశిక్షితులైన సైనికుల తరహాలో సమర్ధవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు తమ అనుభవాలను, నేర్చుకున్న అంశాల గురించి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయి క్రికేట్ టోర్నమెంట్ ప్రారంభం

నవిపెట్, సాక్ష్యం, ఫిబ్రవరి 15 :
నాళేశ్వర్ గ్రామంలో గత ఆరు





సంవత్సరాల నుండి మహ శివరాత్రి సందర్భంగా గ్రామ స్థాయి క్రికేట్ మరియ వాలిబాల్ టోర్నమేంట్ ను నిర్వహించడం జరుగుతుంది,నాళేశ్వర్ గ్రామంలో ఆతి పూరతమైన శివాలయం,స్వయంబు గా వేలసిన శివాలయన్ని దర్శించుకోని యువకులు అంతా ఈ పోటీల్లో పాల్గోనడం జరుగుతుంది,పోటీల్లో బాగంగా నాళేశ్వర్ లో ఈ రోజు గ్రామస్థాయి క్రికేట్ టోర్నమేంట్ ను ప్రారంబించడం జరిగింది..ఈ పోటీలు వారం రోజుల పాటు నిర్వహించడం జరుగుతాయి అన్నారు,ఈ కార్యక్రమంలో సోసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు,తాజామాజి సర్పంచ్ ద్యాగ సరిన్,కాంగ్రేస్ పార్టి మండల యూత్ ఆద్యక్షులు చిన్నదోడ్డి ప్రవీణ్,బి ఆర్ యస్ పార్టి నాయకులు ఆర్మూర్ శ్రీనివాస్,కుమ్మరి క్రిష్ణా,గ్రామబివృద్ధి కమిటి సభ్యులు రమేష్,సాయినాథ్,నవిన్,,రాములు గ్రామయువకులు,ప్రసాద్,గోపి, నవిన్,ప్రశాంత్,సతీష్,ప్రహ్లద్, రణవిర్,మహేష్, రాకేష్,ప్రవిణ్,ఆనిల్,నరేష్, సాయినాథ్ ముత్యం తథితరులు ఊన్నారు. ఈ సందర్భంగా సోసైటి చైర్మన్ మగ్గరి హన్మాండ్లు మాట్లాడుతు గత ఆరు సంవత్సరాలుగా వాలిబాల్, క్రికేట్ టోర్నమేంట్ లను నిర్వహిస్తున్న గ్రామ యువతకు ప్రత్యేక ఆబినందనలు తెలుపుతూ,క్రిడాల్లో గెలుపు ఓటములు సహజం,ప్రతి ఆటను క్రిడాస్పూర్తితోనే చూడాలని, యువకులంతా క్రిడారంగంలోనే కాకుండా ఉన్నతమైన చదువుల్లో కుడా రాణించి మంచి ఉద్యోగాలు సంపాదించి గ్రామానికి మంచి పేరు తిసుకురావాలని అన్నారు,ఈ క్రిడా పోటిల్లో గేలిచిన విజేతలకు మహ శివరాత్రి పర్వదినం రోజున బహుమతులను ఆందించడం జరుగుతుందాన్నారు

## రేషన్ కార్డుల సేవలు నిరంతర ప్రక్రియ, ప్రజలు సహకరించాలి: ఈడీఎం ప్రశాంత్

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి
ఫిబ్రవరి 15 సాక్ష్యం న్యూస్:
కొత్త రేషన్ కార్డుల సేవలు నిరంతర ప్రక్రియ అని ప్రజలు సహకరించాలని ఈడీఎం ప్రశాంత్ అన్నారు. ఈఎస్డి కమిషనర్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు కొత్తగా ప్రవేశపెట్టిన రేషన్ కార్డ్ సేవ , మీ సేవ కేంద్రాల పనితీరును పరిశీలించడానికి శనివారం ఈ డిస్టిక్ మేనేజర్ ప్రశాంత్, టీజీటీఎస్ డి ఎం రఘుపతి మహబూబాబాద్ మున్సిపాలిటీ కేంద్రం వద్ద గల ప్రభుత్వ ఈసేవ సెంటర్ ను, బయ్యారం



మండలంలోని మీ సేవా కేంద్రాలను, ఆధార్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీసేవ ఆపరేటర్లందరూ వివిధ అవసరాల కోసం మీసేవ కేంద్రాలకు వచ్చే ప్రజల వద్ద నుండి అదనపు రుసుములు వసూలు చేయకూడదని, మీసేవ కేంద్రానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా ఉండాలని సూచించారు. ఎవరైనా నిర్ణీత రుసుము కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు మీసేవ కేంద్రాలలో ఏదైనా సమస్యలు ఎదుర్కొన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1100 కి ఫోన్ చేయడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వారు మీ సేవ కేంద్రాల్లో ప్రజలతో కొత్త రేషన్ కార్డులు , రేషన్ కార్డుల్లో సవరణలు నిరంతర ప్రక్రియ అని అందరూ సహకరించాలని కోరారు.

## యూనియన్ రాష్ట్ర 4వ మహాసభను జయప్రదం చేయండి

నిజామాబాద్ అర్బన్, సాక్ష్యం, ఫిబ్రవరి 15 :
తెలంగాణ ప్రగతిశీల హమాలీ %ద% మిల్ వర్కర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభ పోస్టర్లను జిల్లా కేంద్రంలోని గోడౌన్ రోడ్డులో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా %ఖజ×% జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దాదాపు 3 లక్షలకు పైగా వివిధ రంగాల్లో హమాలీ %ద% మిల్ కార్మికులు ఎగుమతి, దిగుమతులు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్ సివిల్ సప్లై (ఎఫ్.సి.ఐ), గ్రానైట్ మార్బుల్, ప్రభుత్వ, ప్రైవేట్ గోదాంలల్లో మార్కెట్, రైల్వే, ఆర్టీసీ ట్రాన్స్పోర్ట్, బజార్ హమాలీ, జట్టు ముఠా, కళాసి, దడవాయి పేరుతో వీరిని పిలుస్తారన్నారు. రైస్ మిల్,ఆయిల్, దాల్, విత్తన శుద్ధి, జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లుల్లో పని చేసే ఆపరేటర్స్ (మేస్త్రీ), హమాలీ, దినసరి, మహిళా కూలీలు, గుమాస్తాలుగా, కార్మికులుగా పనుల్లో కొనసాగుతున్నారన్నారు. అదేవిధంగా ఎగుమతులు, దిగుమతులు చేస్తున్నారు. కానీ వీరికి నేటికి ఎటువంటి చట్టబద్ధమైన హక్కులు కల్పించకపోవడం అన్యాయమన్నారు. కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు లేక శ్రమ దోపిడికి గురవుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల యొక్క వేతన ఒప్పందాలు, వ్యాపార వర్గాల దయాదాక్షిన్యాలపై ఆధారపడి ఉన్నాయన్నారు.
పని భద్రత, హక్కులు లేకపోవడం వల్ల చాలా



దయనీయమైన స్థితిలో కార్మికులు జీవిస్తున్నారన్నారు. వీరికి చట్టబద్ధమైన హక్కులు కల్పించాలన్నారు. 2024 అసెంబ్లీ ఎలక్షన్ల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే హమాలీ ,మిల్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, దాని ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, నేటి ధరలకు అనుగుణంగా కనీస వేతన జీవోలు సవరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అనేక సభలలో ప్రస్థావించారు. కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, నేటి ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు నిర్ధారించాలన్నారు. పై విషయాలు సమీక్షించుకొని భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించుకోవడం కోసం ఫిబ్రవరి 21న ఖమ్మంలో జరిగే రాష్ట్ర 4వ మహాసభను జయప్రదం చేయవలసిందిగా కార్మిక వర్గాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న జిల్లా నాయకులు డి.కిషన్, బి.మురళి, మోహన్, సాయన్న, అశోక్, సుమన్, గంగాధర్, లాలయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా షబ్బీర్ అలీ జన్మదిన వేడుకలు

నిజామాబాద్ అర్బన్, సాక్ష్యం, ఫిబ్రవరి 15 :



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ పుట్టిన రోజు సందర్భంగా నిజామాబాద్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు, నూడ చైర్మన్ కేశ వేణు ఆధ్వర్యంలో షబ్బీర్ అలీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి టపాసులు పేల్చి ఘనంగా జరిపారు. అనంతరం కాంగ్రెస్ భవన్ నందు సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రెడ్ క్రాస్ సొసైటీ కి రక్తదానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఊర్దు అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ షబ్బీర్ అలీ ప్రభుత్వ సలహాదారుగా నియమింపబడిన తర్వాత రాష్ట్రంలోని ప్రజలకు అన్ని విధాలుగా సేవలు చేస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలు ప్రజలకు అందేవిధంగా షబ్బీర్ అలీ కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలకు మరెన్నో అభివృద్ధి ఫలాలు అందించాలి అంటే షబ్బీర్ అలీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ దేవుడు ఆయనకు అన్ని విధాల ఆయురారోగ్యాలు అందించాలని కోరుకుంటూ మరొక్కసాయి షబ్బీర్ అలీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కేశ వేణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న



షబ్బీర్ అలీ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్,పీసీసీ కార్యదర్శి రామ్ భూపాల్,జిల్లా అధ్యక్షులు వేణు రాజ్, జిల్లా %ఒ%ి సెల్ అధ్యక్షులు లింగం,సీనియర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుధాకర్ మీసాల,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వికీ యాదవ్,కార్పొరేటర్లు అరుణ్, కుద్దుస్,నవీన్,చరణ్,నగర %ఒ% సెల్ అధ్యక్షులు వినయ్,నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి,మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష,మలైకా బేగం,మాజీ యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షులు ప్రీతం,దుర్గా ప్రసాద్,ప్రవీణ్ యాదవ్,వీరేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతి రావు పూలె, గిరిజన సంక్షేమ హాస్టల్ సందర్శించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 సాక్ష్యం న్యూస్
జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతి రావు పూలె, గిరిజన సంక్షేమ హాస్టల్ ను కలెక్టర్ శనివారం మధ్యాహ్నం భోజన సమయంలో సందర్శించి పరిశీలించారు. ముందుగా మహాత్మ జ్యోతి రావు పూలె హాస్టల్ లోని డైనింగ్ హాల్ ను వంట గదిని పరిశీలించారు.



విద్యార్థులకు అందించే ఆహారాన్ని అడిగి తెలుసుకున్నారు, అక్కేడే వున్న 10వ తరగతి విద్యార్థి శశి మానేంద్ర ను సాయంత్రం అందించే స్నాక్స్ ఆహారం, చదువు గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గిరిజన సంక్షేమ హాస్టల్ బాయ్స్ ను సందర్శించారు, డైనింగ్ హాల్ ను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మెనూ తెలుసుకున్నారు. టాయిలెట్లు, చేతులు కడిగే పంపు వద్ద వున్న అపరిశుభ్రమైనా వాతావరణం వెంటనే తొలగించాలాన్నారు. పదవ తరగతి విద్యార్థులు,ప్రభాస్ పవన్ కళ్యాణ్, చరణ్ సాయిలతో మాట్లాడుతూ హాస్టల్ లో కల్పిస్తున్న సదుపాయాలపై, వారికి అందుతున్న ఆహారం,విద్య పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.వసతి గృహాలలోని పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా సానిటేషన్ నిర్వహించాలని సూచించారు. షెడ్యూలు ప్రకారం విద్యార్థిని, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు.ప్రతి సబ్జెక్టు వారిగా ఉత్తమ ఫలితాలు సాధించుటకు సిబ్బంది కృషి చేయాలన్నారు. వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట సంబంధిత వసతి గృహాల ప్రిన్సిపల్, హాస్టల్ వెల్ఫేర్ అధికారి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పోచమ్మ గుడిని తొలగించకండి

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 15 (సాక్ష్యం)

ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న పోచమ్మ గుడిని అభివృద్ధి పేరిట కూల్చివేయడం తగదని గ్రామ ప్రజలు నేడు శనివారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. గ్రామ దేవతగా వెలిసిన పోచమ్మ తల్లి గుడి ప్రజలకు ఆశీర్వాదం ఇస్తూ అమ్మ దయతో ప్రజలు క్షేమంగా ఉ



ంటున్నారని, అలాంటి గుడిని అదికారులు తొలగిస్తామనడం సబబుకాదన్నారు. పట్టణ కేంద్రంలో ఉన్న ప్రజలు పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో దినదిన అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. (గ్రామ దేవత) పోచమ్మ తల్లి ఊరికి అంగరక్షకురాలుగా ఉంటు ప్రజల యోగ క్షేమాలు చూసుకొనే గుడిని తొలగిస్తామనడం బాధాకరంగా ఉందన్నారు. గ్రామ దేవత పోచమ్మ తల్లినీ కొలుసుకోవడం గ్రామ ఆచారమని, అలాంటి గుడిని తోలగిస్తే అపచారమవుతుందన్నారు. ఊరు పుట్టినప్పటి నుండి ఉన్న పోచమ్మ గుడిని ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో కొలుచుకుంటారని గుర్తు చేశారు. గ్రామ శ్రేయస్సు కోరుతూ ప్రజలకు మంచి జరగాలంటే యధావిధిగా పోచమ్మ గుడి అక్కడే ఉండాలని కోరారు. తాత ముత్తాతల నుండి బస్టాండ్ సమీపంలో ఉన్న పోచమ్మ గుడిని కొలుచుకోవడం ఇక్కడి ప్రజల సంస్కృతి, సాంప్రదాయమన్నారు. అలాంటి ఆచారం ఉన్న సంస్కృతికి భిన్నంగా గుడిని తొలగిస్తామంటే ఊరుకునేది లేదని ప్రజలు ఆరోపించారు. జిల్లా కలెక్టర్ తో పాటు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్కకు కూడా కలిసి గుడి తొలగించకూడదని కోరుతామని ప్రజలు తెలిపారు. ప్రభుత్వ అధికారులు పోచమ్మ గుడిని తొలగించే ఆలోచన మార్చుకోకపోతే రాబోవు రోజుల్లో ప్రజలు తీవ్రస్థాయిలో ఆందోళనకు సిద్ధమవుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎరువ పూర్ణచందర్, నేరళ్ల శంకర్, రేసోజు శ్రీధర్, డోలి రమేష్, కూన సుదర్శన్, గాదం కుమార్, యాసం రవి కుమార్, ఎలకతుర్తి రాజన్న, శ్రీహరి తదితరులు పాల్గోన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన మినీ మేడారం జాతర

**వన దేవతలను దర్శించుకున్న ఐదు లక్షల మంది భక్తులు**

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 15 (సాక్ష్యం)

మినీ మేడారం మహా జాతర ఉత్సవాలు. అంగరంగ వైభవంగా వనదేవతల జాతర 4 రోజులు జరగడంతో శనివారం వరకు జాతర ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసినవి రాష్ట్ర నలుమూల నుండే కాకుండా ఇతర ఛత్తీస్ఘడ్





మహారాష్ట్ర ల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వనదేవతలకు చీర సారే కొంగు బంగారం చెల్లించి మొక్కులు చెల్లించి తల్లులు తమను సల్లంగా చూడాలని తమ దీవెనలు ఎల్లవేళలా ఉండాలని ముక్కులు చెల్లించుకున్నారు. 5 లక్షలకు పైగా భక్తులు నాలుగు రోజులపాటు మినీ మేడారం జాతరకు విచ్చేశారు. అధికారులు సమన్వయంతో జాతరలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని జాతర విజయవంతం చేయడం జరిగింది. రాష్ట్ర పంచాయతీరాజ్ శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు. డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క కృషితో మినీ జాతరకు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేసి . భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కృషి చేయడం జరిగింది. మినీ జాతరను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ అధికారులకు పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. భక్తులు శనివారం మొక్కులు చెల్లించుకొని తిరుగు ప్రయాణమయ్యారు. ఆర్టీసీ సేవలను భక్తులకు అందుబాటులో ఉంచారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

నిజామాబాద్ కలెక్టరేట్, సాక్ష్యం, ఫిబ్రవరి 15 :

గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ





ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జయంతి ఉత్సవాలలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పాల్గొన్నారు. వినాయకనగర్ లో గల సేవాలాల్ మహరాజ్ విగ్రహానికి కలెక్టర్ స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల బాధ్యులు, జిల్లా అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భోగ్ బండార్ లో పాల్గొని నైవేద్యం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగురావు, వివిధ శాఖల అధికారులు, గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

### సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్...

ధర్పల్లి, ఫిబ్రవరి 15 (సాక్ష్యం)

మండలం పరిధిలోని సల్ప బండ, గుడితాండ తండాలో సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను గిరిజనులు అమ్మవారి సన్నిధిలో భక్తి శ్రద్ధలతో కనుల పండువగా నిర్వహించారు. ముందు జగదాంబ ఆలయ పూజారి అమ్మవారిని అందంగా ముస్తాబు చేసి పూజలు నిర్వహించారు అనంతరం గిరిజనులు బోగ్ బండార్ నిర్వహించారు. గిరిజనులు సాంప్రదాయ పాటలు పాడుతూ , డిజె సౌండ్ ద్వారా నృత్యాలు చేస్తూ ఆలయానికి చేరుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ బి తాండ నాయకులు శంకర్ నాయక్ మాట్లాడుతూ కొండ కోనల్లో జీవనం సాగిస్తున్న బంజారా జాతిని ఐక్యం చేసి వారిని సన్మార్గంలో నడిపించిన త్యాగ నిరతుడు సేవళాల్ మహారాజుని ఆయన కొనియాడారు. సేవాలల్ మహారాజు రామారావు మహారాజు జయంతి రోజున ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో పూజారి సేవ్య, లింబ్యా నాయక్, మాజీ సర్పంచ్ శర్మన్ నాయక్, బద్య నాయక్, శ్రీరామ్ నాయక్,రమేష్, వసంతరావు, పంతులు, మోతిరామ్, పరమేష్, ప్రకాష్ రాములు,సుధాకర్, నౌష,సురేష్, రమేష్, హాంసర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## భార్యను హతమార్చిన కిరాతక భర్త

### ప్రేమ పేరుతో మోసం

### నిందితున్ని కఠినంగా శిక్షించాలి

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్

ధర్పల్లి, ఫిబ్రవరి 15 (సాక్ష్యం):

ధర్పల్లి గ్రామానికి చెందిన లోలం అనూష లోలం నరసయ్య కూతురు సుమారు గత 12 సంవత్సరాల క్రితం నుంచి జానకంపేట గ్రామానికి చెందిన వినోద్ అనే యువకుడు ప్రేమ పేరుతో అనూష తో అక్రమ సంబంధం పెట్టుకొని ప్రేమాయణం కొనసాగించాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మబలకడంతో నమ్మిన అనూష సర్వస్వము దారపోసింది. అనూషతో శారీరక సుఖాన్ని అనుభవించి గర్భవతిని చేయడంతో అనూష తనని పెళ్లిచేసుకుని ఇంటికి తీసుకువెళ్ళమని నిలదీయడంతో వదిలించుకునే ప్రయత్నం లో భాగంగా నిరాకరించిన జాన్కంపేట వినోద్. ఆయనకి ముందే మరొక అమ్మాయితో పెళ్లి అయినట్లు చెప్పడంతో మోసపోయిన అనూష తాను వినోద్ ని నమ్మి మోసపోయానని నిజం తెలుసుకున్న అనూష విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పడంతో విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు,కుల పెద్దల సమక్షంలో వినోద్ ను పిలిపిచ్చి గట్టిగ ఆరతీయడంతో ఆమెకు కొంత డబ్బులను సర్దు బాటు చేస్తానని విషయాన్ని పెద్దగా చేయకండి అని కుల పెద్దలను బ్రతిమిలాడటంతో సభ్యుల సమక్షంలో అనూష పూర్తి బాధ్యత తానే చూసుకుంటానని చెప్పడంమే కాక అనూషకి పుట్టే బిడ్డని ప్రేమగా చూసుకుంటానని ఒక ఇంటిని చూసి ఉంచమని చెప్పడం జరిగింది.

ఇది ఇలా ఉండగా తరచు వినోద్ అనూష వద్దకి రావడం,పోవడం కొన్ని సంవత్సరాలు కొనసాగింది. అనూష వినోద్ మీద ఆధారపడకుండా బిడ్డని పోషించడానికి కుట్టుమిషన్, చిన్న బట్టల షాపును నడుపుతూ కొంత డబ్బును సమకూరుస్తూ జీవితం గడిపింది. ప్రేమ పేరుతో అనూషని నమ్మబలికిన జానకంపేట వినోద్ మళ్ళీ ప్రేమ పేరుతో దగ్గర అవడంతో అనూష




వినోద్ బాగానే ఉంటున్న సమయంలో మరొక బాబుకి జన్మ నిచ్చింది. కొన్ని సంవత్సరాలు గడవడంతో చెడు వ్యసనాలకు అలవాటు పడ్డాడు. పేకాట, జూదం అలవాట్లు ఉన్న వినోద్ డబ్బులు ఇవ్వమని అనూష ని తరచు వేదించడంతో మహిళా సంఘం గ్రూప్ లో సుమారు 5 లక్షల రూపాయలు ఇప్పించింది. ఇట్టి డబ్బులు ప్రతీ నెల కొంతమేరకు చెల్లించమని అడగటంతో అనూష, వినోద్ మధ్య గొడవలు మొదలయ్యాయి. ఇంట్లో ఖర్చులు పిల్లల ఫీజులు చెల్లించమని కోరడంతో తరచుగా వినోద్ అనూషను కొట్టడంతో అనూష తండ్రి కి చెప్పడంతో అనూష తండ్రి బోన్ల నర్సయ్య అల్లుడు వినోద్ ను కొన్నిరోజులు కూతురు అనూషతో దూరంగా ఉండమని లేదా కొట్టడం సరికాదని కూతురిని ప్రేమగా చూసుకోమని చెప్పాడు. ఇద్దరి మధ్య గొడవ కొంతమేరకు సర్దుమర్గడంతో గత 15 రోజులుగా మళ్ళీ డబ్బుల విషయంలో ఇరువురి మధ్య గొడవ చిన్నది కాస్త చిచ్చురేగి పెద్దగా అవడంతో ముందే పెళ్లి చేసుకున్న అమ్మాయి ఉండగా ప్రేమ పెళ్లి పేరుతో గర్భవతిని చేసి ఇద్దరు కుమారులకు జన్మ నిచ్చిన వినోద్ అనూష ని వదిలించుకుంటే సమస్య పరిష్కారం అవుతుందని భావించిన వినోద్ ఇద్దరు కొడుకులకు ఆస్తి నుంచి పంపకం ఇవ్వాలన్న భయంతో హత్యకు పూనుకున్నాడు. అనూషనే ఉరి వేసుకుని చనిపోయినట్లుగా చిత్రీకరించాడు. ఇంట్లో అనూష తల్లి తండ్రులు లేని సమయంలో అనూష ని గొంతు నలిపి చితక బాదుతు మెట్లపైకి ఏడ్చుకెళ్లి చంపి పైన రూంలో చీర కొంగుతో ఉ రివేసి పారిపోయినట్లు అనూష కొడుకు పోలీస్ ల సమక్షంలో వెల్లడించినట్లు తెలిసింది. తండ్రి బోన్ల నర్సయ్య కూతురు కి ఫోన్ చేస్తే ఫోన్ లేపకపోవడంతో అనుమానం తో ఇంటికి వచ్చిన బోన్ల నర్సయ్య చీర కొంగుకు వ్రేలాడుతూ కనపడిన కూతురుని చూసి అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతురు ప్రేమ పేరుతో మోసపోయి జీవితం నాశనం చేసుకుందని పుట్టిన బిడ్డలకు తన తల్లి ఎక్కడ అని అడుగుతే ఎం సమాధానం చెప్పాలి అని అర్థం కావడంలేదంటూ కన్నీటి పర్యంతమయ్యాడు. బోన్ల నర్సయ్య కుటుంబానికి తగిన న్యాయం చేయాల్సిందిగా అలాగే ప్రేమ పేరుతో నమ్మబలికి కిరాతకంగా ఆడబిడ్డ అనూషని ఇడ్చుకెళ్లి ఊరివేసి చంపిన జాన్కమ్ పేట వినోద్ ను కఠినంగా శిక్షించాలని సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి మీ బాలయ్య డిమాండ్ చేశారు. ధర్పల్లి ఇన్చార్జ్ ఎస్ఐ రామ్ ను వివరణ కోరగా బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ప్రజల మనిషి కామ్రేడ్ బొమ్మగాని ధర్మం బిక్షం 103 జయంతి వేడుకలు

**కోటగిరి, ఫిబ్రవరి 15, సాక్ష్యం న్యూస్**

ప్రజల మనిషి కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం గారి 103 వ జయంతి వేడుకలు ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి తెలంగాణ రాష్ట్ర గీత పనివాళ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ విటల్ గౌడ్ శనివారం డిమాండ్ గీత కార్మికుల ఆశాజ్యోతి కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం 103 జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈరోజు కోటగిరి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గీతా పనివార్ల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు గీతా పనివాళ్ల సంఘం వ్యవస్థాపకులు కామ్రేడ్ బొమ్మ గాని ర్మ బిక్షం గారి 103 జయంతి సందర్భంగా కోటగిరి మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు బ్రెడ్డు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ళ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ విటల్ గౌడ్ మండల అధ్యక్షులు బి వెంక గౌడ్ మాట్లాడుతూ ఈత కార్మికుల హక్కుల కోసం గీత సొసైటీలో ఏర్పాటు కోసం ఎంతో కృషి చేసిన మహానీయుడు ధర్మభిక్షంగారని అన్నారు ఆయన పోరాట ఫలితమే గీత సొసైటీలు ఐదు ఎకరాల భూమి వన పెంపకం గీత కార్మికులకు పెన్షన్



లభించిందని అన్నారు ధర్మ బిక్షం గారు సూర్యాపేటలో 1922లో గీత కార్మికుల కుటుంబంలో జన్మించినాడు గౌడ కులస్తుల కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించినాడు గౌడ కులస్తుల పిల్లల కోసం గౌడ హాస్టల్ హైదరాబాదులోని నెలకొల్పారు కాబట్టి ప్రభుత్వం అలాంటి మహనీయుడి జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ధర్మబిషం గారి విగ్రహాన్ని ట్యాంక్ బండి పై నెలకొల్పాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో టిసిఎస్ అధ్యక్షులు డి శంకర్ గౌడ్, గీతా పని వాళ్ళ సంఘం నాయకులు ఎం ప్రకాష్ గౌడ్, ఎం కృష్ణ గౌడ్, శ్రీధర్ గౌడ్, నరేష్ గౌడ్, రాజా గౌడ్, సురేష్ గౌడ్, ఏ శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల అధ్యక్షుని జన్మదిన వేడుకలు

నిజామాబాద్ స్పోర్ట్స్, సాక్ష్యం, ఫిబ్రవరి 15 :

జిల్లా మాజీ నుడా చైర్మన్, ప్రస్తుత జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి జన్మదిన, వివాహ దినోత్సవ వేడుకలను ఆయన స్వగృహంలో ఘనంగా జరుపుకున్నారు. జిల్లా ఒలంపిక్ సంఘ సభ్యులు, మరియు నిజాంబాద్ రూరల్ నియోజకవర్గం బి ఆర్ఎస్ కార్యకర్తలు మరియు నిజాంబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ధర్పల్లి మాజీ జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్ సంజీవరెడ్డి జన్మదిన వేడుకలకు కుటుంబ సభ్యులతో హాజరై కేక్ కట్ చేసి ఆయన జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితుడైన ఈగ సంజీవరెడ్డి జన్మదినం మరియు వివాహ దినోత్సవం ఒకే రోజు జరుపుకోవడం ఎంతో సంతోషకరమణి ఆయన అన్నారు. సంజీవ రెడ్డి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. అలాగే జన్మదినం జరుపుకొంటున్న సంజీవరెడ్డి మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలకు హాజరై తన మీద వున్నా అభిమానానికి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకలలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాజిరెడ్డి జగన్, గదారి సంజీవరెడ్డి, బాల్ రెడ్డి, మనోజ్ కుమార్, బి అర్ ఎస్ నాయకులు నర్సారెడ్డి, బాజిరెడ్డి రమాకాంత్, సయ్యద్, ముత్యం, నవనీత్ రెడ్డి, పోతిరెడ్డి, మార్టిన్,గిరిదర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, దీపక్ రెడ్డి, రాజారెడ్డి, గంగాధర్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలో పాల్గొనని వారి వివరాలు తెలపాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్



కామారెడ్డి, సాక్ష్యం, ఫిబ్రవరి 15 :

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఇటీవల పాల్గొనని కుటుంబాల వివరాలు ఈ నెల 16 నుండి 28 వరకు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల నిర్వహించిన సర్వే లో నమోదు చేసుకొనని కుటుంబాల వివరాలు ఎంట్రీ చేసుకునే విధంగా ప్రభుత్వం మరొక అవకాశం కల్పించిందని తెలిపారు. సర్వే కు సంబంధించిన కుటుంబ వివరాలు నమోదు చేసుకునేందుకు మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన సేవా కేంద్రాల్లో నిర్ణీత పొఫార్మాలో పూర్తి వివరాలు నమోదు చేసుకోవచ్చును. లేదా ప్రభుత్వం ఇట్టి విషయంలో ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 040-21111111 నకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వివరాలు తెలియజేయవచ్చని, లేదా ప్రభుత్వ వెబ్ సైట్ http://seeepcsurvey.cgg.gov.in నుండి దరఖాస్తును డౌన్ లోడ్ చేసుకొని పూర్తి వివరాలు నమోదు చేసి ప్రజాపాలన సేవా కేంద్రంలో అందించవచ్చని ఆ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పిల్లలపై దాడులు అరికట్టాలి: సిపివో ప్రమీల

కామారెడ్డి, సాక్ష్యం, ఫిబ్రవరి 15 :

పాఠశాలలలో పిల్లలపై జరిగే లైంగిక దాడులను అరికట్టే దిశగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని విక్టర్ సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోనే ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న ఫోక్సో చట్టంపైన స్కూల్స్ కి నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ అందరికి కూడా బ్యాడ్జెస్ ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల గారు జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి స్రవంతి గారు కమిటీ స్వర్ణలత గారు యూనిసెఫ్ సిబ్బంది, బాల్ రక్షాబంధన్ సిబ్బంది పాల్గొన్నారు.

## 23న నిరుద్యోగ మహిళలకు జాబ్ మేళా

బాల్కొండ ఫిబ్రవరి 15:

నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త విద్యాదాత ఏనుగు దయానంద రెడ్డి గారి సౌజన్యంతో సుమారుగా 1000 మంది మహిళా నిరుద్యోగులకు ఉద్యోగాల కోసం జాబ్ మేళాను చిట్టాపూర్ గ్రామంలోని వసంత ఫంక్షన్ హాల్ లో ఈనెల 23న ఆదివారము 11:00 గంటల నుండి జాబ్ వేల నిర్వహిస్తున్నట్లు అల్లకొండ ఊరు ఉ ధ్భవం - ఐదు ఆలయం ప్రసిద్ధి పుస్తక రచయిత నేషనల్ యూత్ ప్రాజెక్ట్ ,యునైటెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ ఆర్గనైజేషన్, దక్షిణ ఆసియా మైత్రి సదస్సు తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల సెక్రటరీ జనరల్ బ్రహ్మ రౌతు నరసింగరావు తెలియజేశారు. ఇది ఇలా ఉండగా ఏనుగు దయానంద్ రెడ్డి నేతృత్వంలో భారీ పరిశ్రమల ల్లో ఎందరో మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించి వారి కుటుంబాల జీవితాలను బాగు చేసిన మహోన్నతుడని నర్సింగ్ రావు ఈ సందర్భంగా వివరించారు.

## శివంపేట మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

శివంపేట, సాక్ష్యం న్యూస్:

శివంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను నరసాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి సందర్శించారు. రాబోయే గ్రాడ్యుయేట్ మరియు ఉ



పాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు. ఓటర్లు ఉన్న ప్రతి గ్రామంలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో శివంపేట తాసిల్దార్ కమలాద్రి చారి తదితరులు పాల్గొన్నారు.

## తుళ్ళూరులో బసవతారకం ఆస్పత్రి ఏర్పాటు: బాలకృష్ణ

హైదరాబాద్,ఫిబ్రవరి15(సాక్ష్యం): బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రిని మరింత విస్తరించనున్నామని ఆస్పత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ తెలిపారు. హైదరాబాద్‌లోని క్యాన్సర్ ఆస్పత్రిలో ఆంకాలజీ యూనిట్‌ను ప్రారంభించిన అనంతరం బాలకృష్ణ మాట్లాడారు. ఇవాళ పీడియాట్రిక్ వార్డు, పీడియాట్రిక్ ఐసీయూను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. క్యాన్సర్ బాధితులు మనోధైర్యంతో ఉంటే కచ్చితంగా కోలుకుంటారని పేర్కొన్నారు. విస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని తుళ్లూరులో మరో 8 నెలల్లో ఆస్పత్రిని ప్రారంభిస్తామని బాలకృష్ణ తెలిపారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

### కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 15 ,(సాక్ష్యం న్యూస్ )

సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. శనివారం బంజారా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఇల్లందు క్రాస్ రోడ్





లో గల కార్తీక వనంలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, భోగ్ బండారొ , వింతి కార్యక్రమాలను నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంత్ సేవాలాల్ తన బోధనల ద్వారా బంజారా జాతి అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. తండాల నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. హింస, మత్తు, ధూమపానాలకు దూరంగా ఉండాలని హితువు పలికి యావత్ ప్రజానీకానికి ఆదర్శంగా నిలిచారని, బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చిన ఒక విప్లవ చైతన్య మూర్తి అని, దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త, సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ మహారాజ్ చూపించిన మార్గం అందరికీ ఆదర్శనీయమన్నారు. సేవాలాల్ తన బోధనల వల్ల బంజారా జాతి పురోగమించడానికి కృషి చేశారని పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో పయనించి ఆశయాలను కొనగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా,వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, డిసిహెచ్ఎస్ రవిబాబు, జి జి హెచ్ ఆర్ ఎం ఓ రమేష్ , బంజారా వైద్యులు , వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు, తదితరులు, పాల్గొన్నారు .

## రేషన్ కార్డుల సేవలు నిరంతర ప్రక్రియ ప్రజలు సహకరించాలి: ఈడీఎం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,ఫిబ్రవరి 15, (సాక్ష్యం న్యూస్)బీ

కొత్త రేషన్ కార్డుల సేవలు నిరంతర ప్రక్రియ అని ప్రజలు సహకరించాలని ఈడీఎం సైదేశ్వర రావు అన్నారు. శని వారం ఈఎస్డి కమిషనర్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు కొత్తగా ప్రవేశపెట్టిన రేషన్ కార్డ్ సేవ మీ సేవ కేంద్రాల పనితీరును





ఆయన,టీజీటీఎస్ డి ఎం రఘుతో కలిసి పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని మీసేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మీసేవ ఆపరేటర్లందరూ వివిధ అవసరాల కోసం మీసేవ కేంద్రాలకు వచ్చే ప్రజల వద్ద నుండి అదనపు రుసుములు వసూలు చేయకూడదని, మీసేవ కేంద్రానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా ఉండాలని సూచించారు. ఎవరైనా నిర్ణీత రుసుము కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు మీసేవ కేంద్రాలలో ఏదైనా సమస్యలు ఎదుర్కొన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1100 కి ఫోన్ చేయడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వారు మీ సేవ కేంద్రాల్లో ప్రజలతో కొత్త రేషన్ కార్డుల్లో సవరణలు నిరంతర ప్రక్రియ అని అందరూ సహకరించాలని కోరారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 15 (సాక్ష్యం)

సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలు శనివారం



ఘనంగా నిర్వహించారు సందర్భంగా ములుగు జిల్లా దేవగిరి పట్నం గ్రామం సేవాఘడ్ తండా యందు శ్రీ బాల బ్రాహ్మచారి కిషన్ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా బోగ్ బండారో కార్యక్రమంలో బి ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న మహిళలు, వివిధ గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు..

## రవాణా సేవల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 15 (సాక్ష్యం)

సచివాలయంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా. ములుగు ఆర్టీఏ రాష్ట్ర డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్. కలవడం జరిగింది. నూతనంగా ఎంపికైన ఆర్టీఏ రాష్ట్ర కమిటీ సభ్యులను మంత్రి పొన్నం ప్రభాకర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. రవాణా సేవలో ప్రజలకు తలెత్తే సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలని. ప్రజలకు సేవలు అందించడంలో ముందుండాలని నూతనంగా నియమితులైన ఆర్టీఏ రాష్ట్ర సభ్యులకు సూచించారు. శనివారం రాష్ట ఆర్టీఏ కమిటీ సభ్యులు వసంత శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థిని విద్యార్థులకు రోడ్ సేఫ్టీ పార్కులు ఏర్పాటు చేయడం. వారానికి రెండుసార్లు పాఠశాలలలో ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని మొదట ఆసుపత్రికి తీసుకువెళ్లిన వారికి రూ.5 వెలు పారితోషకం అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ



తీసుకొని కృషి చేయడం జరుగుతుందన్నారు. విమానాయన రంగంలో గ్రామీణ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎయిర్ లైన్స్ సంస్థలు చరవచూపాలని అన్నారు. యువతకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారికి విమానాయాన రంగంలో అవకాశాలు కల్పించేందుకు అనువైన అంశాలపై ఎయిర్ లైన్స్ . హెచ్ఆర్ బృందాలతో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఆర్టీఏ రాష్ట్ర కమిటీ సభ్యులు చర్చించడం జరిగిందన్నారు. ములుగులో ఆర్టీవో కార్యాలయానికి ప్రభుత్వ భూమి కేటాయించి ఆర్టీవో కార్యాలయ నిర్మాణం చేపట్టడానికి నిధులు కేటాయించాలని రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ను కోరడం జరిగిందన్నారు. రోడ్డు రవాణా సౌకర్యం లేని మారుమూల గ్రామీణ ప్రాంతాలకు రోడ్ల నిర్మాణం చేపట్టుటకు నిధులు కేటాయించి. బస్ సర్వీసులను నిరంతరం ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం కోసం కృషి చేస్తామన్నారు.

## ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

### నిఘా నేత్రాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 15, (సాక్ష్యం న్యూస్ )

ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, నిఘా నేత్రాల ఏర్పాటు తో నేరాలను అరికట్టవచ్చునని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ అన్నారు.శనివారం జిల్లాలోని పరిశ్రమలు,వ్యాపార సముదాయాలు, కాలనీలు, ఇండ్ల పరిసరాలలో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని,సీసీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. దొంగతనాల నివారణకు,రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడ తాయని తెలిపారు.జిల్లాలోని ప్రధాన రహదారులు,ముఖ్యమైన ప్రదేశాలలో




కెమెరాలను ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు పరిశ్రమల యాజమా న్యాలు, వ్యాపారస్తులు, అన్ని వర్గాల ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు.ఇప్పటికే జిల్లాలో నమోదైన చాలా కేసులలో సీసీ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకోవడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలు , కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.నేరాలను ఛేదించడంతోపాటు నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారిందని అన్నారు.కావున జిల్లా ప్రజలందరూ పోలీస్ యంత్రాంగానికి సహకరిస్తూ తాము నివసించే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.

## గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయాలి

### సింధును సన్మానించిన కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 15,( సాక్ష్యం న్యూస్ )

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను



వెలికి తీయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు . శనివారం ఐడి ఓసి కార్యాలయంలో జాతీయ స్థాయి క్రీడల జిల్లాకు పేరు తెచ్చిన మాలోత్ సింధును ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 38వ జాతీయ క్రీడా పోటీలలో భాగంగా ఫిబ్రవరి 9న ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్ లో జరిగిన 100 రిలే అథ్లెటిక్ విభాగంలో జిల్లాకు చెందిన మాలోతు సింధు కాంస్య పతకం సాధించిన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారుల్లో ఇమిడి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి వెలికితీయాలన్నారు. జాతీయస్థాయిలో జిల్లా క్రీడలకు గుర్తింపు తెచ్చినందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేసి రూ.25000విలువ గల చెక్కును అందజేశారు. జాతీయ స్థాయి క్రీడల్లో రాణించడానికి ప్రోత్సహించిన మాలోత్ సింధు కోచ్ నరేష్ , తండ్రి మాలోతు లక్ష్మణ్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాధికారి ఎం పరంధామ రెడ్డి, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్, జాయింట్ సెక్రటరీ మల్లికార్జున్, డిస్టిక్ ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ యుగంధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, న్యూ స్టార్ క్లబ్ ప్రెసిడెంట్ సీనియర్ ప్లేయర్ ఎండి బాబ్జి , కార్యాలయ సిబ్బంది తిరుమల రావు , తదితరులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ హామీలు అమలు చేయాలి

### ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 15 (సాక్ష్యం) :

ములుగు జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 20న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమం



గోడపత్రికలను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు బొమ్మెడ సాంబయ్య, కుర్రి అయిలయ్య సంయుక్తంగా మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఇంటిట సౌభాగ్యం అంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు మరిచారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలు పద్నాలుగు నెలలు గడుస్తున్న ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు తయారయిందన్నారు. నిరంకుశపాలకు స్వస్తి చెప్పి తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు పూర్తిస్థాయి ప్రజాస్వామిక పాలన అందిస్తామని మాటలకే పరిమితమైందని అన్నారు. కేసీఆర్ పాలనలో దగా పడిన తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అద్దం పటే విధంగా కాంగ్రెస్ పాలన చేస్తూన్నారని అన్నారు. రైతు బంధుని తమ అధికారంలోకి రాగానే ప్రతి ఎకరానికి 15000 చెల్లిస్తామని ప్రకటించి కేవలం 12 వేల రూపాయలు పరిదితం చేశారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మంజూరు పారదర్శకంగా సాగకుండా స్థానిక శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యుల ,తదితర ప్రజాప్రతినిధులు కూడా కమిటీని పేదలకు ఇచ్చిన ఇళ్లను ఇంటి స్థలాలను ఫైనల్ చేస్తుందని రేవంత్ సర్కార్ ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి సంవత్సరంలోపే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తారన్నా సర్కార్ ఈ 14 నెలల కాలంలో నిండా 50 వేల ఉద్యోగాలు భర్తీ చేయలేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న సుమారు నాలుగు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి సుమారు 40 లక్షల నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ రంగాల్లో ఉపాధి హామీ కల్పించాలన్నారు. ఆరు నెలల కాలం గడవకముందే దేశంలో పేరు కలిగిన మేధావి ప్రొఫెసర్ జి హరగోపాల్, ప్రగశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు సంధ్యతో పాటు వందలాది మంది విప్లవ సంస్థ నాయకులను కార్యకర్తలపై కుట్ర కేసులు మోపుతూనే వస్తున్నదన్నారు. గత ప్రభుత్వాల వలె బూటకపు ఎన్కౌంటర్లు ఇటీవల ములుగు ఎన్కౌంటర్ వరకు కొనసాగుతూనే ఉన్నాయని జీవించే హక్కులు కాల రాస్తుందని, ఈ నియంతృత్వ ఫాసిస్టు విధానానికి స్వస్తి చెప్పాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 20వ తేదీన హైదరాబాదులో తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈశ్వర్ అక్క, రమ,సుధాకర్ రెడ్డి,శ్రీకాంత్,చిరంజీవి,దాసు, తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలల్ సేవలు మరువలేనివి: అదనపు కలెక్టర్ విక్టర్

కామారెడ్డి, సాక్ష్యం, ఫిబ్రవరి 16 :

సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శ ప్రాయుడని, ఆయన అడుగుజాడల్లో నడవాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా కామారెడ్డి రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, ఆర్డీఓ కార్యాలయం డివిజనల్ పరిపాలన అధికారి నర్సింలు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చిరంజీవులు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ నాయకుల అసత్యపు ప్రచారాలు నమ్మవద్దు

- మూడు ఎకరాలు ఉన్న రైతులకు రైతు భరోసా నిధులు జమ
- ఒక్కొక్కటిగా హామీలు అమలు చేస్తున్న ప్రభుత్వం.
- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 15 (సాక్ష్యం)



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు ఎకరాలు ఉన్న రైతులకు రైతు భరోసా నిధులు జమా చేసిన అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం. ఆ పై భూమి కలిగి ఉన్నా రైతన్నలకు త్వరలో ప్రభుత్వం జమ చేయనున్నట్లు తెలిపారు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి మండలి సాహకరంతో రైతు భరోసా నిధులు విడుదల. చేయడం ద్వారా నిధులు అకౌంట్ లో జమైన నందున రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు,రైతులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పే అసత్య ప్రచారాలు నమ్మకూడదు ఒక్క ఒక్కటిగా హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందనిఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు. అన్నారు. ఈ సందర్భంగా ఏటూరునాగారం.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు ఎకరాలు ఉన్నటువంటి రైతులకు అకౌంట్ లో రైతు భరోసా నిధులు రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి విడుదల చేశారని రైతులకు ఇచ్చిన ప్రకారం మాట నిలబెట్టుకున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లపుడు మొదటి ప్రాధాన్యత రైతేనని టిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పే అసత్య ప్రచారాలు ప్రజలు రైతులు నమ్మకూడదని అన్నారు.

## ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలి

**ఆరోగ్యఉపకేంద్రంను సందర్శించిన :డాక్టర్ నిశాంత్ రావు.**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 15 ,(సాక్ష్యం న్యూస్ )

ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని డాక్టర్ నిశాంత్ రావు అన్నారు .శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మణుగూరు పరిధిలో పగిడేరు గ్రామ పంచాయతీ పరిధిలో గల వలస ఆదివాసి గిరిజన గ్రామమైన విప్పల గుంపు లో జరుగుచున్న







వ్యాది నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి, సరైన సమయంలో, సరైన టీకాలు వేయాలని, వాక్సిన్ తదుపరి తేదీని గుర్తు చేయాలని, ఏ ఈ ఎఫ్ ఐ ,కిట్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పగిడేరు సబ్ సెంటర్ ను సందర్శించి, రికార్డ్ లను పరిశీలించారు. షుగర్, బీపీ, త్వరిత గతిన గుర్తించి ఆన్లైన్ చేసి ప్రతి నెల వారి కి మందులు అందచేయాలనీ సూచించారు. ప్రతి ఒక్కరు సమయ పాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, కృష్ణ, సుజాత, కౌసల్య , తదితరులు, పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందను కలిసిన "బార్" న్యాయవాదులు

నిజామాబాదు ఫిబ్రవరి 15: సాక్ష్యం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ,మెమొంటో ను అందజేసిన నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్,చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్



రాజ్ కుమార్ సుభేదార్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఉదయ కృష్ణ,మహమ్మద్ షాదుల్లా, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ ప్రమోద్,గంగోని శుభం,విష్వక్ సేన్,బాలాజీ,సీనియర్ న్యాయవాది ఆశ నారాయణ.జస్టిస్ నంద తన కుటుంబ సభ్యులతో కలిసి షిర్డీ సాయిబాబా దర్శనానికి అజంతా ఎక్స్ప్రెస్ రైల్లో లో వెళుతూ నిజామాబాద్ రైల్వేస్టేషన్ లో కొద్ది సేపు ఆగిన ఆమెను బార్ ప్రతినిధి బృందం కలిశారు.జస్టిస్ నంద తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్యురాలిగా, మధ్యవర్తిత్వం కౌన్సిల్ గా ఎనలేని న్యాయసేవలు అందించారని బార్ అధ్యక్షుడు జగన్ తెలిపారు. న్యాయసేవ అధికార సంస్థ నిజామాబాద్ జిల్లాకోర్టు ప్రాంగణంలో నిర్వహించిన సదస్సులలో పాల్గొన్న జ్ఞాపకాలను గుర్తు చేశారు. షిర్డీసాయి ఆధ్యాత్మిక యాత్ర పలప్రదం కావాలని బార్ ప్రతినిధి బృందం కోరింది.

## ఓర్వకల్లుకు ఆనాడే ఉయ్యాలవాడ పేరు ఖరారు

### ఇప్పుడు కొత్తగా బాబు ఉయ్యాలవాడ పేరుతో డ్రామా మండిపడ్డ వైసిపి ప్రతినిధి పుత్తా శివశంకర్ రెడ్డి

అమరావతి,ఫిబ్రవరి15(సాక్ష్యం): ఓర్వకల్లు విమానాశ్రయానికి 'ఉయ్యాలవాడ' పేరు అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న డ్రామాలతో ఆయన ప్రచార పిచ్చి పీక్‌కు చేరుకుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ రెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కర్నూలులోని ఓర్వకల్లు విమానాశ్రయానికి నాలుగేళ్ల క్రితమే నాటి సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారికంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టారని గుర్తు చేశారు. ఈ విషయం కూడా తెలుసుకోకుండా సీఎం చంద్రబాబు ఈ అంశంపై మాజీ సీఎం వైఎస్ జగన్‌పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు.. రెడ్డి సంఘం ప్రతినిధుల పేరుతో కొందరిని పిలిపించుకుని వారితో ఒక వినతిపత్రం తీసుకున్నారు. సదరు సంఘం ప్రతినిధులు ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్‌కు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టాలని, గతంలో ఈ మేరకు సీఎంగా పనిచేసిన వైఎస్ జగన్ హామీ ఇచ్చి విస్మరించారంటూ చంద్రబాబుకు విన్నవించుకున్నారు. వెంటనే చంద్రబాబు చాలా అన్యాయం జరిగింది.. ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ కు ఉయ్యాలవాడ పేరును పెడతానంటూ హామీ ఇచ్చేశారు. ఇదంతా కూడా నిత్యం చంద్రబాబుకు వంతపాడే ఎల్లో మీడియా పత్రికలో పెద్ద ఎత్తున ప్రచురించారు. నిత్యం వైఎస్ జగన్‌పై బురద చల్లాలనే లక్ష్యంతో పనిచేస్తున్న చంద్రబాబు తాజాగా ఓర్వకల్లు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు అంటూ చేసిన హంగామా ఆయన దిగజారుడు రాజకీయాలకు అద్దం పడుతోంది. గతంలోనే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ ఎయిర్ పోర్ట్‌కు ఉయ్యాలవాడ పేరును ప్రకటించడంతో పాటు, అధికారికంగా ఉత్తర్వులు జారీ జారీ చేసింది. రాష్ట్ర ప్రజలందరికీ ఈ విషయం తెలుసు. మార్చి 25, 2021న ఏపీ సీఎంగా వైఎస్ జగన్ ఓర్వకల్లు ఎయిర్‌పోర్టును జాతికి అంకితం చేస్తూ విమానాశ్రయానికి బ్రిటీష్ వారిపై పోరు సల్పిన మహనీయుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరును పెడుతున్నట్టు బహిరంగ సభలో ప్రకటించారు. దీనిని అన్ని ప్రముఖ మీడియా సంస్థలు ప్రముఖంగా ప్రచురించాయి. అంతేకాకుండా దీనిపై మే 16, 2021న నాటి వైయస్ జగన్ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ మేరకు జీవో ఆర్టీ నెంబర్ 21ని విడుదల చేసింది. వాస్తవానికి రాష్ట్రంలో కేవలం 6 విమానాశ్రయాలుంటే నాలుగోసారి ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబుకి వాటి పేర్లు కూడా తెలియకపోవడం ఆశ్చర్యంగా ఉంది. స్వాతంత్ర కాంక్షను ప్రజల్లో రగిలించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరును ఓర్వకల్లు విమానాశ్రయంకు పెట్టి నాలుగేళ్లు అయ్యిందని తెలిసి కూడా తెలియనట్లు వ్యవహరించడం చంద్రబాబుకే చెల్లింది. చివరికి తన ప్రచార యావ, వైఎస్ జగన్‌పై విషప్రచారం చేయాలనే ఉద్దేశ్యంతో మహనీయుల పట్ల కూడా అగౌరవంగా వ్యవహరించిన చంద్రబాబు.. ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ఎప్పుడైనా జాతికి మార్గదర్శకులుగా వ్యవహరించిన మహనీయుల విషయంలో స్పందించే సమయంలో వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని, ముఖ్యమంత్రి హోదాకు ఉన్న గౌరవాన్ని దిగజార్చకూడదని సూచిస్తున్నాం అని అన్నారు.

## ఆశావర్కర్లను తొలగించబోం

### ఉద్యోగభద్రత కల్పించాలన్న వర్కర్లు
### మంత్రి లోకేశ్‌కు విన్నవించిన ఆశాలు

విశాఖపట్నం,ఫిబ్రవరి15(సాక్ష్యం): ఎయిర్ పోర్టులో మంత్రి నారా లోకేష్ ని ఆశ వర్కర్లు కలిశారు. ఈ సందర్భంగా, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలఅంటూ మంత్రికి వినతి పత్రం అందించారు. మూడు సంవత్సరాల కాలం పరిమితిని రద్దు చేయాలి.. ఉద్యోగ భద్రత కల్పించాలన అన్నారు. వేతనాలు వ్యక్తిగత అకౌంట్లో వేయాలి అని ఆశా వర్కర్లు కోరారు. నారా లోకేష్ ఈ విషయంపై సానుకూలంగా స్పందించి ఆశా వర్కర్లను మేము తీసేయం మీరు కొనసాగుతారని హామీ ఇచ్చారు. ఇక, టీడీపీ కార్పొరేటర్లు మమ్మల్ని తొలగించమని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు అంటూ ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, గత వైసీపీ ప్రభుత్వంలో కండువా వేసుకుని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నామంటే పీడీ బాపూనాయడు ఒత్తిడి కారణంగా అని ఆశా వర్కర్లు తెలిపారు. మొత్తం యూసీడీని వైసీపీ పార్టీ యంత్రంగంగా మార్చారు అని వారు పేర్కొన్నారు. అలాగే, మమ్మల్ని రాజకీయాల్లోకి కూడా లాగొద్దు.. ప్రభుత్వ ఉద్యోగులుగా కొనసాగించండి అని వేడుకున్నారు. ఇదిలావుంటే ఎస్సీ యువకుడిని కిడ్నాప్ చేసినందుకే వల్లభనేని వంశీ జైలుకెళ్లారని మంత్రి లోకేశ్ అన్నారు. ఈ కేసులో అన్ని వాస్తవాలు బయటకు వస్తాయన్న ఆయన.. చట్టపరంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. తప్పు చేసిన వైకాపా నేతలు, అధికారులను చట్టపరంగా శిక్షిస్తామని యువగళంలో రెడ్ బుక్ చూపించి చెప్పామన్నారు. తెలుగుదేశం నాయకుల్ని గత ఐదేళ్లలో చట్టాలు ఉల్లంఘించి ఇబ్బందిపెట్టిన వారిపట్ల రెడ్ బుక్ అమలవుతుందని తెలిపారు. 2019–24 మధ్య సాగిన అరాచకపాలన ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రజాసమస్యలపై పోరాడుతుంటే అడుగడుగునా ఇబ్బందులు పెట్టి.. చంద్రబాబు బయటకు రాకుండా ఇంటి గేటుకు తాళ్లు కూడా కట్టారని గుర్తు చేశారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి ప్రభుత్వ అక్రమాలను నిలదీస్తే.. అక్రమ కేసులు పెట్టడం, పార్టీ కార్యాలయాలపై దాడులు చేశారని నారా లోకేశ్ దుయ్యబట్టారు.

## యాసిడ్ దాడి దుర్మార్గుడ గణేశ్ అరెస్ట్

### పక్కా ప్రణాళికతోనే దాడి చేశాడన్న ఎస్పీ

మదనపల్లె,ఫిబ్రవరి15(సాక్ష్యం): అన్నమయ్య జిల్లాలోని గుర్రంకొండలో యువతిపై ప్రేమోన్మాది యాసిడ్ దాటి ఘటనలో ప్రేమోన్మాది గణేష్‌ను పోలిసులు అరెస్ట్ చేశారు. నిందితుడు గణేష్ ను మీడియా ముందు ప్రవేశ పెట్టిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వివరాలు వెల్లడించారు. ఘటన జరిగిన 24 గంటల్లోనే నిందితుడు గణేష్ ను అరెస్టు చేశామని.. పక్కా పధకం ప్రకారమే గౌతమిపై గణేష్ దాడికి పాల్పడ్డినట్లు తెలిపారు. దాడి చేయాలని ఉద్దేశంతోనే ముందు రోజే బాత్ రూమ్‌లు శుభ్రం చేసే యాసిడ్ బాటిల్ కొనుగోలు చేశాడు.. ఇక, మరుసటి రోజు తెల్లవారుజామునే బాధితురాలి ఇంటికి వెళ్లి.. ఒంటరిగా ఉన్న సమయం కోచి వేచిచూశాడని.. ఆ తర్వాత కత్తితో దాడి చేసి తర్వాత తన వెంట తెచ్చుకున్న యాసిడ్ ను గౌతమి నోట్లో పోసి, తాగించేందుకు ప్రయత్నించాడన్నారు. అసమయంలో గౌతమి కొంతవరకు ధైర్యంగా ప్రతిఘటించిందన్నారు..ఇక, గణేష్, గౌతమి ఇద్దరూ డిగ్రీలో స్నేహితులని వెల్లడించారు జిల్లా ఎస్పీ.. అయితే, తనను ప్రేమించాలంటూ తన వెంట పడుతోన్న గణేష్‌ను తొలినుంచి సదరు యువతి దూరం పెడుతూ వచ్చింది.. ప్రేమించాలని ఒత్తిడి తెచ్చినా.. నిరాకరించింది.. అయితే గౌతమికి వివాహం ఖాయమైందని తెలిసే ఈ దాడికి పాల్పడినట్టు పేర్కొన్నారు.. ఇక, పూర్తి స్థాయిలో కేసును దర్యాప్తు చేస్తామన్నారు ఎస్పీ.. మహిళలపై దాడులను ఎట్టి పరిస్థితుల్లో క్షమించబోమని వార్నింగ్ ఇచ్చారు అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు.

## ఆర్టీఐ పేరుతో బ్లాక్‌మెయిల్

కర్నూలు,ఫిబ్రవరి15(సాక్ష్యం): కర్నూలు జిల్లా ఆదోనిలో బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు పట్టణంలోని మధు ప్రైవేటు ఆసుపత్రి నిర్వాహకుడు గుర్రెడ్డిని బెదిరించారు. ఆదోని ఒకటో పట్టణ సీఐ శ్రీరామ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదోని మండలం బసాపురం గ్రామానికి చెందిన రఘునాథ్, ఆడివేష్.. ఆసుపత్రిలో వైద్యసేవలపై ఆర్టీఐ పిటిషన్లు వేస్తూ బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. రూ.50లక్షలు డిమాండ్ చేయడంతో ఆసుపత్రి యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. నోటీసులు ఇవ్వడానికి వెళ్లిన పోలీసులపై కూడా నిందితులు దాడికి యత్నించారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ శ్రీరామ్ తెలిపారు.

# ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా స్వచ్ఛాంధ్ర

- ప్రతినెలా ఒక్కో ఇతివృత్తంతో స్వచ్ఛతా కార్యక్రమాలు
- ప్రజల జీవన నాణ్యతకు స్వచ్ఛతా మార్గం..
- ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి
- స్వచ్ఛాంధ్రలో జిల్లాను నెం.1గా నిలిపేందుకు కృషిచేయాలి
- ఈ ఏడాది చివరినాటికి అన్నింటా 100 శాతం మైలురాయిని చేరాలి
- స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,ఫిబ్రవరి15(సాక్ష్యం): మనం బాగుంటే సమాజం బాగుంటుంది.. సమాజం బాగుంటే మనం బాగుంటాం.. ప్రజల జీవన నాణ్యత పెరగాలంటే స్వచ్ఛతా మార్గం చాలా ముఖ్యమని, ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. నెలలో మూడో శనివారం స్వచ్ఛాంధ్ర–స్వచ్ఛ దివస్ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ఇంకుడుగుంతలను పరిశీలించడంతో పాటు ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రం ద్వారా ఉత్పత్తి చేసిన కంపోస్ట్ ఎరువు విక్రయ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర–స్వచ్ఛ దివస్ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు విజయవంతమయ్యాయని, ఈ నెల మూడో శనివారం కూడా సోర్స్–రిసోర్స్ ఇతివృత్తంతో ప్రతి గ్రామం, ప్రతి వార్డులోనూ స్వచ్ఛతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోర్స్ వద్దే చెత్తను వేరు చేయడం, దాన్ని సక్రమంగా వినియోగించుకోవడం, చెత్త నుంచి సంపద



సృష్టించడంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇలా చెత్తను సద్వినియోగం చేసుకోవడం ద్వారా లభించే మొత్తాన్ని గ్రామాభివృద్ధికి ఉపయోగించుకోవచ్చన్నారు. సర్క్యులర్ ఎకానమీకి ఇలాంటి వినూత్న చర్యలు చాలా కీలకమన్నారు. తడిచెత్త–పొడి చెత్తను ఇంటివద్దే వేరుచేసి అందించడం వల్ల తడి చెత్తను కంపోస్ట్ పిట్‌లో వేయడం ద్వారా దాదాపు 40 రోజుల్లోనే ఎరువుగా మారుతుందని.. కిలో రూ. 20 చొప్పున విక్రయించే ఈ ఎరువుకు మంచి డిమాండ్ ఉ ందన్నారు. రైతులు కూడా పెద్దఎత్తున వర్మీకంపోస్ట్‌ను కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి విధానాలను పాటించకుండా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తే అది డ్రెయిన్లలోకి చేరడంతో బ్లాక్ అయ్యే ప్రమాదముందన్నారు. భూగర్భ జలాల వృద్ధితో పాటు స్వచ్ఛత కూ దోహదం చేసే ఇంకుడు గుంతలను ప్రతిఒక్కరూ ఏర్పాటు చేసుకోవాలని, గ్రామపంచాయతీలో పేరు నమోదు చేసుకుంటే రూ. 6 వేల మంజూరుతో నరేగా ద్వారా గుంతల నిర్మాణాన్ని పూర్తిచేసుకోవచ్చని అన్నారు. ప్రత్యేక చొరవలో భాగంగా శనివారం జిల్లాలో 1,365 గుంతల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. మండల, డివిజన్, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు కూడా స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని, ఈ ఏడాది చివరినాటికి చెత్త సేకరణ, సరైన విధంగా విభజన, చెత్తనుంచి సంపద సృష్టించడం, పరిసరాల పరిశుభ్రం.. ఇలా ప్రతివిషయంలోనూ 100 శాతం ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ప్రతినెలా మూడో శనివారం ఒక ఇతివృత్తంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. మన గ్రామం పరిశుభ్రంగా ఉంటే, మన మండలం పరిశుభ్రంగా ఉ ంటుంది.. మన మండలం పరిశుభ్రంగా ఉంటే మన జిల్లా, ఆపై రాష్ట్రమే స్వచ్ఛతలో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ.. స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అలాగే రెడ్డిగూడెంలో జరిగిన స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు.

ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరిస్తున్న విధానంతో పాటు తడిచెత్త, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరిస్తున్న తీరును పరిశీలించారు. వేర్వేరు బిన్స్‌లో తడిచెత్త, పొడిచెత్త, హాజార్డస్ చెత్తను ఎలావేయాలో.. వాటిని పారిశుద్ధ్య సిబ్బందికి ఎలా అందజేయాలనే విషయాన్ని వివరించారు. నేను నా పరిసరాల పరిశుభ్రతకు రోజూ కొంత సమయం వెచ్చిస్తానని, నా వంతు బాధ్యతగా స్వచ్ఛతా కార్యక్రమాల కోసం శ్రమదానం చేస్తానని, ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛాంధ్రగా తీర్చిదిద్దడంలో నా వంతు కృషిచేస్తానంటూ కార్యక్రమంలో పాల్గొన్న వారితో కలెక్టర్ లక్ష్మీశ ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛతా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్న పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే కార్యక్రమాల్లో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాల వల్ల వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉ ంటాయని.. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు స్వచ్ఛత కూడా కీలకమేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీపీవో పి.లావణ్య కుమారి, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, ప్రత్యేక అధికారి పి.బాలాజీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లోని వంశీ నివాసాల్లో సోదాలు

### రాయదుర్గం పోలీసుల సహకారంతో తనిఖీలు

అమరావతి, ఫిబ్రవరి15(సాక్ష్యం): వైసీపీ నేత వల్లభనేని వంశీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. హైదరాబాద్‌లోని వంశీ నివాసంలో మరోసారి ఏపీ పోలీసులు సోదాలు నిర్వహించారు. రాయదుర్గం పోలీసుల సహకారంతో వంశీ ఇంట్లో తనిఖీలు చేస్తున్నారు పోలీసులు. వంశీ ఇంట్లో ఓ ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఎస్ఐ, కానిస్టేబుల్ సోదాల్లో పాల్గొన్నారు. వంశీ మొబైల్ కోసం పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. వంశీ మొబైల్‌లో కీలక ఆధారాలు ఉన్నాయని కాప్స్ భావిస్తున్నారు. వల్లభనేని ఇంట్లో సీసీటీవీ ఫుటేజీని ఓ బృందం సేకరించింది. వంశీ కేసు కోసం ఏపీ సీఐడీ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. వంశీ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనకు సంబంధించి వంశీ ఫోనులో కీలక ఆధారాలు ఉన్నాయని పోలీసులు భావిస్తున్నారు.

వంశీని అరెస్ట్ చేసే సమయంలో ఆయన ఫోన్ మిస్సైంది. దీంతో వంశీ మొబైల్ కోసం పోలీసులు ప్రయత్నిస్తున్నారు. దీని కోసం హైదరాబాద్‌కు రెండు దర్యాప్తు బృందాలు చేరుకున్నాయి. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో 94 మంది నిందితులుగా ఉండగా ఇప్పటి వరకు ఏపీ సీఐడీ 40 మందిని అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఏ71గా వంశీ ఉన్నారు. మిగిలిన నిందితుల కోసం ప్రత్యేక టీం గాలిస్తోంది. అయితే వంశీని అరెస్ట్ చేసే సమయంలో పోలీసుల కళ్లు గప్పి 40 నిమిషాల పాటు వంశీ హైడ్రామా ఆడారు. అదే సమయంలో వంశీ ఫోన్ కనపడకుండా పోయింది. నిన్న కూడా



ఏపీ సీఐడీ పోలీసులు వంశీకి ఇంటికి వచ్చారు. ఏపీ సీఐడీ పోలీసులు, రాయదుర్గం పోలీసులు సంయుక్తంగా వంశీ నివాసంలో సోదాలు చేశారు. వంశీ భార్య అందుబాటులో ఉండటంతో ఇంట్లో కొన్ని డాక్యుమెంట్లను పోలీసులు సేకరించారు. అలాగే వంశీ నివాసం వద్ద ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌ను కూడా సేకరించారు. కాగా.. గన్నవరం టీడీపీ కార్యాలయం విధ్వంసం కేసులో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసిన కేసులో వల్లభనేని వంశీమోహన్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు కీలక ఆధారాలను సేకరించారు. సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసిన దృశ్యాలకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు సేకరించారు. వల్లభనేని వంశీమోహన్‌కు విజయవాడ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో వంశీని పోలీసులు విజయవాడ హనుమాన్ పేటలోని జిల్లా జైలుకు తరలించారు. జిల్లా కారాగారంలో 14 రోజుల పాటు (ఈనెల 27 వరకు) రిమాండ్ ఖైదీగా వంశీ ఉండనున్నారు. మరోవైపు ఈ కేసులో నిందితులుగా ఉన్న 12 మంది కోసం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు.

## దేశంలో నెంబర్‌వన్‌గా ఉండాలన్నదే చంద్రబాబు లక్ష్యం

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

అమరావతి, ఫిబ్రవరి15(సాక్ష్యం): దేశంలోనే పరిశుభ్రతలో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని ఏపీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు "స్వచ్ఛ ఆంధ్రా – స్వచ్ఛ దివాస్" నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్రతి నెలా మూడో శనివారం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఈ కార్యక్రమం జరగాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. మన ఇళ్లు, ఇంటి పరిసరాలు, ఊరు పరిశుభ్రంగా ఉంటే దేశం శుభ్రంగా ఉంటుందని తెలిపారు. అధికారులు, కూటమి పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు కలిసి ప్రజలను జాగృతం చేయాలని సూచించారు. గతంలో ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు తీసిందని అన్నారు. గడిచిన ఐదేళ్లుగా అభివృద్ధి నిలిచిపోయిందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. బలహీనవర్గాల బాలికల గురుకుల పాఠశాలలను 60 మంది పిల్లలతో ప్రారంభించినట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గుర్తుచేశారు. ఎక్కడా లేని సౌకర్యాలు ఈ పాఠశాలల్లో కల్పించామని చెప్పారు. ప్రభుత్వం రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీని మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో మంజూరైన రెండింటిలో ఒకటి ఆత్మకూరుకు వచ్చిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆత్మకూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.29కోట్లు నిధులు మంజూరు చేశాయని ప్రకటించారు. ఆత్మకూరులో వందపడకల ఆస్పత్రిని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయడానికి మంత్రి సత్యకుమార్ అంగీకరించారని అన్నారు. రెండు జాతీయ రహదారులను కలిపే ఆత్మకూరు – సోమశిల రోడ్డు, నెల్లూరుపాళెం – వింజమూరు, సంగం – కలిగిరి రోడ్లని అభివృద్ధి చేస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. రూ.25కోట్లతో ప్రతి పంచాయతీలో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని స్పష్టం చేశారు. రూ.85కోట్లతో విద్యుత్తు సరఫరాకు అవసరమైన పనులు జరుగుతున్నాయని తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్ సిస్టంలు పునర్నిర్మాణాలు జరుగుతాయని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి ఏపీలో రూ.10,50,000 కోట్ల అప్పులున్నాయని అన్నారు. జగన్ ప్రభుత్వంలో స్థానిక సంస్థల నిధులు రూ.1200కోట్ల మేర స్వాహా చేశారని విమర్శించారు. ఎంపీటీసీలు, సర్పంచులను కూడా మోసం చేశారని ఆరోపించారు. ఎన్ని లక్షల కోట్ల అప్పులున్నా, మెరుగైన పాలన సాగిస్తామని ఉద్ఘాటించారు. ఫైనాన్స్ నిధులను రాజకీయాలకు అతీతంగా పంచాయతీలకు ఇస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

# ఆందోళన కలిగిస్తున్న సైబర్ నేరాలు

### సమిష్టి కృషితోనే వీటిని అరికట్టగలం
### సిసి కెమెరాలు తప్పనిసరి చేసుకోవాలి: హోంమంత్రి అనిత

విజయవాడ,ఫిబ్రవరి15(సాక్ష్యం): సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి అనిత ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులపై అత్యాచారాలు దురదృష్టకరమని అన్నారు. విజయవాడలో డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పాల్గని ప్రసంగించారు. న్యాయవాదులందరినీ ఒకచోట చేర్చి సదస్సు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. న్యాయవ్యవస్థలో మహిళలు ఎక్కువగా ఉ ండటం శుభపరిణామమన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని అన్నారు. దొంగలు చాలా తెలివి మీరిపోయారని చెప్పారు. ప్రతి వ్యక్తి తనకు తాను నిఘా పెట్టుకుని బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు చాలా అవసరమన్నారు.

టెక్నాలజీని ఉపయోగించుకుని నేరాలను నియంత్రించాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పోలీసు, న్యాయవ్యవస్థ సమన్వయంతో చాలా కేసులు ఛేదించ వచ్చన్నారు. బాధితులకు అండగా నిలిచేందుకు మనమంతా ఏకమవుదాం అని పిలుపునిచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుదాం అని హోం మంత్రి అనిత పిలుపునిచ్చారు. డిజిటల్ ఎవిడెన్స్‌పై సమన్వయం చేసుకుని పని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసు శాఖ, న్యాయ శాఖ మధ్య సమన్వయం ఉండాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. ఒక గౌరవమైన వృత్తిలో న్యాయ వ్యవస్థ ఉందని.. పోలీసులు, లాయర్లను చూసి ఇప్పుడు గర్వపడుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో సైబర్ నేరాలు మరింత ఎక్కువగా జరుగుతాయని తెలిపారు. ప్రస్తుతం దొంగలు.. మన కన్నా షార్ప్ గా ఉ న్నారు. డిజిటల్ ఎవిడెన్స్ ఎంతగానో ఉ పయోగపడుతుంది. సైబర్ నేరాలు బాగా పెరుగుతున్నాయి. లాయర్లు, డాక్టర్లు, పోలీసులు కూడా సైబర్ క్రైంలో చిక్కుకున్నారు. ఈజీ మని కోసం జీవితాలు నాశనం చేసుకుంటున్నారు.

డిజిటల్ క్రైం, డిజిటల్ ఎవిడెన్స్‌పై అవగాహన ఉండాలని చెప్పుకొచ్చారు. నిందితులకు శిక్ష పడే విషయంలో కాలయాపన జరుగుతోందన్నారు. ఏదైనా ఒక నేరం జరిగి కేస్ వస్తే లీగల్ టీం పోలీసు డిపా÷–టం÷–మెంట్‌కు సపోర్ట్ చేస్తే ఎందుకు శిక్షలు ఆలస్యం అవుతాయని అన్నారు. ఎవిడెన్స్ కలెక్ట్ చేసే విషయంలో జాగ్రత్తలు ముఖ్యమని వెల్లడించారు. న్యాయవ్యవస్థకు గౌరవం ఇవ్వాలంటే పోలీసులకు కూడా న్యాయవాదులు అంతే గౌరవం ఇస్తే న్యాయం త్వరగా జరుగుతుందని అభిప్రాయపడ్డారు. విజయనగరం జిల్లాలో ఆరు నెలల చిన్నారిపై అత్యాచారం జరిగిందని.. మూడు నెలల్లోనే నిందితుడికి 25 సంవత్సరాల జైలు శిక్ష పడిందన్నారు. పోలీస్ న్యాయ వ్యవస్థ సక్రమంగా పని చేయడం వల్ల ఇది సాధ్యం అవుతుందని చెప్పారు. ఇంట్లో టీవీ, ఫ్రిజ్ ఉ న్నట్టే సీసీ టీవీ కూడా ఉండాలన్నారు. డ్రోన్ సహాయంతో ట్రాఫిక్ జామ్‌పై దృష్టి పెట్టామని..ట్రాఫిక్ కంట్రోల్‌కు డిజిటల్ టెక్నాలజీ వాడుతున్నామన్నారు. ఏదైనా కష్టం వస్తే పోలీసులు గుర్తొస్తున్నారని అంతవరకు సంతోషమన్నారు. పబ్లిక్‌కు అర్థమయ్యే భాషలో ప్రాసిక్యూటర్లు కూడా మాట్లాడితే కేసు ఏంటి అనేది అర్థం అవుతుందని తెలిపారు. న్యాయవాదులు, పోలీసులు కలిసి పని చేస్తే తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. న్యాయవ్యవస్థకు పోలీసుల సహకారం తప్పకుండా ఉంటుందని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.ఇదిలావుంటే వైసీపీ నేత వల్లభనేని వంశీ అరెస్ట్‌పై హోంమంత్రి అనిత స్పందించారు.

వంశీ తప్పు చేసినట్లు అన్ని ఆధారాలు ఉ న్నాయని.. ఆధారాలతో వంశీని అరెస్టు చేసి పోలీసులు జైలుకు పంపారని తెలిపారు. దళితుడిని భయపెట్టి బెదిరించి వంశీ కిడ్నాప్ చేయించార న్నారు. డీజీపీ ఆఫీసు పక్కనే ఉన్న టీడీపీ ఆఫీసుపై దాడి జరిగితే కనీసం రక్షణ కల్పించలేదని అన్నారు. సీఎంను తిడితే బీపీ పెరిగి దాడి చేశారని నాడు జగన్ చెప్పాడరని.. వంశీ అరెస్టుపై నీతి కబుర్లు సత్య వర్ధన్ బ్రదర్ వచ్చి వంశీని బెదిరించి బలవంతంగా అఫిడవిట్ దాఖలు చేశారని చెప్పారని.. జగన్ తెగ బాధ పడుతున్నారని వ్యాఖ్యలు చేశారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లు జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. గత 5 ఏళ్లు టీడీపీపై అబద్ధపు కేసులు పెట్టారని, దాడులు చేశారని గుర్తు చేశారు. 'మేము రివేంజ్ తీర్చుకోవాలని అనుకుంటే ఇన్ని నెలలు సమయం తీసుకోమని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.

## సేవాలాల్ మార్గం ఆచరణీయం

### జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు

అమరావతి,ఫిబ్రవరి15(సాక్ష్యం): సంత్ సేవాలాల్ ఎపిలో పుట్టినా.. ఇతర రాష్ట్రాల్లో ఎక్కువ సేవ చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. మహాత్మగాంధీ కంటే ముందే సంత్ సేవాలాల్ అహింస పాటించారని అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో చంద్రబాబు పాల్గొన్నారు. సంత్ సేవాలాల్ అహింస సిద్దాంతం బోధించారని తెలియజేశారు. ఈనాడు మనం ఆచరిస్తున్న ఆర్థిక విధానాలు ఆయన అప్పుడే బోధించారని, సంత్ సేవాలాల్ మార్గంలో ప్రయాణిస్తే అందరికి మేలు జరుగుతుందని సిఎం చెప్పారు. అందరి మనోభావాలను కాపాడుతూనే కూటమి సర్కారు పనిచేస్తుందని, పేదలు, ప్రత్యేకంగా గిరిజనులు సేవ చేసిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందని వెల్లడించారు. గిరిజనుల్లోని వెనుకబాటును తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, గిరిజన చట్టాలను కూటమి ప్రభుత్వం కాపాడుతుందని పేర్కొన్నారు. వెల్త్, హెల్త్, హ్యాపీ అనే సిద్దాంతాలతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, తండాల నుంచి ఎంతో మందిని రాజకీయంగా ప్రోత్సహించామని చంద్రబాబు స్పష్టం చేశారు.



# ఫామ్‌లోకి స్టార్ ఆటగాళ్లు..

## పటిష్టంగా బౌలింగ్ లైనప్

## ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి టీమిండియా సిద్ధం

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియా రెట్టించిన ఉత్సాహంతో బరిలోకి దిగుతోంది. మూడు వారాల క్రితం టీమిండియా పరిస్థితి అగమ్యగోచరంగా కనిపించింది. టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం టీమిండియా ఘోర పరాజయాలను ఎదుర్కొంది. గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి వన్డే సిరీస్‌లోనే టీమిండియా ఖంగుతిన్నది. పసికూన శ్రీలంక చేతిలో 0–2తో వన్డే సిరీస్‌ను కోల్పోయింది. దాదాపు 28 ఏళ్ల తర్వాత శ్రీలంక చేతిలో ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లో టీమిండియా ఖంగుతిన్నది. ఆ తర్వాత సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్‌లో 3–0తో క్లీన్ స్వీప్ అయ్యింది. భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే సొంతగడ్డపై టీమిండియా క్లీన్ స్వీప్ అవ్వడం ఇదే తొలిసారి. 2012–13లో ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్ ఓటమి అనంతరం సొంతగడ్డపై టీమిండియాకు ఓటమన్నదే లేదు. పుష్కరకాలం పాటు సొంతగడ్డపై ఆధిపత్యం చెలాయించిన టీమిండియా.. న్యూజిలాండ్ చేతిలో మాత్రం అనూహ్యంగా ఖంగుతిన్నది. పటిష్టమైన జట్లను మట్టికరిపించిన టీమిండియా.. కివీస్ చేతిలో మాత్రం ఘోర పరాజయాన్ని చవిచూసింది. అనంతరం ఆస్ట్రేలియా గడ్డపై బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని విజయంతో ప్రారంభించిన టీమిండియా.. ఆ తర్వాతి నాలుగు టెస్ట్‌ల్లో మూడు మ్యాచ్‌ల్లో ఓడి 3–1తో సిరీస్ కోల్పోయింది. ఈ పరాజయంతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 ఫైనల్ రేసు నుంచి తప్పుకుంది. డబ్ల్యూటీసీ ప్రారంభమైన తర్వాత వరుసగా రెండు సార్లు ఫైనల్ చేరిన భారత్.. ఈ సారి మాత్రం అర్హత సాధించలేకపోయింది. ముఖ్యంగా ఈ సిరీస్‌ల్లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ దారుణంగా విఫలమయ్యారు. దాంతో వారిపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. రిటైర్మెంట్ ప్రకటించాలనే డిమాండ్ కూడా వచ్చింది. ఈ వరుస పరాజయాలతో టీమిండియాపై అభిమానుల్లో అంచనాలు తగ్గిపోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో పటిష్టమైన ఇంగ్లండ్‌తో సొంతగడ్డపై టీ20 సిరీస్ ప్రారంభమవ్వగా.. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టు అద్భుత ప్రదర్శనతో 4–1తో సిరీస్ కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌తోనే మహమ్మద్ షమీ రీఎంట్రీ ఇచ్చి ఫిట్‌నెస్‌తో పాటు ఫామ్‌ను నిరూపించుకున్నాడు. ఆ తర్వాత రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు వన్డే సిరీస్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేసింది. జట్టులో స్థానం ప్రశ్నార్థకమైన స్థితిలో శ్రేయస్ అయ్యర్ దుమ్మురేపాడు. శుభ్‌మన్ గిల్ ఫామ్ అందుకున్నాడు. 16 నెలల తర్వాత వన్డేల్లో రోహిత్ శర్మ సెంచరీ బాదాడు. ఆఖరి మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ నమోదు చేసి కోహ్లీ టచ్‌లోకి వచ్చాడు. కేఎల్ రాహుల్ సైతం కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మహమ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణాలతో భారత పేస్ విభాగం పటిష్టంగా ఉంది. స్పిన్నర్లు జడేజా, అక్షర్ పటేల్ బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లోనూ రాణించారు. వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ తమకు దక్కిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్నారు. ముఖ్యంగా రోహిత్, కోహ్లీ ఫామ్‌లోకి రావడం టీమిండియాకు కలిసొచ్చే అంశం. ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు ఇంగ్లండ్ వంటి మేటీ జట్టుపై వన్డే సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయడం టీమిండియా ఆత్మ విశ్వాసాన్ని పెంచుతుందడనంలో సందేహం లేదు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు టీమిండియాకు ఉన్న ఏకైక లోటు స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా లేకపోవడం. వరల్డ్ క్లాస్ బౌలర్ అయిన బుమ్రా.. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 32 వికెట్లతో సత్తా చాటాడు. జట్టు మొత్తం విఫలమైన వేళ ఒక్కడే సంచలన ప్రదర్శన కనబర్చాడు. ఆఖరి టెస్ట్‌లో అతను బౌలింగ్ చేసి ఉంటే టీమిండియా ఈ సిరీస్‌ను సమం చేసుకునేది. అంతలా ప్రభావం చూపాడు. టీ20 ప్రపంచకప్ 2024 విజయంలోనూ బుమ్రా కీలక పాత్ర పోషించాడు. ముఖ్యంగా ఫైనల్లో ఆశలు లేని స్థితిలో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. బుమ్రా లేకపోవడం 30 శాతం మేర భారత అవకాశాలను తగ్గిస్తుందని వ్యాఖ్యాత రవిశాస్త్రి చెప్పడంలో అతిశయోక్తి లేదు.

# మనమంతా క్రీడాకారులం

**సామన్య ప్రజల్లో ఒకరిగా ఉండాలి**

**మనం క్రికెటర్లం. యాక్టర్స్, సూపర్ స్టార్స్ ఏమాత్రం కాదు**

**సూపర్‌స్టార్ కల్చర్‌ను ఎట్టిపరిస్థితుల్లో ప్రోత్సహించొద్దు**

## మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్



టీమిండియాలో సూపర్‌స్టార్ కల్చర్‌ను ఎట్టిపరిస్థితుల్లో ప్రోత్సహించవద్దని మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. క్రికెటర్లు.. యాక్టర్లు కాదని, వారిని సూపర్‌స్టార్స్‌లా ట్రీట్ చేయవద్దని సూచించాడు. టీమిండియాలో సూపర్ స్టార్ కల్చర్‌కు తెరదించేందుకు బీసీసీఐ గత నెలలో 10 పాయింట్ గైడ్‌లైన్స్‌తో ఓ పాలసీని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ముఖ్యంగా విదేశీ పర్యటనలకు కుటుంబ సభ్యులను అనుమతించడంపై ఆంక్షలు విధించింది. 45 రోజులకు పై ఉన్న పర్యటనలోనే కుటుంబ సభ్యులను అనుమతిస్తామని, అది కూడా రెండు వారాలకు మించి ఉండవద్దని పేర్కొంది. మూడు వారాల్లోనే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ముగియనుండటంతో టీమిండియా ఆటగాళ్లు కుటుంబ సభ్యులను వెంట తీసుకెళ్లే వెసులుబాటు లేకుండా పోయింది. ఈ వ్యవహారంపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. భారత క్రికెట్‌లో వీలైనంత త్వరగా సూపర్ స్టార్ కల్చర్‌కు తెరదించాలన్నాడు. 'భారత్ క్రికెట్‌లో పరిస్థితులన్నీ సాధారణంగా మార్చడం అత్యంత ముఖ్యం. జట్టులో సూపర్ స్టార్‌డమ్, సూపర్ సెలెబ్రిటీస్ కల్చర్‌ను ఏ మాత్రం పోత్సహించవద్దు. ముందు ముందు పరిస్థితులన్నీ సాధారణం చేయాలి. మనం క్రికెటర్లం. యాక్టర్స్, సూపర్ స్టార్స్ ఏమాత్రం కాదు. మనమంతా క్రీడాకారులం. సామన్య ప్రజల్లో ఒకరిగా ఉండాలి. వారు మనతో పోల్చుకునేలా వ్యవహరించాలి. వ్యక్తిగత రికార్డులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవద్దు. ఉదాహరణకు మీరు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలా ఇప్పటికే ఎన్నో ఘనతలు సాధించి ఉంటే.. మీరు మరో శతకం సాధిస్తే అది గొప్ప మైలురాయిగా భావించవద్దు. ఈ ఘనతల కంటే గొప్ప లక్ష్యాలు పెట్టుకొని ఆడాలి.'అని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం భారత జట్టులో చేసిన మార్పులపై అశ్విన్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. 15 మంది జట్టులో ఐదుగురు స్పిన్నర్లు ఎందుకని ప్రశ్నించాడు. భారత సెలెక్టర్ల నిర్ణయం తనకు అర్థం కాలేదని చెప్పాడు. ఎక్స్‌ట్రా స్పిన్నర్ కోసం యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను జట్టులో నుంచి తప్పించడం సరికాదన్నాడు. దుబాయ్ పిచ్‌లు స్పిన్‌కు అనుకూలించడం లేదని, ఐఎల్ టీ20లో ఈ విషయం స్పష్టంగా కనిపించిందని తెలిపాడు. కాగా భారత్‌తో వన్డే, టీ20 సిరీస్‌లను కోల్పోయిన ఇంగ్లండ్ జట్టుపై మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అగ్రహం వ్యక్తం చేశాడు. ఓడిన ప్రతీసారి సాకులు చెప్పడం ఆపేయాలని హితవు పలికాడు. ఈ వరుస పరాజయాలు ఛాంపియన్స్ ట్రోఫీ ముందు ఇంగ్లండ్ జట్టు ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుందని అభిప్రాయపడ్డాడు. ఐదు టీ20ల సిరీస్‌తో పాటు మూడు వన్డేల సిరీస్ కోసం ఇంగ్లండ్.. భారత్ పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. టీ20 సిరీస్‌ను 1–4తో కోల్పోయిన ఇంగ్లండ్.. వన్డే సిరీస్‌లో 0–3తో క్లీన్ స్వీప్ అయ్యింది. అయితే ఈ పరాజయాన్ని తాము పట్టించుకోమని, ఎవరూ కూడా ఆందోళనకు గురికావద్దని ఇంగ్లండ్ బ్యాటర్ బెన్ డకెట్ అన్నాడు. ఈ వ్యాఖ్యలపై అశ్విన్ తనదైన శైలిలో స్పందించాడు. బెన్ డకెట్ కామెంట్స్ హాస్యాస్పదంగా అనిపించాయన్నాడు.'బెన్ డకెట్ వ్యాఖ్యలు నవ్వును తెప్పించాయి. గతంలోనూ అతను ఇలాంటి జోక్స్ చేశాడు. ఇంగ్లండ్‌ను చూసే యశస్వి జైస్వాల్ దూకుడుగా ఆడటం నేర్చుకున్నాడని తెలిపాడు. కానీ తాజా పరాజయంపై అతను మాట్లాడిన మాటలు జోక్‌గా కాకుండా సాకుగా అనిపించింది. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్‌తో వన్డే సిరీస్ ఓటమి తప్పకుండా ఇంగ్లండ్ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తోంది. పరాజయాలు ఎదురైన ప్రతీసారి ఇంగ్లండ్‌కు సాకులు చెప్పడం అలవాటుగా మారింది. 2023 వన్డే ప్రపంచకప్‌లోనూ ఇంగ్లండ్ మెరుగైన ప్రదర్శన చేయలేదు. ఇప్పుడు కూడా ఆటగాళ్లు ఫామ్‌లో లేరు. జట్టులో అత్యుత్తమ ఆటగాళ్లు ఉన్నా.. వారు స్థాయికి తగ్గ ప్రదర్శన చేయడం లేదు. టెస్ట్ క్రికెట్‌లోనూ ఆ జట్టు పరిస్థితి ఇలానే ఉంది. డబ్ల్యూటీసీ పాయింట్స్ విధానం తనకు అర్థం కావడంలేదని బెన్ స్టోక్స్ విమర్శలు చేశాడు. ఓడిపోయిన ప్రతీసారి నిందలు వేయడం, సాకులు చెప్పడం సమంజసం కాదు. ఓటములను విశ్లేషించి తమ తప్పులను సరిదిద్దుకోవాలి. కానీ వారు అలా చేయడం లేదు. ఓటములను చాలా లైట్ తీస్కుంటున్నారు. ఇది విచారకరం'అని అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో చెప్పుకొచ్చాడు.

> 'భారత్ క్రికెట్‌లో పరిస్థితులన్నీ సాధారణంగా మార్చడం అత్యంత ముఖ్యం. జట్టులో సూపర్ స్టార్‌డమ్, సూపర్ సెలెబ్రిటీస్ కల్చర్‌ను ఏ మాత్రం పోత్సహించవద్దు. ముందు ముందు పరిస్థితులన్నీ సాధారణం చేయాలి. మనం క్రికెటర్లం. యాక్టర్స్, సూపర్ స్టార్స్ ఏమాత్రం కాదు. మనమంతా క్రీడాకారులం. సామన్య ప్రజల్లో ఒకరిగా ఉండాలి. వారు మనతో పోల్చుకునేలా వ్యవహరించాలి. వ్యక్తిగత రికార్డులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవద్దు. ఉదాహరణకు మీరు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలా ఇప్పటికే ఎన్నో ఘనతలు సాధించి ఉంటే.. మీరు మరో శతకం సాధిస్తే అది గొప్ప మైలురాయిగా భావించవద్దు. ఈ ఘనతల కంటే గొప్ప లక్ష్యాలు పెట్టుకొని ఆడాలి.'
>
> **- అశ్విన్**

# తొలి రోజునే సంచలనం..

- గుజరాత్ , బెంగళూరు జట్లమధ్య హెూరాహెూరి
- హై స్కోరింగ్ థ్రిల్లర్ గా ముగిసిన మ్యాచ్
- రిచా ఘోష్ సంచలన ఇన్నింగ్స్



మహిళా టీ20 టోర్నీ డబ్ల్యూపీఎల్ శుక్రవారం ప్రారంభమైంది. అయితే తొలి రోజునే సంచలనం నమోదైంది. టోర్నీలో అత్యధిక ఛేదన నమోదు కావడం విశేషం. గుజరాత్ జెయింట్స్–రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ హై స్కోరింగ్ థ్రిల్లర్ గా ముగిసింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ ఐదు వికెట్లకు 202 పరుగులు చేయగా, మర ఓవర్ మిగిలి ఉండగానే ఆర్సీబీ టార్గెట్ ను ఛేదించింది. ముఖ్యంగా రిచా ఘోష్ సంచలన ఇన్నింగ్స్ తో భారీ లక్ష్యాన్ని ఉఫ్ మని ఊదేసింది. రిచా తాజా ఇన్నింగ్స్ ను భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీతో పోలుస్తున్నారు. ధోనీ ఆటతీరును పోలినట్లుగా రిచా ఆడుతోందని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. వైట్ బాల్ క్రికెట్ లో గొప్ప ఫినిషర్ గా ధోనీ పేరు తెచ్చుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి తను రిటైర్ అయ్యి ఆరేళ్లు గడిచినప్పటికీ, ఇప్పటికీ ధోనీకి క్రేజ్ విషయంలో ఎలాంటి ఢోకా లేదు. తాజాగా రిచా ఆటతీరును ప్రశంసిస్తూ సోషల్ మీడియాలతో తమదైన శైలిలో కామెంట్లు పెడుతూ, లైకులు, షేర్లు చేస్తూ సందడి చేస్తున్నారు. మరికొందరు అభిమానులు ఒక అడుగు ముందుకు వేసి, ఇద్దరి ఆటగాళ్ల మధ్య పోలికలు ఏకరువు పెడుతున్నారు. ఇద్దరూ తూర్పు భారతానికి చెందినవాళ్లేనని, మిడిలార్డర్లో ఫినిషర్ పాత్ర పోషిస్తున్నారని పేర్కొంటున్నారు. జార్ఖండ్ రాజధాని రాంచీ ధోనీ స్వస్థలం కాగా, ఆ రాష్ట్రం పక్కనే ఉండే పశ్చిమ బెంగాల్లోని సిలిగురి రిచా ఘోష్ హెూమ్ టౌన్. ఇక శుక్రవారం మ్యాచ్ లో ఒక దశలో ఆర్సీబీ ఛేజ్ చేయలేదని అంతా భావించారు. ఓవర్ కు 12కు పైగా రన్ రేట్ సాధించాల్సిన దశలో రిచా బ్యాట్ ఝుళిపించింది. డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి ఆడిన తొలి మ్యాచ్ లోనే గెలుపొందింది. ఐపీఎల్లో ఆర్సీబీ అంటే తెలియని వారు ఉండరు. 2008 నుంచి ఆ జట్టు ఐపీఎల్లో ఆడుతోంది. ఆ సీజన్ నుంచే భారత స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ టీమ్ కు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. ఒకేజట్టుకు 17 సీజన్లపాటు ఆడిన అతికొద్దిమంది ఆటగాళ్లలో కోహ్లీ ఒకడు. అయితే ఐపీఎల్లో ఆర్సీబీకి టైటిల్ మాత్రం అందని ద్రాక్షల మారిపోయింది. మూడుసార్లు ఫైనల్ కు చేరినా, ఒక్కసారి కూడా టైటిల్ సాధించలేక పోయింది. ప్రతి సీజన్ లో ఈ సాల కప్ నమ్దే అంటూ అభిమానులు జోష్ లో ఉండటం, ఆర్సీబీ కప్పు సాధించకుండా వెనుదిరిగడం ఆనవాయితీగా వస్తోంది. 2016 తర్వాత కనీసం ఫైనల్ కు కూడా చేరుకోలేక పోయింది. గతేడాది డబ్ల్యూపీఎల్ సీజన్ లో ఆర్సీబీ టైటిల్ సాధించి టీమ్ యాజమాన్యానికి టైటిల్ కరువు తీర్చింది. గత సీజన్ లో 142 స్ట్రైక్ రేట్ తో 257 పరుగులు చేసిన రిచా సత్తా చాటింది. దీని స్ఫూర్తితో పురుషుల జట్టు కూడా ఐపీఎల్ టైటిల్ పట్టేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. డబ్ల్యూపీఎల్ లో తమ తదుపరి మ్యాచ్ ను ఈనెల 17న ముంబై ఇండియ్స్ తో ఆడనుంది.

# బ్రియాన్ బెన్నెట్ అద్భుతమైన సెంచరీ

హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో 21 ఏళ్ల యువ ఆటగాడు ప్రపంచం మొత్తాన్ని ఆశ్చర్యపోయేలా చేశాడు. అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి.. తన జట్టుకు మంచి విజయాన్ని అందించాడు.



ఆ ఆటగాడు మరెవరో కాదు.. బ్రియాన్ బెన్నెట్. ఈ జింబాబ్వే యువ ఓపెనర్.. ఐర్లాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో అద్భుత సెంచరీ సాధించాడు. బెన్నెట్ తన బ్యాట్‌తో ఏకంగా 169 పరుగులు చేశాడు. దీంతో నిర్ణీత 50 ఓవర్లలో జింబాబ్వే 299 పరుగులు చేసింది. 103 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపించాడు బెన్నెట్. బెన్నెట్ తన ఇన్నింగ్స్‌లో 3 సిక్సర్లు, 20 ఫోర్లు బాదేశాడు. అంటే అతడు తన ఇన్నింగ్స్‌లో బౌండరీల రూపంలోనే 98 పరుగులు చేశాడు. బెన్నెట్ ఒక్కడే కాదు.. కెప్టెన్ క్రెయిగ్ ఎర్విన్ కూడా అర్ధ సెంచరీ సాధించాడు. అతడు 61 బంతుల్లో 66 పరుగులు చేశాడు. జింబాబ్వే మిడిల్ ఆర్డర్ మాత్రం విఫలమైంది. సికందర్ రాజా 8 పరుగులు చేయగా, మాధవీరే కూడా 8 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అయితే ఎర్విన్, బెన్నెట్ కారణంగా జింబాబ్వే 299 పరుగుల గౌరవ ప్రదమైన స్కోర్ చేయగలిగింది. ఐర్లాండ్‌పై బ్రియాన్ బెన్నెట్ 169 పరుగులు చేసి అరుదైన రికార్డు సృష్టించాడు. ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ వన్డేలో 150 కంటే ఎక్కువ పరుగులు చేసిన అతి పిన్న వయస్కుడైన జింబాబ్వే ఆటగాడిగా నిలిచాడు. ఈ ప్రపంచ రికార్డు ఇంతకముందు పాల్ స్టిర్లింగ్ పేరిట ఉంది. ఈ ఐరిష్ ఆటగాడు కేవలం 20 సంవత్సరాల 4 రోజుల వయసులో 150 కంటే ఎక్కువ పరుగులు చేశాడు. దీంతో ఇప్పుడు ఆ రికార్డును బెన్నెట్ బద్దలు కొట్టాడు. జింబాబ్వే తరఫున వన్డే సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడిగా కూడా బ్రియాన్ బెన్నెట్ సాధించాడు. ఈ ఆటగాడు 21 సంవత్సరాల 96 రోజుల వయసులో సెంచరీ కొట్టాడు.

# విన్నింగ్ కెప్టెన్స్ లిస్ట్‌లో హిట్‌మ్యాన్ చేరతాడా?

## కప్పు గెలిస్తే భారత్ ఖాతాలో మూడో టైటిల్



ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఎడిషన్ ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు జరగనుంది. పాకిస్థాన్, యూఏఈ ఆతిథ్యం ఇస్తున్నాయి. చివరిసారిగా 2017లో ఛాంపియన్స్ ట్రోఫీ జరిగింది. చాలా ఏళ్లకు జరుగుతున్న టోర్నీ గెలవడానికి 8 టీమ్‌లు పోటీ పడుతున్నాయి. ఇప్పటి వరకు 8 ఛాంపియన్స్ ట్రోఫీలు ముగిశాయి. అందులో భారత్ రెండు గెలిచింది. ఈ సారి రోహిత్ శర్మ నేతృత్వంలో కప్పు గెలిస్తే భారత్ ఖాతాలో మూడో టైటిల్ చేరుతుంది. 1998లో మొదటి ఛాంపియన్స్ ట్రోఫీని ఐసీసీ నాకౌట్‌గా పిలిచారు. ఇది బంగ్లాదేశ్‌లో జరిగింది. హాన్సీ క్రోంజే నేతృత్వంలోని దక్షిణాఫ్రికా టైటిల్ గెలిచింది. ఫైనల్లో వెస్టిండీస్‌ను ఓడించింది. 2000లో కెన్యాలో జరిగిన ఫైనల్‌లో భారత్‌ను ఓడించి న్యూజిలాండ్ తొలి ఐసీసీ టోర్నమెంట్‌ను గెలుచుకుంది. అప్పుడు కివీస్ టీమ్ కెప్టెన్‌గా స్టీఫెన్ ఫ్లెమింగ్ వ్యవహరించాడు. 2002 ఛాంపియన్స్ ట్రోఫీ ఎడిషన్ శ్రీలంకలో జరిగింది. స్పష్టమైన విజేత తేలకుండా ముగిసింది. ఎందుకంటే భారత్, శ్రీలంక మధ్య జరిగిన ఫైనల్ వర్షం కారణంగా రెండు సార్లు వాష్ అవుట్ అయింది. దీంతో రెండు జట్లు ట్రోఫీని పంచుకున్నాయి. భారత్ కెప్టెన్‌గా సౌరవ్ గంగూలీ, శ్రీలంక కెప్టెన్‌గా సనత్ జయసూర్య ఉన్నారు. 2004 ఛాంపియన్స్ టోర్నమెంట్‌కు ఇంగ్లాండ్ ఆతిథ్యం ఇచ్చింది. బ్రియాన్ లారా కెప్టెన్సీలో వెస్టిండీస్ ఫైనల్‌లో ఇంగ్లండ్‌ను ఓడించి టైటిల్ గెలుచుకుంది. 2006లో రికీ పాంటింగ్ నాయకత్వంలో ఆస్ట్రేలియా ట్రోఫీ దక్కించుకుంది. ఫైనల్లో వెస్టిండీస్‌ను ఓడించింది. ఈ టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇచ్చింది. 2009లో వరుసగా రెండోసారి ఆస్ట్రేలియా రికీ పాంటింగ్ కెప్టెన్సీలో టైటిల్ నెగ్గింది. దక్షిణాఫ్రికాలో జరిగిన ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను ఓడించింది. 2013లో ఎంఎస్ ధోని నాయకత్వంలో భారత్ ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. బర్మింగ్‌హామ్‌లో జరిగిన ఫైనల్లో ఇంగ్లండ్‌ను భారత్ ఓడించింది. ఇంగ్లండ్, వేల్స్ వేదికగా జరిగిన 2017 ఎడిషన్ ఫైనల్‌లో పాకిస్థాన్ భారత్‌ను ఓడించి క్రికెట్ ప్రపంచానికి షాకిచ్చింది. సర్ఫరాజ్ అహ్మద్ నేతృత్వంలోని పాక్ ట్రోఫీ గెలిచింది.

# ఉమేష్ కేఆర్ బన్సల్, ప్రేరణ అరోరా నిర్మాతలుగా 'జటాధర' ప్రారంభం

ప్రముఖ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్ సమర్పణలో ఉమేష్ కె.ఆర్.బన్సాల్, ప్రేరణ అరోరా నిర్మాతలుగా నవ దళపతి సుధీర్ బాబు హీరోగా సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ 'జటాధర' చిత్రం తెరకెక్కుతోంది. ఈ మూవీ పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లో శనివారం నాడు జరిగాయి. ఈ కార్యక్రమానికి దర్శకుడు హరీష్ శంకర్, మైత్రీ నిర్మాత రవిశంకర్, దర్శకుడు వెంకీ అట్లూరి, దర్శకుడు మోహన ఇంద్రగంటి, శిల్పా శిరోద్కర్ ముఖ్య అతిధులుగా విచ్చేశారు. జీ స్టూడియోస్ సీఈవో ఉమేష్ కేఆర్ బన్సాల్ మాట్లాడుతూ.. 'జీ స్టూడియోస్‌లో రూపొందుతోన్న జటాధర థ్రిల్లింగ్ సూపర్ నేచురల్‌గా ఉండబోతోంది. ఈ ప్రాజెక్ట్ కోసం మరోసారి ప్రేరణ అరోరాతో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది. ప్రేక్షకులకు ఓ అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ని అందించే సినిమా ఇది' అని అన్నారు. జటాధర సినిమా కథ అనంత పద్మనాభ స్వామి ఆలయం చుట్టూ తిరుగుతుంది. అక్కడి సంపద, దాని చుట్టూ అల్లుకున్న వివాదాలు, నేపథ్యం, చరిత్ర ఇలా అనేక అంశాలను ఈ చిత్రంలో చూపించనున్నారు. అక్కడి నిధిని మాత్రమే కాకుండా ఆలయ చరిత్ర, పురాణా కథల్ని కూడా చూపించబోతోన్నారు. ఈ సినిమాలో సుధీర్ బాబు కారెక్టర్ చాలా భిన్నంగా ఉండబోతోంది. 'జటాధర' యాక్షన్-ప్యాక్డ్ ఎంటర్టైనర్‌గా ఆడియెన్స్ ముందుకు రానుంది. థ్రిల్లింగ్, మిస్టరీ అంశాలతో 'జటాధరా'ను ఉత్కంఠభరితంగా ఉండేలా తెరకెక్కిస్తున్నారు. 'జటాధర'లో నిధి కోసం పోరాటం జరుగుతుంది.. కానీ పోరాడాలంటే కొన్ని శాపాల్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఆ పోరాటం ఏంటి? ఈ శాపం ఏంటి? అని తెలియాలంటే ఇంకొన్ని నెలలు వేచి చూడాల్సిందే.





# 'జాబిలమ్మ నీకు అంతా కోపమా' సినిమాని అందరూ చూసి సపోర్ట్ చేయండి

## ప్రెస్ మీట్‌లో జాన్వీ నారంగ్

పా పాండి, రాయన్ వంటి బ్లాక్ బస్టర్‌ల తరువాత ధనుష్ 'జాబిలమ్మ నీకు అంతా కోపమా' అంటూ దర్శకుడిగా మరోసారి అందరినీ మెప్పించేందుకు రెడీ అయ్యారు. ధనుష్ హోమ్ బ్యానర్ అయిన వండర్‌బార్ ఫిల్మ్స్, ఆర్‌కె ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి. రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 21న విడుదల చేయనున్నారు. తెలుగులో ఈ మూవీని ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్‌ఎల్‌పి విడుదల చేస్తోంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చింది. ఈ మేరకు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో.. జాన్వీ నారంగ్ మాట్లాడుతూ.. 'మేం ఓ కొత్త లవ్ స్టోరీతో రాబోతోంది. 'జాబిలమ్మ నీకు అంతా కోపమా' ఫిబ్రవరి 21న అందరి ముందుకు రాబోతోంది. ఈ సినిమాను తెలుగులో రిలీజ్ చేసే అవకాశాన్ని ఇచ్చిన ధనుష్ గారికి థాంక్స్. ఈ చిత్రం అందరినీ అలరిస్తుందని నమ్ముతున్నాను' అని అన్నారు. అనికా సురేంద్రన్ మాట్లాడుతూ.. 'మా చిత్రం ఫిబ్రవరి 21న రాబోతోంది. అందరూ మా సినిమాను చూసి సపోర్ట్ చేయండి. మా చిత్రాన్నితెలుగులో రిలీజ్ చేస్తున్న ఏషియన్, సురేష్ గార్లకు థాంక్స్' అని అన్నారు. నటి రబియా మాట్లాడుతూ.. 'ఈ చిత్రంతోనే నేను ఇండస్ట్రీలోకి అడుగు పెడుతున్నాను. సినిమాను ఎంతో ఎంజాయ్ చేస్తూ చేశాం. మేం అందరం కొత్త వాళ్లమే. ఈ సినిమాను అందరూ ఆదరించండి. ఫిబ్రవరి 21న థియేటర్లోకి మేం అంతా రాబోతోన్నామ'ని అన్నారు. వెంకటేష్ మీనన్ మాట్లాడుతూ.. 'ఫిబ్రవరి 21న మా చిత్రం రిలీజ్ కాబోతోంది. మా సినిమాను అందరూ చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు. రమ్య రంగనాథన్ మాట్లాడుతూ.. 'నాకు తెలుగు ఎక్కువగా రాదు. ఈ మూవీతోనే నేను తెరకు పరిచయం కాబోతోన్నాను. ఈ సినిమా ప్రమోషన్స్‌కు హైదరాబాద్ రావడం ఆనందంగా ఉంది. మా సినిమాను ఫిబ్రవరి 21న థియేటర్లో చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు. పవిష్ మాట్లాడుతూ.. 'వెంకీ అట్లూరి గారి వల్లే నేను కెమెరా ముందుకు రాగలిగాను. మా చిత్రం ఫిబ్రవరి 21న రాబోతోంది. అందరూ చూసి ఆదరించండి' అని అన్నారు.



# నితిన్, శ్రీలీలల ది యూనిక్ లవ్లీ ఎండ్ పెప్పీ బ్రాండ్ సాంగ్ విడుదల

దర్శకుడు వెంకీ కుడుముల ఈ పాట కోసం ఒక యూనిక్ కాన్సెప్ట్‌ను డిజైన్ చేశారు. బ్రాండ్‌ల క్రియేటివ్ మిక్స్, వాటి ఐకానిక్ ట్యాగ్‌లైన్‌ల ద్వారా నితిన్, శ్రీలీల పట్ల తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తాడు. జివి ప్రకాష్ కుమార్ మెలోడీతో కూడిన ఎక్సయిటింగ్ ట్రాక్‌ను అందించారు. ఆర్కెస్ట్రేషన్ అద్భుతంగా. అర్మాన్ మాలిక్ వోకల్స్ అందాన్ని మరింత పెంచింది. ఈ ప్రేమ పాటను రాయడంలో సవాలును స్వీకరించి, బ్రాండ్‌లను, వాటి ట్యాగ్‌లైన్‌లను చాలా తెలివిగా ప్రజెంట్ చేసిన కృష్ణకాంత్‌కు స్పెషల్ క్రెడిట్ దక్కుతుంది. నితిన్ పాటకు హై ఎనర్జీ తీసుకొచ్చారు. ఉబెర్-కూల్ అవతార్‌లో రాక్ చేశారు. శ్రీలీల కట్టిపడేసింది. వారి కెమిస్ట్రీ స్టైలిష్ డ్యాన్స్ మూమెంట్స్ తో ఆకట్టుకుంది.

విజువల్స్, ఎనర్జిటిక్ సెట్స్ మెస్మరైజ్ చేశాయి. వాలెంటైన్స్ డే కి ఇది పెర్ఫెక్ట్ సాంగ్. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రంలో సాయి శ్రీరామ్ బ్యూటీఫుల్ సినిమాటోగ్రఫీని అందించారు. కోటి ఎడిటర్‌గా పనిచేస్తుండగా, రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్.

**హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ రాబిన్‌హుడ్, వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమా 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంలో నితిన్ సరసన శ్రీలీల కథానాయికగా నటించింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. ఫస్ట్ సింగిల్ సూపర్ హిట్ అయింది. ఈరోజు, వాలెంటైన్స్ డే సందర్భంగా, ఈ చిత్రంలోని సెకండ్ సింగిల్ -వేర్ ఎవర్ యు గో సాంగ్ ని సూపర్ స్టార్ మహేష్ బాబు లాంచ్ చేశారు.**



# వర్మ స్టీల్ వారి అరైవల్ హోటల్స్ ను ప్రారంభించిన రాణా దగ్గుబాటి

## భవిష్యత్తు కోసం విజన్ తో లగ్జరీ మరియు హాస్పిటాలిటీ ని పునర్నిర్వచించడం ప్రత్యేకం

హైదరాబాద్, మాదాపూర్ 2025– లగ్జరీ మరియు సౌకర్యాన్ని పునర్నిర్వచించటానికి రూపొందించబడిన కొత్త ప్రీమియం హాస్పిటాలిటీ వెంచర్ అయిన అరైవల్ హోటల్స్ యొక్క గ్రాండ్ లాంచ్ ను వర్మ స్టీల్ సగర్వంగా ప్రకటించింది. మాదాపూర్, దుర్గం చెరువు ఎదురుగా, ఇనార్బిట్ మాల్ రోడ్ లో ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి మరియు ఎ. వి. పి. వర్మ, వర్మ స్టీల్స్ చైర్మన్ & ఎండి ప్రారంభించారు మరియు ముఖ్య అతిథులుగా సినీ దర్శకుడు కొరటాల శివ, సినీ నిర్మాత సునీల్ నారంగ్, సినీ ఆర్టిస్టులు శ్రీనివాస్ రెడ్డి, శివాజీ, కృష్ణుడు, రజిత, భావనా హాజరయ్యారు. అరైవల్ హోటల్స్ వ్యాపార ప్రయాణీకులకు మరియు విరామ అతిథులకు ఒకేవిధంగా అందం, ఆవిష్కరణ మరియు వ్యక్తిగతీకరించిన సేవ యొక్క సాటిలేని సమ్మేళనాన్ని వాగ్దానం చేస్తుంది. స్థిరత్వం మరియు ఆధునిక రూపకల్పనకు ప్రాధాన్యతనిస్తూ, హోటల్ లగ్జరీ హాస్పిటాలిటీ లో కొత్త బెంచ్‌మార్క్ లను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది. "అరైవల్ హోటల్స్" కేవలం ఒక హోటల్ కాదు ఇది ఒక అనుభవం. ఆతిథ్యం లో ఇంత ముందుచూపు తో కూడిన విధానాన్ని చూడటం ఆశ్చర్యంగా ఉంది మరియు ఈ లాంచ్ లో భాగమైనందుకు నేను గౌరవంగా భావిస్తున్నాను. ఇది హాస్పిటాలిటీ రంగానికి గేమ్-ఛేంజర్."

అడ్వాన్స్డ్ స్మార్ట్ టెక్నాలజీ తో అత్యాధునిక గదులు & సూట్ రూమ్స్ మా ప్రత్యేకత ఇది మాకు ఎంతో గౌరవం. ప్రపంచ స్థాయి చెఫ్ లను కలిగి ఉన్న ఫైన్ డైనింగ్ రెస్టారెంట్ సౌకర్యం ప్రత్యేక ఆతిధ్యం. మాదాపూర్, దుర్గం చెరువు ఎదురుగా, ఇనార్బిట్ మాల్ రోడ్ లో మొదటి అరైవల్ హోటల్స్ ప్రాపర్టీ ప్రారంభించబడింది, రాబోయే సంవత్సరాల్లో భారతదేశం అంతటా మరియు అంతర్జాతీయ మార్కెట్ లలో విస్తరించే ప్రణాళికలు ఉన్నాయి. "తయారీలో అత్యుత్తమంగా పేరుగాంచిన వర్మ స్టీల్, ఇప్పుడు ఆతిథ్య రంగంలోకి అడుగుపెట్టింది, నాణ్యత మరియు ఆవిష్కరణలకు తన నిబద్ధతను కొత్త పరిశ్రమకు తీసుకువస్తోంది. అరైవల్ హోటల్స్ ఆలోచనాత్మకంగా రూపొందించిన ప్రదేశాలు, క్యూరేటెడ్ వెల్‌నెస్ సౌకర్యాలు మరియు అధునాతనత మరియు సౌకర్యాల సామరస్య సమ్మేళనాన్ని ప్రదర్శిస్తుంది. ప్రాంతీయ రుచులను అందించే ప్రామాణికమైన రెస్టారెంట్, వివాహాలు, ప్రీమియం వ్యాపారం & కాన్ఫరెన్స్ సౌకర్యాలు, వార్షికోత్సవాలు, కార్పొరేట్ ఈవెంట్ లు మరియు సామాజిక సమావేశాలకు 200+ అతిథుల సామర్థ్యంతో ఒక సొగసైన వేదికను అందిస్తుంది. మరియు నేటి వివేకం గల ప్రయాణీకుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను ప్రతిబింబించే అనుభవాలు హైదరాబాద్ యొక్క డైనమిక్ సంస్కృతి మరియు అభివృద్ధి చెందుతున్న వ్యాపార కేంద్రం యొక్క సారాంశాన్ని అనుభవించండి, అయితే అరైవల్ హోటల్స్ యొక్క శుద్ధి చేసిన సొబగులు కేవలం లగ్జరీకి సంబంధించినవి కావు. ఇది చక్కదనం మరియు సౌలభ్యం యొక్క క్షణాలను నిర్వహించడం. నిష్కళంకమైన సేవతో అతిధుల బసను అందించడమే మా లక్ష్యం" అని ఎ. వి. పి. వర్మ, చైర్మన్ & ఎండి, పేర్కొన్నారు.

# చాలా కాలం తరువాత ఓ మంచి సినిమాను, మంచి పాత్రను చేశాననే సంతృప్తి కలిగింది

## 'బ్రహ్మా ఆనందం' సక్సెస్ మీట్‌లో బ్రహ్మానందం

మళ్ళీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి హ్యాట్రిక్ హిట్ల తరువాత స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి 'బ్రహ్మ ఆనందం' అనే చిత్రం ఫిబ్రవరి 14న వచ్చింది. పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం, అతని కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రంలో ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్ కీలక పాత్రల్లో కనిపించారు. శ్రీమతి సావిత్రి,శ్రీ ఉమేష్ కుమార్ సమర్పణలో ఈ చిత్రాన్ని రాహుల్ యాదవ్ నక్కా నిర్మించగా.. నూతన దర్శకుడు Rvs నిఖిల్ అద్భుతంగా తెరకెక్కించారు. ఈ చిత్రానికి ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో శనివారం నాడు చిత్రయూనిట్ సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డ్ గ్రహీత డా.బ్రహ్మానందం మాట్లాడుతూ..'బ్రహ్మ ఆనందం సినిమాను చూసిన వారంతా మా అబ్బాయి గురించే మాట్లాడుతున్నారు. మీ కన్నా.. మీ అబ్బాయి బాగా చేశాడని మెచ్చుకుంటూ ఉంటే తండ్రిగా నాకు చాలా సంతోషంగా అనిపించింది. కొత్త పాత్రలను చేయాలనే ఎప్పుడూ కోరుకుంటాను. నన్ను అభిమానించే ఆడియెన్స్‌కు ఏదైనా కొత్తగా అనిపించాలనే ఉద్దేశంలోనే సినిమాను చేస్తుంటాను. చాలా కాలం తరువాత ఓ మంచి సినిమాను, మంచి పాత్రను చేశాననే సంతృప్తి కలిగింది. ఆడియెన్స్‌ని థియేటర్లకు రప్పించే గొప్ప అంశాలేమీ ఇందులో లేవు. నేను, వెన్నెల కిషోర్, స్వధర్మ్ ఎంటర్టైన్మెంట్, నా కొడుకు రాజా గౌతమ్‌లు మాత్రమే ఉన్నారు. 'మీరు చాలా రోజుల తరువాత కనిపిస్తున్నారు కదా? అందుకే థియేటర్లకు జనాలు వస్తున్నారు' అని చాలా మంది చెబుతుంటే ఆనందంగా ఉంది. ఎప్పుడూ ఒకే రకమైన పాత్రలు కాకుండా రంగమార్తాండ లాంటి కారెక్టర్లు చేయాలని అనుకుంటున్నాను. డైరెక్టర్లే నన్ను కొత్తగా చూపించే ప్రయత్నం చేయాలి. నా మీద ప్రేమతో యంగ్ దర్శకులు వచ్చి.. ఒక్క రోజు పాత్ర ఉంది.. చేయండి సర్ అని అడుగుతుంటారు. అలా చేయడం వల్ల నాకు వచ్చిన నష్టం ఏమీ లేదు కదా?.. నేను ఆ పాత్ర చేస్తే వాళ్లకి ఉపయోగపడుతుంది కదా? అని నేను చిన్న పాత్రల్ని అయినా చేస్తున్నాను. నా కోసం ఇంత మంది థియేటర్‌కు వచ్చి సినిమా చూస్తున్నారు అని తెలిసి ఎంతో ఆనందమేస్తోంది' అని అన్నారు. హీరో రాజా గౌతమ్ మాట్లాడుతూ.. 'బ్రహ్మ ఆనందం సినిమాను చూసిన వారంతా నా గురించి మాట్లాడుతున్నారు. మా నాన్న ఇంట్లోనూ నాతో పాటు సరదాగా ఉంటారు




# 'మ్యాజిక్' చిత్రం నుంచి మొదటి గీతం విడుదల

ఒక వైపు భారీ సినిమాలను రూపొందిస్తూనే, మరోవైపు యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ వైవిధ్యభరిత చిత్రాలను అందిస్తూ ఘన విజయాలను సొంతం చేసుకుంటోంది ప్రముఖ నిర్మాత సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్. ప్రస్తుతం 'జెర్సీ' వంటి క్లాసిక్ చిత్రాన్ని అందించిన గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో 'మ్యాజిక్' అనే సినిమాను సితార సంస్థ రూపొందిస్తోంది. ఈ మ్యూజికల్ డ్రామాలో పలువురు యువ నటీనటులు నటిస్తున్నారు. 'మ్యాజిక్' చిత్రానికి సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ స్వరకర్తగా వ్యవహరిస్తున్నారు. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఈ చిత్రం నుంచి 'డోంట్ నో వై' అనే మొదటి గీతాన్ని విడుదల చేశారు. ప్రేమికుల దినోత్సవం కానుకగా అనిరుధ్ పాట విడుదలై ఆకట్టుకోవడం కొన్ని సంవత్సరాలుగా సాంప్రదాయంగా మారిపోయింది. ఇప్పుడు ఆ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ, 'డోంట్ నో వై' పాటతో మరోసారి కట్టిపడేశారు అనిరుధ్. 'మ్యాజిక్' అనే చిత్ర టైటిల్ కి తగ్గట్టుగానే తన మ్యూజిక్ తో మ్యాజిక్ చేశారు అనిరుధ్. ఆ సంగీతానికి తగ్గట్టుగానే, ఆకట్టుకునే విజువల్స్ తో 'డోంట్ నో వై' మ్యూజిక్ వీడియోను ప్రేమ, భావోద్వేగాల మేళవింపుతో అద్భుతంగా మలిచారు. అనిరుధ్ రవిచందర్, ఐశ్వర్య సురేష్ కలిసి తెలుగు, తమిళ భాషల్లో ఈ గీతాన్ని ఆలపించారు. అనిరుధ్ తన సంగీతంతో మాత్రం కాకుండా, గాత్రంతోనూ పాటకు మరింత అందం తీసుకొచ్చారు. ఈ పాట ఒకసారి వినగానే మళ్ళీ మళ్ళీ వినాలి అనిపించేలా ఉంది. ఈ గీతానికి తెలుగులో కృష్ణకాంత్ సాహిత్యం అందించగా, తమిళంలో విఘ్నేష్ శివన్ సాహిత్యం అందించారు. వారి సాహిత్యం పాట విలువను మరింత పెంచింది. తమ కళాశాల ఫెస్ట్ కోసం సొంతంగా ఒక పాటను స్వరపరచడానికి నలుగురు యువకులు చేసే ప్రయత్నం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. వారి ప్రయాణం భావోద్వేగభరితంగా మరియు స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. ప్రతిభగల దర్శకుడు గౌతమ్ తిన్ననూరి ఈ 'మ్యాజిక్' చిత్రంతో ప్రేక్షకులకు ఓ సరికొత్త అనుభూతిని ఇవ్వబోతున్నారు. 'మ్యాజిక్' చిత్రం కోసం ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు గిరీష్ గంగాధరన్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.



# ఫిబ్రవరి 28న థియేటర్లలోకి మిమో చక్రవర్తి 'నేనెక్కడున్నా'...

## ట్రైలర్ విడుదల చేసిన ఈటల రాజేందర్

ప్రముఖ బాలీవుడ్ నటుడు, సీనియర్ హీరో మిథున్ చక్రవర్తి కుమారుడు మిమో చక్రవర్తి, ఎయిర్ టెల్ ఫేం సశా చెత్రి ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'నేనెక్కడున్నా'. కేబీఆర్ సమర్పణలో మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో మాధవ్ కోదాడ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఫిబ్రవరి 28న ఈ సినిమాను విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ ప్రజా నాయకుడు, మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ చేతుల మీదుగా 'నేనెక్కడున్నా' ట్రైలర్ విడుదలైంది. ట్రైలర్ విడుదల అనంతరం ఈటల రాజేందర్ గారు మాట్లాడుతూ... "జర్నలిజం విలువలు, మహిళా సాధికారతపై తీసిన ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలి. దర్శకుడు మాధవ్ కోదాడ, నిర్మాతలు కె.బి.ఆర్, మారుతి శ్యామ్ ప్రసాద్ రెడ్డికి నా శుభాకాంక్షలు" అని అన్నారు. 'నేనెక్కడున్నా' సినిమాలో ఆనంద్ పాత్రలో మిమో చక్రవర్తి, ఝాన్సీగా సశా చెత్రి నటించారు. వాళ్లిద్దరూ జర్నలిస్ట్ రోల్స్ చేశారు. జీతం కోసం కాకుండా జనాల జీవితాల కోసం పాత్రికేయ రంగాన్ని ఎంచుకున్న ఆనంద్, ఝాన్సీ చేసిన కొన్ని స్టింగ్ ఆపరేషన్స్ వల్ల అవినీతిపరుల భాగోతాలు బయట పడతాయి. ఆ తర్వాత ఏమైంది? ఎన్ని ప్రమాదాలు ఎదుర్కొన్నారు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. మురళీ శర్మ, మహేష్ మంజ్రేకర్, ప్రదీప్ రావత్, షాయాజీ షిండే, అభిమన్యు సింగ్, రాహుల్ దేవ్, బ్రహ్మానందం, తనికెళ్ళ భరణి, పోసాని కృష్ణమురళి, సీవీఎల్ నరసింహారావు, రవి కాలే, భాను చందర్, రమణ చల్కపల్లి, మిలింద్ గునాజి, మిహిర, ఉత్తర, అర్చన గౌతం తదితరులు నటించిన ఈ సినిమాకు డాన్స్: ప్రేమ్ రక్షిత్ , లిరిక్స్ : సుద్దాల అశోక్ తేజ, సంగీతం : శేఖర్ చంద్ర , ఫోటోగ్రఫీ : జయపాల్ నిమ్మల, ఎడిటింగ్: ఫిల్మీ గ్యాంగ్ స్టర్స్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్: రాజేష్ S.S , సమర్పణ: కె.బి.ఆర్, నిర్మాత: మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి, స్టోరీ – స్క్రీన్ ప్లే – డైలాగ్స్ – డైరెక్షన్: మాధవ్ కోదాడ.





# "ఇట్స్ ఓకే గురు" సినిమా నుంచి 'నిలవదే నిలవదే..'

చరణ్ సాయి, ఉషశ్రీ హీరో హీరోయిన్స్ గా నటిస్తున్న సినిమా "ఇట్స్ ఓకే గురు". ఈ చిత్రాన్ని వండర్ బిల్ట్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై సురేష్ అనపురపు, బస్వ గోవర్ధన్ గౌడ్ నిర్మిస్తున్నారు. దర్శకుడు మణికంఠ ఎం రూపొందిస్తున్నారు. త్వరలో ఇట్స్ ఓకే గురు సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ రోజు ఈ సినిమా నుంచి 'నిలవదే నిలవదే..' లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. 'నిలవదే నిలవదే..' పాటను సంగీత దర్శకుడు మోహిత్ రెహ్మానియక్ బ్యూటిఫుల్ గా కంపోజ్ చేయగా..లక్ష్మీ ప్రియాంక ఫీల్ గుడ్ లిరిక్స్ రాశారు. సిద్ధార్థ్ మీనన్ ఆకట్టుకునేలా పాడారు. ఈ పాట ఎలా ఉందో చూస్తే – 'నిలవదే నిలవదే ..ఎదురుగా నా మది..తపన తెరచాటులో..తగని ఆరాటమే, రెండై ఉన్న ప్రాణాలే ఒకటయ్యాయిలా, నీతో ఉన్న కాలాలే మధురమే...' అంటూ మంచి లవ్ ఫీల్ తో సాగుతుందీ పాట.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756